
నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 342 • పేజీలు : 12 • మంగళవారం 3 సెప్టెంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


◆ ప్రకాశం బ్యారేజి వద్ద 11,25,876 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల

◆ 41927 మందికి 176 పునరావాస కేంద్రాల ద్వారా పునరావాసం కల్పించాం

◆ బాధితులకు ధైర్య వచనాలు..సహాయక చర్యలు ముమ్మరం

◆ ముంపు బాధిత ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రభుత్వం సహాయ, పునరావాస కార్యక్రమాలు

◆ విజయవాడ ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి సుడిగాలి పర్యటనలు

◆ సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం నిమగ్నం

◆ రాష్ట్రంలో ఇంతవరకు వర్షాలు,వరదల కారణంగా 19 మంది మృతి.. ఇద్దరు గల్లంతు..

◆ అందుబాటులోకి 188 బోట్లు,283 మంది గజ ఈతగాళ్లు







# అందరికీ సాయం అందాలి

## విజయవాడ వరద ప్రాంతాల్లో చంద్రబాబు నాయుడు పర్యటన

అమరావతి,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన ముగిసింది. సోమవారం ఉదయం నుంచి ముంపు ప్రాంతాల్లో సుమారు నాలుగు గంటల పాటు నిర్విరామంగా సీఎం పర్యటించారు. యనమలకుదురు, పట మట, రామలింగేశ్వర నగర్, జక్కంపూడి, భవానీ పురం తదితర ప్రాంతాల్లో సీఎం పర్యటించి బాధితులతో మాట్లాడారు. ప్రకాశం మిగతా 7లో

# ఉన్నత శిఖరాలకు చేరాలి..

◆ ప్రపంచంలోనే పెద్ద పార్టీ బీజేపీ..బీజేపీ ఎన్నికల మిషన్ కాదు..

◆ పార్టీ కార్యకర్తలు, దేశవాసులంతా తిరిగి సభ్యత్వ నమోదు

◆ అత్యంత ప్రజాస్వామిక పార్టీ బీజేపీ..ఈ రోజు ఎంతో శుభదినం..

◆ బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన ప్రధాని మోదీ

◆ పార్టీ ప్రధాన కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభం






న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 : భారతీయ జనతా పార్టీ జాతీయ సభ్యత్వ నమోదు కార్యక్రమం 'సంఘటన్ పర్వ, సదస్యత అభియాన్ 2024'ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం నాడు ప్రారంభించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాల యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి మిగతా 7లో

# బిభవ్ కుమార్‌కు సుప్రీం బెయిల్



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 : ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మలివాల్‌పై దాడి కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా యకుడు బిభవ్ కుమార్‌కు సుప్రీంకోర్టు సోమవారంనాడు బెయిల్ మంజూరు చేసింది.ఈ కేసులో సుమారు 100 రోజుల పాటు జైలులో కుమార్ ఉన్నారు. ఈ ఏడాది మే 13న ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో స్వాతి మలివాల్‌పై దాడి చేశారన్న ఆరోపణలను ఆయన మిగతా 7లో

# హసీనాను అప్పగించాల్సిందే

## మరోమారు అక్కసు వెళ్లగక్కిన బంగ్లాదేశ్



ఢాకా,సెప్టెంబర్ 2 :బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించింది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహా దారు ఎండీ మిగతా 7లో

# ఏడు పథకాలకు కేబినెట్ ఆమోదం



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 : వ్యవసాయ రంగానికి సంబంధించి ఏడు ప్రధాన పథకాలకు కేంద్ర మంత్రివర్గం సోమవారం ఆమోదం తెలిపింది. ఈ పథకాలకు ప్రభుత్వం దాదాపు రూ.14,000 కోట్లు ఖర్చు చేయనుంది.ఈ పథకాలలో రూ. 2,817 కోట్ల డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, రూ. 3,979 కోట్ల క్రాప్ సైన్స్ పథకం ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం మిగతా 7లో

# వరద బాధితులను ఆదుకోవాలి





- వరదబాధితులకు తక్షణ ఆహారం,నీరు - డ్రోన్ల ద్వారా సరఫరా చేసేలా చర్యలు

-తోణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు - సహాయక చర్యలను పర్యవేక్షించిన లోకేశ్

అమరావతి,సెప్టెంబరు 2 (ఆంధ్రపత్రిక): ఏపీలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గ్రామాల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వరద నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం.. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను మిగతా 7లో



# తెలుగు రాష్ట్రాలకు వెంకయ్య సాయం

- తెలుగు రాష్ట్రాలను ఆదుకోండి
- వరద పరిస్థితి కలచివేస్తోంది..
- ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి విరాళం

అమరావతి,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): తెలుగు రాష్ట్రాల్లో వరద పరిస్థితులు తనను తీవ్రంగా కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ప్రధాని మిగతా 7లో

# ఆరు రిలీఫ్ క్యాంపులు సరిపోతాయా?

## కూటమి సర్కార్ తీరు దారుణం..బాబు క్షమాపణ చెప్పాలి: వైఎస్ జగన్



విజయవాడ,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికలను చంద్రబాబు ప్రభుత్వం బేఖాతరు చేసిందని మండిపడ్డారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. అలాగే, వరద బాధితులను ఆదు కోవడంలో కూడా కూటమి సర్కార్ విఫలమైందన్నారు.వర్షాలపై మిగతా 7లో

# వదంతులను నమ్మవద్దు



◆ ప్రతిరోజు 3.5 లక్షల లడ్డూల విక్రయం

◆ శ్రీవారి భక్తులకు ఎక్కడా ఇబ్బంది కలడం లేదు..

◆ టీటీడీ ఈవో జె. శ్యామలరావు

7

# మనమే ప్రజలను కాపాడాలి

◆ ప్రజల అవసరాలు తీర్చాలి..

◆ ప్రజలను కాపాడడమే తక్షణ కర్తవ్యం..

◆ క్షేత్రస్థాయిలో సీఎం,మంత్రుల పర్యవేక్షణ..

◆ మంత్రి పయ్యావుల కేశవ్



అమరావతి,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి పరిమి తులు లేకుండా ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి మిగతా 7లో

# ఒక్క వ్యక్తి 41 మంది పోలీసుల్ని గాయపరిచాడా..?



◆ కోల్‌కతా ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీ ఘటన..

◆ మమతా సర్కార్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం..

◆ లాహిరిని ఎందుకు అరెస్ట్ చేశారు చెప్పండి?

◆ ఆ వ్యక్తిని మాత్రమే ఎందుకు అరెస్ట్ చేశారు..?

కోల్‌కతా,సెప్టెంబర్ 2 : కోల్‌కతా ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీ ఘటన దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలకు కేంద్రంగా మారింది. 31 ఏళ్ల ట్రైనీ పీజీ వైద్యురాలు నైట్ డ్యూటీలో ఉన్న సమయంలో దారుణంగా అత్యాచారం చేసి, హత్య చేశారు.ఈ ఘటనలో సంజయ్‌రాయ్ మిగతా 7లో

# వాస్తవాలు మాట్లాడాలి

◆ వైసిపి నేతల విమర్శలను పట్టించుకోం..

◆ కృష్ణానదిలో ఇంత వరదనీరు ఎప్పుడూ చూడలేదు

◆ మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): కృష్ణా నదిలో ఇంత వరదనీరు ఎప్పుడూ చూడలేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 1998, 2009 కంటే ఎక్కువగా మిగతా 7లో

# వరదలను జాతీయవిపత్తుగా గుర్తించండి



- వరదప్రాంతాల్లో పర్యటించండి - ప్రధానికి సీఎం రేవంత్ లేఖ
- వరదలపై అధికారులు, మంత్రులతో సమీక్ష - చనిపోయిన కుటుంబాలకు సాయం - పశువులకు సాయం 30 నుంచి 50వేలకు పెంపు - మేకలు గొర్రెల సాయం 3 నుంచి 5 వేలకు పెంచుతూ నిర్ణయం - నష్టపోయిన ఎకరాకు పదివేలు సాయం

హైదరాబాద్,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): తెలంగాణలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డిలేఖ రాశారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్రానికి తక్షణ సాయం మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# తల్లిభాష తల ఎత్తుకొనేనా?

"కాకి పిల్ల కాకికి ముద్దు" అన్న చందాన,ఎవరి భాష వారికి ఇష్టమే. మాతృమూర్తి,మాతృభూమి, మాతృభాషను నిత్యం కొలిచే సంప్రదాయం మన సంస్కృతిలోనే ఉంది.కాల ప్రవాహంలో,జీవనగమనంలో చాలామంది ఈ మూడింటికీ దూరమవుతున్నారు.కాటుక కంటి నీరు చనుకట్టు పయింబడ.. ముగ్గురు అమ్మలూ ఏడ్చే పరిస్థితులే కాన వస్తున్నాయి. తెలుగు భాషా సంస్కృతులు పరాయిభూముల్లోనే పరిఢవిల్లుతున్నాయి.ఉద్యోగ ఉపాధి కోసం విదేశాల్లో నివసిస్తున్న తెలుగువారు నిత్యం తెలుగు తల్లిని గుండెల్లో నిలుపుకునేలా కార్యక్రమాలు చేపడుతూ ఉండడం అభినందనీయం. ఎంత ఎంత ఎడమైతే... అంత తీపి కలయిక అన్నట్లుగా,ఏదో ఒక రూపం లో తల్లి భాషకు దగ్గరయ్యే కృషి విదేశాల్లో ఉన్న తెలుగువారు చేస్తున్నారు. కవులను, కళాకారులను ఇక్కడ నుంచి అక్కడకు పిలుపించుకుని మన పద్యాలు,అవధానాలు, వాగ్గేయకార కీర్తనలు,కూచిపూడి నృత్యాలు,భువన విజయరూపకాలకు పట్టం కడుతున్నారు.కొన్ని దశాబ్దాల నుంచి తల్లిపాలకు,తల్లిభాషకు చాలా వరకూ దూరమవుతున్నాం.మన దేశాన్ని దోచేద్దామని వచ్చిన బ్రౌన్ దొర గుండెను సైతం మన పద్యం దోచేసింది.దొరగారు వేమన్న వెర్రిలో పడిపోయారు.తమిళవారు మహాకవిగా భావించే సుబ్రహ్మణ్యభారతికి తెలుగువంటి తీయనైన భాష ఇంకొకటి లేనేలేదని అనిపించింది.శ్రీకృష్ణదేవరాయల పితృభాష తుళు.కానీ మాతృభాష తెలుగేనని చరిత్రకారులు చెబుతున్నారు."దేశ భాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు పలికినా, వినుకొండ వల్లభరాయడు చెప్పినా, అవి అక్షర సత్యాలు.దేశ భాషల్లో 'అచ్చు'తో అంతమయ్యే అజంత భాష తెలుగు.తెలుగు మాట్లాడుతూ ఉంటే సంగీత మెదియో వింటున్నట్లు ఉండే అమృత భాష తెలుగు,అని ఎందరెందరో కీర్తించారు. మిగిలిన భాషలను గౌరవిస్తూనే,మన భాషను పూజించుకోవాలి.అన్ని భాషలు విలసిల్లాలి.అన్ని సంస్కృతులు విరాజిల్లాలి.సర్వమత సహనం వలె,సర్వ భాషల పట్ల ప్రియంగా ఉండమని యునెస్కో చెబుతోంది. ఈ సందర్భంగా, భాషల స్థానాన్ని విశ్లేషించుకుందాం.ప్రపంచంలోనే ఎక్కువమంది మాట్లాడే భాషల్లో నాల్గవ స్థానం హిందీకి,ఆరవ స్థానం బెంగాలీకి,10వ స్థానం లహందికి (పశ్చిమ పంజాబీ) దక్కాయి.ఈ పదింటిలో మూడు భారతీయ భాషలు ఉండడం విశేషం.ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న భాషల్లో ఇంగ్లీష్ దే అగ్రపీఠం.మాతృభాషతో పాటు తప్పకుండా నేర్చుకోవాల్సిన భాష ఇంగ్లీష్. వీటికి తోడు అదనంగా నేర్చుకోవడం మంచిదని శాస్త్రవేత్తలు సూచిస్తున్న భాషల్లో చైనీస్,స్పానిష్,జర్మన్, ఫ్రెంచ్,అరబిక్,రష్యన్, పోర్చుగీస్, జపనీస్,హిందీ,ఇటాలియన్ కొరియా ప్రధానమైనవి.భారతదేశంలో ఎక్కువమంది మాట్లాడే భాషల్లో హిందీ మొదటి స్థానంలో ఉంది.సుమారు 50కోట్ల మంది ఈ భాషను మాట్లాడేభాషగా ఉపయోగిస్తున్నారు.రెండవ స్థానం బెంగాలీకి, మూడవ స్థానం మరాఠీకి, నాల్గవ స్థానం తెలుగుకు ఉన్నాయి. కేవలం జనాభాను దృష్టిలో పెట్టుకొని ఈ క్రమంలో విభజించారు."జనని సంస్కృతంబు సకల భాషలకు " అంటారు.మన జ్ఞానం మొత్తం ఇందులోనే దాగి వుంది.మనం మాట్లాడే చాలా మాటలు సంస్కృతం నుంచి పుట్టినవే.ఇంతటి సంస్కృత భాషకు మనం దూరమై చాలా కాలమైంది.బ్రిటిష్ వాళ్లు మన విద్యా విధానాన్ని పాడు చేసిన క్రమంలో,సంస్కృతం మనకు దూరమైపోయింది. సంస్కృతాన్ని అభ్యసించడం, పరిరక్షించుకోవడం అత్యంత కీలకం.దేశంలో ఎన్ని భాషలు ఏర్పడినా,సంస్కృతంలో అవలీలగా,అలవోకగా ఒదిగిన భాషల్లో తెలుగుదే అగ్రతాంబూలం.సంగీత, సాహిత్యాలకు జీవంపోసే రసపుష్టి తెలుగులో ఉన్నంతగా మిగిలిన భాషలకు లేదు. ఉర్దూ కూడా గొప్ప భాష.ఈ భాషలో రాజసం ఉంటుంది. మొన్న మొన్నటి వరకూ సంస్థానాలలో,రాజాస్థానాలలో సంగీత,సాహిత్యాలలో రాజ్యమేలిన భాష ఉర్దూ.ఇది భారతీయమైన భాష.ఇండో–ఆర్యన్ వర్గానికి చెందిన భాషగా దీనికి గుర్తింపు వుంది. ప్రపంచంలో ఎక్కువమంది మాట్లాడే భాషల్లో ఉర్దూ 11వ స్థానంలో ఉంది.భారతీయ భాషలకు దక్కుతున్న ఈ గౌరవాలను చూసి, ఆనందిస్తూనే,మన తల్లిభాష తెలుగు గురించి మరింత ఆలోచించాల్సిన సమయం వచ్చేసింది.అత్యంత ప్రాచీన భాషలలోను మనకు హోదా దక్కింది.దీన్ని సాధించుకోడానికి రాజకీయంగా పెద్ద ఉద్యమమే చేయాల్సి వచ్చింది.మనతోటి దక్షిణాది భాషల్లో కన్నడ లిపికి, మన లిపికి ఎంతో సారూప్యతలు ఉన్నాయి.నిన్న మొన్నటి వరకూ రెండూ కలిసే ఉన్నాయి.మన కంటే కాస్త ముందుగా తమిళం సొంత పదాలు సృష్టించుకొని, స్వాతంత్ర్యం పొందింది.మన జాను తెనుగు,అచ్చ తెనుగు వికసించినా,సంస్కృత భాషా సంపర్కం మన భాషకు వన్నెలద్దుతూనే ఉంది.విద్యా బోధనలో,ఉద్యోగ,ఉపాధిలో తెలుగును వెనక్కు నెట్టేస్తున్నారన్నది చేదు నిజం. అభివృద్ధి కోసం ఎన్ని భాషలు నేర్చుకున్నా,ఏ భాషలు ఎంత అవసరమైనా,తెలుగును విస్మరించకుండా ముందుకు వెళ్లడం చాలా ముఖ్యం.ఇంగ్లీష్ భాషలో బోధన అవసరమే అయినప్పటికీ, కనీసం 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకూ తెలుగులో బోధన ఉండడం ముఖ్యం.ఒక సబ్జెక్టుగా తెలుగును తప్పనిసరిగా ఉంచడం కంటే,ఇంగ్లీష్ లేదా తెలుగులో విద్యాభ్యాసం చేసే సదుపాయం ఉంచడం అత్యంత కీలకమని భాషా శాస్త్రవేత్తలు చెబుతున్న మాటలను గౌరవించడం ప్రభుత్వాల బాధ్యత. ఏ భాషలోనైనా చదువుకునే వెసులుబాటు కల్పించడమే వివేకం.మనో వికాసానికి,మేధో వైభవానికి తల్లిభాష తల్లిపాల వంటిది.అది అందరూ గుర్తించి తీరాలి.పట్టుదల,అవసరం,తెలివి, కృషి ఉంటే ఎన్ని భాషలనైనా, ఎప్పుడైనా నేర్చుకోవచ్చునని మన పూర్వులెందరో చేసి చూపించినవే. వివిధ స్థాయిల్లోని తెలుగు పాఠ్యాంశాలలో పద్యం దూరమవుతోంది. వ్యాకరణం, ఛందస్సు దూరమవుతున్నాయి. ఇది మంచి పరిణామం కాదు. ఆధునిక సాహిత్య ప్రక్రియలకు స్థానం కలిపిస్తూనే, సంప్రదాయమైన పద్యాన్ని సమున్నతంగా గౌరవిం చేలా పాఠ్యాంశాలు ఉండాలి. పద్యం మన తెలుగువాడి సొత్తు.వ్యాకరణం లేకపోతే, పునాదిలేని భవనంలా భాషలు దెబ్బతింటాయి. నిన్నటి వరకూ మైసూర్ లో ఉన్న తెలుగు కేంద్రం మన నెల్లూరుకు తరలి రావడం మంచి పరిణామమే. ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవడంలోనూ, కేంద్రం నుంచి తెలుగు భాషా వికాసాల కోసం నిధులను తెప్పించుకోవడంలోనూ రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి. తెలుగు భాష,సాహిత్యం, సంస్కృతిపై అన్ని విశ్వవిద్యాలయాలలోనూ పరిశోధనలు పెరగాలి. తెలుగు చదువుకున్న వారికి ఉద్యోగ,ఉపాధిల్లో విశిష్ట స్థానం కలిపించాలి.ఈ బాధ్యత ప్రభుత్వాలదే.భాషలు జీవ నదుల వంటివి.అనేక అన్యభాషలను కలుపుకుంటూనే ప్రవహిస్తూ ఉంటాయి. కాకపోతే మురికినీరు చేరకుండా,చేరినా,చెడు జరుగకుండా చూసుకోవడం మన కర్తవ్యం.మాండలీకాలకు ఉండే సొగసు సోయగం వేరు. వాటినిగేలి చేయకుండా,ఆ పరిమళాలను ఆస్వాదిద్దాం.తల్లి తెలుగు భాషను నెత్తిపై పెట్టి పూజించుకుంటూ,ఆ వెలుగులో,ఆ వెలుతురులో రసమయంగా జీవిద్దాం. పిల్లలకు ఉగ్గుపాల దశ నుంచే తల్లిభాషపై మమకారం పెంచడం పెద్దల బాధ్యత.

# విలక్షణ దార్శనిక నాయకుడు



నారావారిపల్లె నుంచి వచ్చిన దివ్య తెలుగుతేజం నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రి అయి నేడు 30వ ఏటలో అడుగు పెడుతున్నారు! ఆర్థికశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ చేయడం చంద్రబాబు ప్లస్ పాయింట్! 28 ఏళ్లకే ఎమ్మెల్యే అయి కుర్రాడిగా అసెంబ్లీలో అడుగు పెట్టి, కాంగ్రెస్ పార్టీలో మంత్రి అయిన చంద్రబాబు భవిష్యత్ ముఖ్యమంత్రి అని అప్పట్లో ఎవ్వరూ ఊహించి ఉండరు ఒక్క వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మినహా! కాంగ్రెస్ పార్టీ వదిలి తెలుగుదేశం పార్టీలో చేరినప్పుడు, ఎన్టీఆర్ కు అల్లుడు అయినప్పుడు కూడా ఎవ్వరూ పెద్దగా గుర్తించలేదు ఒక్క దగ్గుబాటి వెంకటేశ్వరరావు మినహా! లక్ష్మీపార్వతి పెత్తనం ఎక్కువైనప్పుడు అప్పటి అత్యంత ముఖ్యమైన నాయకులను ఒక్క తాటిపైకి తీసుకు రావడంలో, ఎన్టీఆర్ ను ముఖ్యమంత్రి పీఠం నుంచి దించడంలో, పార్టీ పగ్గాలు చేతబట్టి తన 45వ ఏట ముఖ్యమంత్రి అయిపోవడం వెనుక చంద్రబాబు చాణక్య ఆలోచనలు ఒక్కసారిగా జనానికి తెలిసి వచ్చాయి! అప్పటికే ఆర్థిక రెవెన్యూ శాఖల మంత్రిగా ఆయన చేపట్టిన సంస్కరణలు, నాయకత్వ లక్షణాలు, కొందరిని పక్కన పెట్టడాలు, కొందరిని కలుపుకుపోవడాలు వెరసి ఒక గొప్ప నాయకుడిగా ఆయన్ని తెలుగుదేశం నాయకులే తీర్చిదిద్దారు! ప్రతి నాయకుడిలో ఒక మంచి లక్షణం ఉంటుంది! రెండో కోణమూ ఉంటుంది! వాటన్నిటిని చూస్తూ తనకు తాను మలుచుకుంటూ ఎదిగిన తీరు నిజంగా ఆశ్చర్యమే! స్ఫూర్తిదాయకమే! ఎన్నో ఆటు పోట్లు! ఎన్నో ఎదురు దెబ్బలు! మరెన్నో నిద్ర లేని సంఘర్షణలు! పార్టీ వెనకడుగు, ప్రభుత్వం పై మరకలు వాటిని తుడిచే ప్రయత్నంలో వెన్నుపోటు అనే అతి పెద్ద ముద్ర ప్రతిపక్షం నుంచి, గిట్టని వారి నుంచి శాశ్వతంగా వేయించుకున్నారు! కాంగ్రెస్ పార్టీ అభిమానులు ముఖ్యంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వీరాభిమానులు బలంగా నమ్మారు! నిజానికి ఆ తరువాత వచ్చిన ఎన్నికల్లో జనం హారతి పట్టారు! అయినా అవకాశంగా మలుచుకుని అప్పటి ప్రతిపక్షం వెన్నుపోటు అనే ముద్ర బలంగా వేసింది! ఇప్పటికీ అదే ముద్ర వెంటాడుతూనే వుంది అరిగిపోయిన రికార్డులా! అయినా పంటి బిగువన భరించడం చంద్రబాబుకే సాధ్యం! నిజానికి చంద్రబాబు భయస్తుడు! కానీ, సంకల్ప బలం ఎక్కువ కాబట్టి నిలదొక్కుకోగలిగాడు! పోరాట పటిమ ఆయన్ని మడమ తిప్పనివ్వదు! ప్రతిపక్షంలో వున్నప్పుడు అందరిని కలుపుకు పోతుంటారు! కార్యకర్తలతో కలసిపోతుంటారు! అధికారంలోకి వస్తే మాత్రం అప్పటి వరకు కష్టపడిన నమ్ముకున్న వాళ్ళను నిర్దాక్షిణ్యంగా దూరం పెట్టేస్తారు! వేరే కోటరీ వచ్చేస్తుంది! అధికారం పోగానే ఆ కోటరీ మాయమైపోతుంది! మళ్ళీ పార్టీ కోసం కష్టపడే వాళ్ళను చేరదీసి ప్రోత్సహించి అధికారంలోకి రావడానికి సుగమం చేసుకుంటారు! ఇది ఇప్పటి నుంచే కాదు! గత మూడు పర్యాయాలు అదే జరిగింది! ఇప్పుడూ అదే జరుగుతోంది! దీనికి ఒకే ఒక్క కారణం ప్రభుత్వంలో అధికారంలో వున్నప్పుడు తప్పు జరగకూడదని నిరంతరం ఆయన భయపడుతూ ఉంటారు! అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు విజన్! అప్పట్లో 2020, ఇప్పుడూ 2047 వికసిత్ ఆంధ్రప్రదేశ్! చంద్రబాబు తన ఆలోచనలతో శంఖుస్థాపనలు చేసి అనుకున్నది పూర్తి చేస్తాడు! కానీ, అది ప్రారంభించే సమయానికి ఆయన పదవిలో ఉండరు! మొత్తానికి ఇటు ప్రస్తుత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో చంద్రబాబు అభివృద్ధి చేసినవి ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి! మహానేతలు రాష్ట్రానికి ముఖ్యమంత్రులు అయి ఉండొచ్చు కానీ, చంద్రబాబులా ముందుచూపు దార్శనికత మరొకరిలో చూడలేం! అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మరో నాయకుడిని మనం చెప్పుకోలేం! ఎందుకంటే, చంద్రబాబులా నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రి అయ్యే అదృష్టం ఇంకెవ్వరికి మన తెలుగు రాష్ట్రాల్లో రాలేదు! చంద్రబాబు రికార్డు భవిష్యత్ లో కూడా చెదరకపోవచ్చు! చంద్రబాబులో దూకుడు కనిపించదు! స్థితప్రజ్ఞత కనిపిస్తుంది! అచి తూచి నిర్ణయాలు తీసుకోవడమే అతని బలం! అదే అతని బలహీనత! అక్రమాలు, అవినీతి లేని నాయకులు ఈ కాలంలో ఒక్కరిని కూడా చూడలేం! ఎందుకంటే, పార్టీలు నిలబడాలన్నా, రాజకీయ రంగంలో కొనసాగాలన్నా అంతా డబ్బుతో ముడి పడిన వ్యవహారమే! సొంత డబ్బులు ఎవ్వరూ ఖర్చు పెట్టరు! పెట్టినా ఆతరువాత అంతకంతకు తీసుకోక తప్పదు! ఇందులో చంద్రబాబు మినహాయింపు కాదు! తన కోసం చేయకపోయినా పార్టీ బలోపేతం కోసం చేయకతప్పదు! నాలుగు దశాబ్దాల అనుభవంలో ఆయన మీడియా ముందు ఏడ్చింది ఒకే ఒక్కసారి! అదీ అసెంబ్లీలో ఎదుర్కొన్న అవమాన భారం! అలాగే ఎన్నో కేసులు చుట్టు ముట్టినప్పటికి అన్నింట్లో స్టే తెచ్చుకుంటూ నెట్టుకు రాగలిగారు! కానీ, స్కిల్ నైపుణ్యం కేసులో ఆధారాలు లేకున్నా జైలు జీవితం గడపకా తప్పలేదు! ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో దారుణాలు చవి చూశారు! అయినా తొణకని అసాధారణ రాజకీయవేత్త చంద్రబాబు! నిజానికి ఆయన్ని ఒక దీర్ఘ మొండి వ్యాధి చుట్టు ముట్టి రోజూ ఇబ్బంది పెడుతూనే ఉంటుంది ఎన్నో ఏళ్ళుగా! కానీ, ఆయన ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటారో ఏమో గానీ, 50 డిగ్రీల ఎండలో చెమటలు కారుతున్నా చలించక మొండిగా ప్రచారం చేసి ముఖ్యమంత్రి అయి సాధించారు 74వ ఏట!రాజకీయ రంగంలో రాణించడం అంత సులభం కాదు! సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం అందరికి అసాధ్యం! కానీ, చంద్రబాబు నాయుడు అవకాశం వచ్చిన ప్రతిసారి తన విలక్షణత చాటుకుంటూనే వచ్చారు! అవకాశం వచ్చినప్పుడు చక్రం తిప్పే అపర చాణుక్యుడుగా పేరు గడించారు! ఆయనకు ఎంత మంది వీరాభిమానులు వున్నారో అంతకంతకు ద్వేషించే వాళ్ళు ఉన్నారు! ఆయన వర్గానికి అంటకాగుతారనే కక్ష కావచ్చు, అసలు ఆ వర్గం పొడ గిట్టని వాళ్ళు ఆయన్ని దారుణంగా ద్వేషిస్తూ ఉంటారు! కానీ, చంద్రబాబు అవేవి పట్టించుకోరు! నెగటివిటీ దరి చేరనివ్వరు! పాజిటివ్ దృక్పథంతో ముందుకు పోతూనే ఉంటారు! అసూయ ద్వేషాలు ఆయనలో కనిపించవు! ఆయన్ని తిట్టినవారిని సైతం మళ్ళీ మళ్ళీ ఆయనే కలుపుకుపోతుంటారు! అలాంటి వాళ్లతో సర్దుకుపోతుంటారు! అదే చాణక్య రాజకీయం! అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు సార్లు, విభజిత ఆంధ్రప్రదేశ్ లో రెండవసారి ముఖ్యమంత్రి అయిన తొలి తెలుగు తేజం నారా చంద్రబాబు నాయడే! రాజకీయ రంగంలో ఎక్కువ కాలం ఉండాలంటే ఆరోగ్యం ముఖ్యం! క్రమశిక్షణ ఆరోగ్యం సరైన ఫిట్ నెస్ తో యువతకు స్ఫూర్తినిచ్చిన నేత చంద్రబాబు! చంద్రబాబుకు ముందు అనంతరం ఎంతో మంది మేధస్సుగల నేతలు వచ్చినా ఆరోగ్యం కాపాడుకోలేక ఎందరో వెళ్లిపోయారు! ఈ వయసులోనూ రోజుకు 18 గంటలు శ్రమిస్తూ ఎందరినో తీర్చి దిద్దుతూ ముందుకు దూసుకెళుతున్న మహా శ్రామిక నేత చంద్రబాబు! ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఆయనొక ఘన చరిత్ర! తెలుగు రాజకీయ రంగంలో చంద్రబాబు పేరు అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది! మార్మోగుతూనే ఉంటుంది!

# పాటల రసరాజు కొసరాజు

జానపదగీతాల్లోని లాలిత్యాన్ని తెలుగు సినిమాకు రుచి చూపించిన కవి ఆయన .. "ఏరువాక సాగాలోరన్నో" అంటూ సేద్యగాళ్ళకు ఉత్సాహం రేకెత్తేలా ధైర్యం చెప్పిన గొప్ప కవి పుంగవుడాయన.. "రామయతండ్రి ఓ రామయ తండ్రి మానోములన్ని పండినాయి రామయ తండ్రీ" అని గుహుడి చేత శ్రీరాముడ్ని ఏరు దాటించిన మహా రచయిత .. ఆయన పేరు కొసరాజు, తెలుగంటే ఆయనకు పెద్దమోజు....ఆయనే కొసరాజు రాఘవయ్య చౌదరి .. కోసరాజుగా ఖ్యాతిగాంచిన ఆ జానపద గీతాల రారాజు గురించి ఎంతరాసినా తక్కువే. తెలుగు పదం, తెలుగు పద్యం, తెలుగుతనం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనది. జయమ్మునిశ్చయమ్మురా, వినరావి నరానరుడా..., సరిగంచు చీరగట్టి... శివగోవింద గోవింద, డబ్బులోనె ఉందిరా, .నందామయా గురుడ, శివశివమూర్తివి, తింటానిక్కూడుచాలదే, ,చెంగుచెంగునా గంతులు వే... .... యండి, ... సరదా సరదా సిగిరెట్టు, .... ఆడుతుపాడుతూ పని జేస్తుంటే, ముక్కుచూడు ముక్కందం చూడు... ఇలాంటి అద్భుత గీతాల సృష్టి కర్త ఆయన .. మూడున్నర దశాబ్దాల కాలంలో మూడువేలకు పైగా గీతాలు రాసి 'కవిరత్న'గా, 'జానపద కవి సార్వభౌముడు'గా ప్రేక్షకుల మన్ననలు పొందిన మహా రచయిత కొసరాజు . కేవలం హాస్యప్రధానమైన పాటలే గాకుండా, విభిన్నమైన అంశాలపై ఆయన అద్భుత పాటలు రాశారు. 'తోడికోడళ్ళు" చిత్రం కోసం "ఆడుతు, పాడుతు పనిచేస్తుంటే అలుపు సొలుపు ఏమున్నది" అంటూ శ్రమైక జీవన సౌందర్యాన్ని చాటారు.అభ్యుదయ భావాలతో, సామ్యవాద దృక్పథంతో సమాజంలోని అవినీతిని ఎండగట్టిన ఆయన పౌరాణిక చిత్రాలకు సైతం మహత్తర పాటలు రాశారు. కొసరాజు రాఘవయ్య చౌదరి 1905లో సెప్టెంబర్ 3న బాపట్ల తాలూకా కర్లపాలెం మండలం చింతాయపాలెంలో లక్ష్మమ్మ, సుబ్బయ్య దంపతులకు జన్మించారు . సొంత వూరు అప్పికట్లలో నాలుగో తరగతి వరకు చదివారు. వీధిబడిలో వుండగానే ఆయన బాలరామాయణం, ఆంధ్రనామసంగ్రహం వంటి గ్రంథాలు క్షుణ్ణంగా చదివారు . వరుసకు పెదనాన్న అయిన త్రిపురనేని రామస్వామి ద్వారా అచ్చ తెలుగు నుడికారము, తర్కవితర్కాలు, తెలుగు భాషా సౌందర్యము తెలుసుకున్నారు .యక్షగానాలు, వీధిభాగవతాలు, హరికథలు, జముకుల కథలు, బుర్రకథలు, భజన గీతాలు, పగటివేషగాళ్ళ పాటలు, రజకుల పాటలు, పాములోళ్ళపాటలు, గంగిరెద్దుల గీతాలు ఎన్నో రాశారు. నరసింహం పంతులు వ్రాసిన రామాయణం నాటకంలో పాత్రలు ధరించి నాటక రంగానికి పరిచయమయ్యారు . పిదప కొంత కాలం 'రైతు పత్రిక' కు జర్నలిష్టుగా ఉన్నారు. ఆ సమయం లోనే ప్రముఖ సంగీత దర్శకుడు సముద్రాల రాఘవాచార్యులు, నిర్మాత గూడవల్లి రామబ్రహ్మం గార్లతో పరిచయం ఏర్పడింది. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసి, ఒక ఊపు ఊపుతున్న కొసరాజుచేత, రామబ్రహ్మం సినిమాలకు రాయించడం మొదలుపెట్టారు . తాపీ ధర్మారావు, త్రిపురనేని గోపీచంద్ మాటలు రాస్తే విశ్వనాథ కవిరాజు హాస్య సన్నివేశాలు రాశారు. సముద్రాల, తాపీ, కొసరాజు పాటలు రాశారు. 'రైతుబిడ్డ' తర్వాత ఆయన స్వస్థలం వెళ్లిపోయి వ్యసాయంతోపాటు సాహితీ వ్యవసాయం కూడా చేస్తూ వచ్చారు. పదమూడేళ్ల తర్వాత డి.వి. నరసరాజుగారి సూచనతో కె.వి. రెడ్డి 'పెద్దమనుషులు' సినిమాతో మళ్ళీ సినిమా రంగంలో అడుగుపెట్టి సినిమా రచయితగా ఎదిగారు. తెలుగు సినిమా పాటల రచయితగా కొసరాజుది ప్రత్యేకపీఠం. ఆ రోజుల్లోని చాలా చిత్రాలు కొసరాజు ముద్రని బాగా వాడుకున్నాయి. వ్యంగ్యం, హాస్యం మిళాయించిన పాట ఒకటి చిత్రంలో వుండాలి, అది రాఘవయ్య చౌదరి గారు రాయాలి – అని అప్పట్లో సినిమా జనాలకు ఒక సూత్రం ఉండేది. ఆ సూత్రానికి తగ్గట్టుగానే కొసరాజు వందలాది గీతాసుమాల్ని గుచ్చి ప్రకాశ పరిమళభరితం చేశారు. జానపదగీతాల్లోని లాలిత్యాన్ని, ఆ పొగరూ వగరూ ఏమాత్రం తగ్గకుండా తెలుగు సినిమాకు అమర్చిపెట్టింది కొసరాజు రాఘవయ్య చౌదరి. ఆయన తొలుత కథానాయకునిగా రైతుబిడ్డ (1939) అనే చిత్రంలో నటించారు . కవిగా రాఘవయ్య ప్రతిభ గుర్తించిన బి.ఎ. సుబ్బారావు, కె. వి. రెడ్డి వారి చిత్రాలకు పాటలు రాయించారు. 'పెద్ద మనుషులు' చిత్రానికి ఆయన రాసిన పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. సుబ్బారావు గారి 'రాజు పేద' చిత్రంలో 'జేబులో బొమ్మ జే జేలబొమ్మ' బహుళ ప్రాచుర్యం చెందింది. రోజులు మారాయి (వహీదా రెహ్మాన్ నాట్యముతో)లో 'ఏరువాక సాగారో', 'ఇల్లరికంలో ఉన్న మజా', 'అయ్యయ్యో జేబులో డబ్బులు పోయెనే' 'ముద్దబంతి పూలు బెట్టి' తదితర పాటలు కోట్లాది తెలుగు ప్రేక్షకుల మనసులను కొల్లగొట్టాయి. ఇలా మూడున్నర దశాబ్దాల కాలంలో మొత్తం 200 చిత్రాలకు పాటలు రాశారు.ఆయన తెలుగువాడిగా పుట్టినం దుకు అనేక సందర్భాల్లో ఎంతో గర్వించారు. ఎన్నో పద్యాలు రాశారు. "రైతు జన విధేయ రాఘవయ్య" మకుటంతో రాసిన శతకంలో ఆంధ్రప్రదేశ్‌కి, తెలుగుభాషకి జరుగుతున్న అన్యా యాన్ని ఎలుగెత్తిచాటారు. "సంస్కృతము కొరకు చలపట్టు నొక్కండు, హిందియనుచు గంతులిడు నొకండు, తెలుగుకొరకు నేడ్చు ధీరుండు కరువయ్యె...' అంటూ వాపోయారాయన.కాదేదీ కవితకు అనర్హమన్న రీతిలో చెట్టు, గట్టు, పుట్ట, అట్టు, సిగరెట్టు, పండుగలు, పేకాటలు, తాగుళ్ళు, ఇల్లరికపుటల్లుళ్ళ గురించి ఎన్నో పాటలు రాశారు. వినోదాన్ని విషాదాన్ని, భక్తిని, రక్తిని సమయోచితంగా తనకలం ద్వారా ఆవిష్కరించారు . సామెతలు, పలుకుబళ్ళు, తెలుగునుడికారంతో గేయ సాహిత్యానికి వన్నె తెచ్చిన కొసరాజు 1984లో రఘుపతి వెంకయ్య అవార్డును, 1985లో కళాప్రపూర్ణ బిరుదును పొందారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ నిర్వహించిన బుర్రకథల పోటీలో "నవ భారతం" బుర్రకథకు ఆయన ప్రథమ బహుమతి పొందారు. అఖిలభారత కాంగ్రెస్, ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్, రాజ్యలక్ష్మి వెంకన్న చౌదరి ఫౌండేషన్ వంటి సంస్థలు ఆయన్ని ఘనంగా సత్కరించాయి. తెనాలి క్లాసికల్ ఫిలిమ్ సొసైటీ నుంచి సముద్రాల రాఘవాచారి అవార్డు అందుకున్నారు. తెలుగు ప్రజానీకం 'కవి రత్న' 'జానపద కవి సార్వభౌమ' తదితర బిరుదులు ఇచ్చింది. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా "కొండవీటి వైభవం' (ఖండకావ్యం), గండికోటయుద్ధం (ద్విపద కావ్యం), కొసరాజు విసుర్లు, సిన్మాడైరెక్టర్ అనే పుస్తకాలను రాసి సాహిత్య లోకానికి అందించారు. చివరిసారిగా సురేష్ ప్రొడక్షన్ వారి "గురుబ్రహ్మ"చిత్రానికి 1986 అక్టోబర్ 27వ తేదీన "వినరా, ఆంధ్రకుమారా" అనే బుర్రకథను రాసి, అదేరోజు రాత్రి పది గంటలకు పరమపదించారు.

దాసరి దుర్గా ప్రసాద్

# శుభప్రదం..భాద్రపదం



తెలుగు మాసాల్లో ఆరవ మాసం భాద్రపదం. చాంద్రమానం ప్రకారం పౌర్ణమినాడు పూర్వాభాద్ర లేదా ఉత్తరాభాద్ర నక్షత్రం ఉండే మాసానికి భాద్రపద మాసమని పేరు. వర్షాలు అధికంగా కురిసే మాసం. ఏకాన్న ఆహార వ్రతాచరణ వల్ల ధనం, ఆరోగ్య ప్రాప్తి కలగగలవని విశ్వాసం. భాద్రపద శుక్ల పక్ష విదియ కల్కి జయంతిగా, తృతీయ హరితాళికా వ్రతం, పదహారు కుడుముల తద్దిచేస్తారు. కొందరు సువర్ణగౌరీ, హరితాళికా, షోడశోమా వ్రతాచరణ కూడా చేస్తుంటారు. మనువులలో నాలుగవ వాడైన తామస మన్వంతరాది. చవితి ఆదిదేవుడైన వినాయక చతుర్థి. భవిష్య పురాణం ప్రకారం పంచమి రజస్వల అజ్ఞాత దోషాల నివారణకై స్త్రీలు ప్రాయశ్చిత్తానికై రుషి పంచమి వ్రతాన్ని ఆచరిస్తారు. సూర్యపూజకు సూర్య షష్ఠి ఉద్దిష్టమైనదని చతుర్వర్గ చింతామణి, పురుషార్థ చింతామణి, కృత్యసార సముచ్చయములు వివరిస్తున్నాయి. స్కంద దర్శనం చేసుకోవాలని స్మృతి కౌస్తుభం పేర్కొంటున్నది. మంథా షష్ఠి, దేవీషష్ఠి, లలితాషష్ఠి, చంపాషష్ఠి పేర్లతో వ్రత గ్రంథాలలో ప్రస్తావనలు ఉన్నాయి. లలితా సప్తమిగా అమాదేర్ జ్యోతిషీ, అలంకార పూజ చేయాలని నీలమత పురాణం పేర్కొంటుండగా, ద్వాదశ సప్తమి, అనంతఫల సప్తమి, పుత్రసప్తమి, ఫల సప్తమి, అపరాజితా సప్తమి, మున్నగు వ్రతాలను చతుర్వర్గ చింతామణి పేర్కొంటున్నది. అష్టమిని శ్రీకృష్ణుని చిత్రాన్ని లయింపచేసి, కృతార్థురాలైన శుభదినం రాధాష్టమిగా, గణేశ చతుర్థి వెళ్ళిన మూడు దినాలకు ఆరంభమై మూడు రోజులు ఉండే గౌరీ పర్వంగా, నవమి దినాన్ని దుర్గా పూజనం చేయాలని స్మృతి కౌస్తుంబీ నందికా నవమీ, గోధుమ నవమీ అని నీలమత పురాణం, శ్రీవృక్ష నవమీ వ్రతాన్ని చతుర్వర్గ చింతామణి, అదు:ఖ నవమీ అని అమాదేర్ జ్యోతిషీ పేర్కొంటున్నాయి.దశమి నాడు దశావతారాలను అవతార ప్రతిమలతో పూజించడం, దేవతలకు రుషులకు పితరులకు తర్పణాల్విడం, కృత్యాలుగా చెప్పబడినాయి. ఏకాదశిని పరివర్తిన ఏకాదశి అంటారు. విష్ణువు ఆషాఢ శుక్ల ఏకాదశినాడు నిద్రకు ఉపక్రమించి, రెండు మాసాల అనంతరం ఒత్తిగిలే దినంగా సందర్భంగా పరివర్తినేకాదశి, పార్శ్వ పరివర్తినేకాదశిగా పేరు వచ్చింది. విష్ణువు ఐదవ అవతారమైన వామనునికి ప్రీతిపాత్రమైనదిగా, శ్రవణా నక్షత్రంతో కూడిన శుక్ల ద్వాదశిని వామన జయంతిగా జరుపుకుంటారు. శుక్ల పక్షంలో తిథి ద్వాదశి, శ్రవణా నక్షత్రం ఉన్న ఈ రోజునే వామనా వతారానికి శ్రీకారం చుట్టాడు శ్రీహరి. ప్రహ్లాదుడి మనవడైన బలిచక్రవర్తి పరమ ధార్మికుడు. అతడు స్వర్గాన్ని జయించడంతో దేవతలు అక్కణ్ణుంచి వెళ్లిపోవాల్సి వస్తుంది. బలిచక్రవర్తిని సంహరించకుండానే అతడి నుంచి స్వర్గాన్ని తీసుకుని దేవతలకు ఇచ్చేందుకు అదితి, కశ్యప ప్రజాపతులకు బిడ్డగా జన్మిస్తాడు శ్రీహరి. సకల భూమండలాన్నీ స్వర్గాన్నీ దానంగా పొందుతాడు. దానికి ప్రతిగా సుతల లోకాన్ని బలిచక్రవర్తికి ఇచ్చి, చివరిలో మోక్షాన్ని ప్రసాదిస్తాడు. అందుకే ఈ రోజున శ్రీహరిని స్మరించినంతనే మోక్షం లభిస్తుందట. శ్రవణ ద్వాదశి, వామ ద్వాదశి, విజయ ద్వాదశి అని పిలుస్తారు. అనంత పద్మనాభ చతుర్దశి నాడు అనంతుని పూజకు ఉద్దిష్టమైనది. శ్రావణ పౌర్ణమి నాడు ఉపాకర్మ చేసుకోని వారు భాద్రపద పౌర్ణమినాడు యజ్ఞోపవీత ధారణలు గావిస్తారు. ఈనాడు భగవత పురాణాన్ని దానమిస్తే పరమపదం కలుగుతుందని విశ్వాసం. నిష్కాపరులు నాందీ శ్రాద్ధం, పితృశ్రాద్ధం ఈనాడు విధిగా చేయాలని చెపుతారు. ఉమా మహేశ్వర వ్రతాచరణ కూడా ఉంది. భాద్రపద బహుళ పాడ్యమి నుంచీ మహాలయ పక్షాలు ప్రారంభ మవుతాయి. దీన్నే పితృదేవతలకు ఇష్టమైన కాలంగా చెబుతారు. ఈ పదిహేను రోజులూ నిత్యం తర్పణాలు వదలడం, శ్రాద్ధ విధులను నిర్వహి ంచడం ద్వారా పితృదేవతల అనుగ్రహాన్ని పొందుతారు. పాడ్యమి నుంచి అమావాస్యవరకూ వీటిని ఆచరించలేని వారు కనీసం మహాలయ అమావాస్య రోజైనా పితృదేవతల ఆరాధన చేయాలి.వేదకాలం నుండి ఇది ఆచరణలో ఉంది. బహుళ తదియను ఉండ్రాళ్ళ తద్దిగా తెలుగువారు వ్యవహరిస్తారు. పార్వతి శివుని గూర్చి తపస్సు చేయగా, మహేశ్వరుడు ప్రత్యక్షమైన దినంగా ధర్మసింధువు పేర్కొంటున్నది. పంచమి నాడు నాగ పూజ చేయడం, రుషుల పూజనం ద్వారా సప్తర్షుల అగ్రహం పొందడం పేర్కొన బడినాయి. అష్టమి జీమూత వాహన పూజ, నవమి నాడు దుర్గాపూజ, గౌరీపూజలు చేయాలని నీలమత పురాణాధారాలు. ఏకాదశి నాడు ఇంద్రైకాదశిగా, ద్వాదశి నాడు ద్వాపర యుగాదిగా తిథితత్వం, కృష్ణ త్రయోదశి కలియుగాది దినంగా పేర్కొనబడినాయి. చతుర్దశి నాడు మాస శివరాత్రి, మరునాడు మహాలయ అమావాస్యగా జరుపుకోవడం సనాతన సంప్రదాయం.ఇంత విశేషమైన మాసం కాబట్టే కలియుగం భాద్రపద కృష్ణపక్ష త్రయోదశి ఆశ్లేష నక్షత్ర వ్యతీపాత యోగం అర్ధరాత్రి సమయము నందు కలియుగం మొదలైందంటారు. భాద్రపదం అంటే కేవలం ఒక మాసాన్నో ఒక నక్షత్రాన్నో కాకుండా ప్రజలంతా భద్రంగా ఉండాలన్న ఆకాంక్షనూ సూచిస్తుందని పెద్దలు చెబుతారు.

రామకిష్టయ్య సంగనభట్ల

# మొదలైన ప్రక్షాళన పర్వం

## ఈ ప్రక్షాళన నిరంతరం కొనసాగుతుందా?





**మచిలీపట్నం సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) ;** నగరంలో గత రెండు రోజులుగా కురిసిన అతి భారీ వర్షానికి ప్రధాన రహదారులతో బాటు అంతర్గత రహదారులు కూడా పూర్తిగా నీట మునిగాయి. ఎక్కడ చెత్త అక్కడే ఉండడం వల్ల ఈ దుస్థితి దాపురించింది. ఈ విషయమై **సెప్టెంబర్ 1న ఆంధ్ర పత్రికలో కథనం ప్రచురించడం జరిగింది.** సోమవారం ఉదయమే నగరపాలక సంస్థ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రక్షాళన పర్వానికి తెర తీశారు. మొట్ట మొదటగా కలెక్టరేట్ చుట్టుపక్కల ప్రాంతాల్లో, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో నగరపాలక సంస్థ సిబ్బంది ఎప్పటినుండో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని ట్రాక్టర్లలోకి ఎక్కించడం జరిగింది. కలెక్టరేట్ చుట్టుపక్కలే పారిశుధ్య పనులు జరిగి ఇప్పటికే దాదాపు 15 రోజులు పైగా అవుతోందంటే పరిస్థితి ఎంత అద్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అస్తవ్యస్తమైన పారిశుధ్యాన్ని దాదాపు క్రమ పద్ధతిలో పెట్టడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దుర్భరంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. క్రేన్ల సాయంతో పల్లపు ప్రాంతాలలో నీరు చేరకుండా మట్టితో అడ్డుకట్ట వేయడం జరిగింది. నిత్యం పారిశుద్ధ్య పనుల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తే ఈ పరిస్థితి దాపురించేది కాదు అని అనుకోవడం గమనార్హం. ఇప్పటికైనా ప్రక్షాళన జరుగుతున్నందుకు ప్రజల కళ్ళల్లో ఆనందం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. ఈ ప్రాంతంలో తాత్కాలిక ప్రాతిపదికన పనులు నిర్వహించినా ,నిల్వ నీరు తొలగించినా, మరోసారి వర్షం వస్తే మళ్లీ కథ మొదటికి వస్తుంది అని ఈ ప్రాంత వాసులు చర్చించు కుంటున్నారు. ముఖ్యంగా పల్లపు ప్రాంతాల్ని చదును చేయడం, నిల్వ ఉన్న మురుగునీరు ఎప్పటికప్పుడు తొలగించే పనులు చేపట్టాలి. అలా చేపడితే నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రత్యేక శ్రద్ధ పెట్టి యుద్ధ ప్రాతిపదికన కలెక్టరేట్ చుట్టుపక్కల ప్రాంతాలు సంస్కరించడం అందంగా తీర్చిదిద్దడం పై ప్రత్యేక కృషి చేయడం పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారులు ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి నగర పారిశుధ్య పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రక్షాళన ప్రక్రియ నిరంతరం ఇలాగే కొనసాగితే కలెక్టరేట్ చుట్టుపక్కల ప్రాంతాలే కాక, నగరంలో గల అంతర్గత వీధులు సైతం మెరిసే అద్దంలా, ఉంటాయనడంలో అతిశయోక్తి లేదు. నగర ప్రజలు కూడా చైతన్యవంతులై ఎప్పటికప్పుడు నగరపాలక సిబ్బందిని నిలదీసి, ఆయా డివిజన్లో తలెత్తే ఇబ్బందులను తెలియజేస్తుంటే నిరంతర ప్రక్షాళన మరింత మెరుగ్గా ఉంటుంది. తద్వారా దోమల నివారణను అరికట్టవచ్చు. దుర్గంధ భరితమైన వీధులు సైతం, కొత్త గ్లాక్సో బట్ట కట్టిన పెళ్లి కొడుకులా మెరిసిపోతాయి. బందరు సుందర నగరం చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి, వారు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రక్షాళన పర్వానికి శ్రీకారం చుట్టడం పట్ల నగర ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది కదా సేవంటే! అంటూ త్వరితగతిన జరుగుతున్న పారిశుద్ధ్య పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రక్షాళన పర్వం నిరంతరం ఇలాగే కొనసాగాలని, కనీసం వారానికి రెండుసార్లు నగరపాలక సంస్థ అధికారులు అంతర్గత రహదారులు ఎలా ఉన్నాయో? పరిశీలించి, పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేయాలని,నగర ప్రజల ఉవాచ. నగరపాలక సంస్థ అధికారులు ఇప్పటికైనా మేలుకొని తమ కింది స్థాయి సిబ్బంది, పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేస్తున్నారో? లేదో? తెలుసుకుంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇలాగే దగ్గరుండి పర్యవేక్షిస్తే నగరంలోని రహదారులన్నీ భవ్యంగా, దివ్యంగా సవ్యంగా ఉంటాయనడంలో అతిశయోక్తి లేదు. అప్పుడే బందరు దశ, దిశ మారుతుంది. నగరాన్ని సుందర నగరంగా నిలబెట్టడానికి నగరపాలక సంస్థ అధికారులు నడుం బిగించి కృషి చేస్తారని ఆశిద్దాం..!



# వరద నీరు తగ్గు ముఖం పట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** జిల్లాలో వర్షం రాకపోయినప్పటికి, వరద నీరు తగ్గు ముఖం పట్టేంతవరకు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వరద నీటి ప్రభావంపై సమావేశం నిర్వహించి రేఖ చిత్రపటం గమనిస్తూ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుండి 11.43 లక్షల క్యూసెక్కుల నీరు కృష్ణా నది దిగువకు వదలడం జరిగిందన్నారు. పై నుండి ప్రకాశం బ్యారేజ్‌కి వరద నీరు చేరుకోవడం తగ్గిందన్నారు. అయితే అవుట్ ఫ్లో కృష్ణ డెల్టాకు వరద నీరు మాత్రం 11.43 లక్షలు కొనసాగుతూ ఏమాత్రం గత 2 ,3 గంటలుగా పెద్దగా పెరగడం లేదన్నారు. అయినప్పటికీ దిగువ ప్రాంతాలకు వరద నీరు తగ్గుముఖం పట్టేంతవరకు అధికారులు ఎవరూ కూడా విశ్రమించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా జలవనరుల శాఖ డ్రైనేజీ శాఖ అధికారులు వాగులు వంకల వద్ద రాకపోకలు సాగకుండా గట్టిగా నియంత్రణ చర్యలు కొనసాగించాలన్నారు. కాలువలపై నిరంతర నిఘా ఉంచి గండ్లు పడకుండా పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చోట పడవలు పంపేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల పడవలను వినియోగించి లోతట్టు ప్రాంత ప్రజలను రక్షించడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వెంటనే కంట్రోల్ విభాగానికి ఫోన్ చేసిన పక్షంలో ఆదుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ జి శ్రీదేవి, జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ శివప్రసాద్, డిఇఓ తాహెరా సుల్తానా, డీఎస్ఓ పార్వతి, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఏపీఎంఐపి పిడి జి విజయలక్ష్మి,సర్వే భూ రికార్డుల ఏడి మనీషా త్రిపాఠి, డి టి డబ్ల్యు ఓ ప్రకాష్ రావు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నీట మునిగిన పంట పొలాలు

### పరిశీలించిన కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ





**మచిలీపట్నం సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** గత మూడు రోజులుగా కురుస్తున్న అత్యంత భారీ వర్షాలకు కృష్ణా జిల్లా వ్యాప్తంగా పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం మండలం సీతారాంపురం, సుల్తానగరం, ఎస్.ఎన్. గొల్లపాలెం, అరిసేపల్లి, తదితర గ్రామాల్లో డ్రైనేజీ డి. ఈ., ఎ. ఈ. లతో కలిసి నీట మునిగిన వరి, వేరుశనగ పంట పొలాలను పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకుని వారికి కూటమి ప్రభుత్వం అండదండలు అందిస్తుందని అన్నారు. జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లి జరిగిన నష్టాన్ని పుడ్చే ప్రయత్నం చేస్తామన్నారు. గత ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని దాని పర్యవసరమే నేటి పొలాలు మునకకు కారణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వెంటనే కాలువల్లో గుర్రపు డెక్క తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాగిత వెంకటేశ్వరరావు,తలారి సోమశేఖర్,వీరంకి మునేశ్వరరావు, సురేష్,చిట్టిబొమ్మ వనరాజు, వేముల శివాజీ,పినిశెట్టి నిరంజన్, రాంబాబు,దాస్,రాయన శివ, నాగరాజు, మణి తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువులు అందజేత

### నూజివీడులో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, 2000 మొక్కలు పంపిణీ చేసిన బర్మా ఫణి బాబు..



**నూజివీడు, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) ;** నూజివీడు పట్టణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. నూజివీడులో మొదటిసారి భారీ వర్షాలకు చెరువులు పొంగి 100కు పైగా కుటుంబాలు వరద ప్రభావం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవడంతో నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు ఆ కుటుంబాలను పరామర్శించి వారికి నిత్యవసర వస్తువులు అందజేశారు.. అలాగే ఆ కుటుంబాలకు జనసేన పార్టీ తరపున అండగా ఉంటామని వరణ ప్రభావిత కుటుంబాలకు న్యాయం జరిగేలా మంత్రి కొలుసు పార్ధసారధి తో మాట్లాడి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చేస్తానని తెలిపారు.. అనంతరం నూజివీడు పట్టణంలో 2000 పైగా మొక్కలను పంపిణీ చేసి స్వయంగా విజయవాడ రోడ్లో మొక్కలను నాటడం జరిగింది.. అలాగే నూజివీడు పట్టణంలోని కృష్ణ విలాస్ ఫంక్షన్ హాల్ లో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మెగా సీనియర్ అభిమానులు కస్తూరి రాము, జగన్ జనసేన పార్టీ నాయకులు తోట వెంకట్రావు, బొబ్బిలి శ్రీకాంత్, పాశం నాగబాబు, సూరిశెట్టి శివ ,గోంగాడ ఉమా, అనంతనేని శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీకాంత్, జక్కుల లక్ష్మి, ఇమ్రాన్ , రాజు తదితరులు పాల్గొన్నారు..



# ముంపు ప్రాంతాలలో వైద్య సేవలు

### 5 పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు



**నూజివీడు, సెప్టెంబర్, 2 (ఆంధ్రపత్రిక) ;** ఏలూరు జిల్లాలో భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాలలోని పునరావాస కేంద్రాలలో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ఠ చెప్పారు. నూజివీడులోని జిల్లా పరిషత్ బాలికలు, ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలురు హై స్కూల్స్.ఎంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెదపాడు మండలం అప్పనవీడు, గోగుంట లలోని పునరావాస కేంద్రాలలో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 8 మంది వైద్యాధికారులు, 45 మంది వైద్య సిబ్బంది ఇప్పటి వరకు 390 మంది ప్రజలకు వైద్య సేవలందించారన్నారు.

# ఆపద సమయంలో ఆపద్బాంధవులు

### ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బంది సేవలు అభినందనీయం..





**నూజివీడు, సెప్టెంబర్, 2 (ఆంధ్రపత్రిక) ;** ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ నష్టాలను నివారించడంలో విపత్తు నివారణా దళం సేవలు ఎనలేనివి. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఎన్నో గ్రామాలు నీటమునిగాయి. నూజివీడు నియోజకవర్గంలోని నూజివీడు, రూరల్, అగిరిపల్లి మండలాల్లో కొన్ని ప్రాంతాలలో వర్షపు నీరు ప్రమాదకర పరిస్థితికి చేరుకోవడంతో, భారీ వర్ష ప్రభావాన్ని ఊహించిన జిల్లా యంత్రాంగం ఎస్డీఆర్ ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయడంతో ప్రాణ నష్టాలు కలగకుండా కాపాడుకోగలిగాం. నూజివీడు నియోజకవర్గంలో భారీ వర్షపు నీటిలో చిక్కుకున్న దాదాపు 100 మంది ప్రజలను ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బంది బోట్లలో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యతను ఇచ్చి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బంది సేవలు అభినందనీయని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ పేర్కొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**మచిలీపట్నం సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) ;** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షా ల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు ఆదేశాల మేర కు కృష్ణాజిల్లాలో పోలీస్ కం ట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయ డం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా పోలీసు వారి సహాయం పొందాలనుకుంటే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9491063910 కు లేదా 08672 252090 నంబర్ కు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవలసిందిగా కోరారు. ఈ పోలీస్ కంట్రోల్ రూమ్ 24/7 గంటలు ప్రజలకు అందుబాటులో పనిచేస్తుంటుందని, పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా మా నిటర్ చేస్తూ లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని, నదీ పరివాహక ప్రాంతాల్లో, లోతట్టు ప్రాం తాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా విపత్కర పరిస్థితులు ఏర్పడినట్లయితే వెంటనే కృష్ణాజిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేసి సహాయక చర్యలు పొందాలని తెలిపారు.



# ముంపు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు

**లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు సురక్షితమైన కేంద్రాలకు తరలి వెళ్ళాలి ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా విపత్కర సమయం ఎదురైతే వెంటనే కృష్ణా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9491063910కు ఫోన్ చేసి పోలీస్ వారి సహాయం పొందవచ్చు - ఎస్పీ**



**పెనమలూరు సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) ;** జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు సోమవారం యలమలకుదురు ముంపు ప్రాంతమును పరిశీలించి సదరు గ్రామస్తులతో మమేకమై సహాయక చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ఎగువ నుండి వస్తున్న వరదల కారణంగా ప్రకాశం బ్యారేజ్ గేటులు తెరవడం వలన దిగువనున్న కృష్ణానది పరివాహక ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు అందరూ సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరారు. ముంపు తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న ప్రాంతాలలో రెస్క్యూ టీమ్స్ సిద్ధంగా ఉంచామని, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా దీటుగా ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉందని, ప్రజలు ధైర్యంగా ఉండాలని, అదేవిధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం రెవెన్యూ శాఖ సహకారంతో పునరావాస కేంద్రాల వద్ద ప్రజలకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, వరద ఉధృతి తగ్గేవరకు అనవసర ప్రయాణాలు చేయవద్దని, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటి వెళ్లే ప్రయత్నం కూడా ఎవరు చేయవద్దని కోరారు. ఏమైనా విపత్కర పరిస్థితులు ఏర్పడినట్లయితే వెంటనే కృష్ణా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 9491063910 కు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవలసిందిగా తెలియజేశారు.

# వాయు వేగంతో కలెక్టర్ డీకే బాలాజీ సేవలు

సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా
దూసుకుపోతున్న జిల్లా కలెక్టర్
విధి నిర్వహణలో అద్భుత పని తీరు
కనబరుస్తున్న కృష్ణా జిల్లా కలెక్టర్
పల్లె ప్రాంతాల్లో సైతం విస్తృత సేవలు
ఇది కదా సేవంటే.!





**మచిలీపట్నం సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) ;** విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ చూపుతూ, పారదర్శకంగా పరిపాలన అందిస్తూ, జన రంజక సేవలు అందిస్తున్న కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాష్ట్రంలోనే మొదటి వరుసలో ఉన్నారు అనడంలో ఏమాత్రం సందేహం లేదు. వీరి సేవలు అనన్య సామాన్యం, అభినందనీయం. సింప్లిసిటీ ఈయన నైజం. ముక్కు సూటిగా వ్యవహరిస్తూ చక్కటి పరిపాలనా అనుభవంతో, జిల్లాలో పాలనని గాడిలో పెట్టడానికి కృషి చేసే నిత్య కృషీవలుడు. కపటమెరుగని మనస్సు. అందుకే అంతటి యశస్సు.జిల్లాలో ఉన్న సమస్యలను సమన్వయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చి మెప్పు పొందిన కలెక్టర్ బాలాజీ సదా అభినందనీయులు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో పల్లె ప్రజల జీవనంపై సంపూర్ణ అవగాహన కలిగిన కలెక్టర్ బాలాజీ అత్యంత పారదర్శకంగా సేవలందిస్తున్నారు. ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ఆదేశాలు జారీ చేస్తూ తనదైన ముద్ర లో పరిపాలనను పరుగులు పెట్టిస్తున్నారు కలెక్టర్ డీకే బాలాజీ. శనివారం అర్ధరాత్రి నుండి క్షణం తీరిక లేకుండా వరద ప్రమాదాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి ముందస్తు చర్యల్లో నిమగ్నమయ్యారు. అందుకే జిల్లాలో ప్రాణ నష్టం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. తమ సహచర అధికారులను, సిబ్బందిని, అప్రమత్తం చేశారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా వరద బాధితులను ఆదుకోవటమే లక్ష్యంగా పని చేశారు. అందుకే రెండు రోజుల నుండి నిద్రను సైతం త్యాగం చేసి భళా అనిపించుకుంటున్నారు. నగరం నుండి 46 మర పడవలను విజయవాడకు పంపించారు. ఆదివారం రాత్రి జిల్లా కలెక్టర్ మచిలీపట్నం మండలంలోని మంగినపూడి సముద్ర తీరం వద్ద గల తాళ్లపాలెం గ్రామం వైఎస్ఆర్ కాలనీకి చేరుకుని అక్కడ మత్స్యకారులతో భేటీ అయ్యారు. అక్కడ సమస్యలను ప్రజలని అడిగి తెలుసుకున్నారు. విజయవాడ జలదిగ్బంధనంలో చిక్కుకుందని తెలుసుకున్న కలెక్టర్ చలించిపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అక్కడికి వీలైనన్ని మర పడవలను పంపించి ప్రజలను ఆదుకోవాలని కోరారు. తక్షణం స్పందించిన కలెక్టర్ ఆ మేరకు పడవలు పంపించే ఏర్పాట్లు చేశారు.పడవలు ఏమైనా దెబ్బ తింటే జీవనాధారం కోల్పోతామని గ్రామపెద్ద శ్రీధర్ చెప్పడంతో, దెబ్బతిన్న పడవల స్థానంలో కొత్త పడవలు ఇప్పిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ కోరిక మేరకు 89 మర పడవలను మత్స్యకారులు పంపించడం జరిగింది.మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో కలెక్టర్ ముందడుగులు వేస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్నారు. పడవలను తరలించటానికి ట్రక్కులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించగా, ప్రస్తుతం 13 ట్రక్కులు సిద్ధంగా ఉన్నాయని, మరో 21 ట్రక్కులు గుడివాడ నుంచి రప్పిస్తామని ఎంవీఐ శ్రీనివాసరావు కలెక్టర్ కు వివరించారు. ఆ ప్రకారం అందుబాటులో ఉన్న 3 క్రేన్లు తెప్పించి మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్ వద్ద సముద్రతీరంలోని 12 మర పడవలను రప్పించి ట్రక్కులలో ఉంచే ఏర్పాట్లు చేశారు. తదనంతరం మరో 3 క్రేన్లు కూడా తెప్పించి అన్ని క్రేన్ల ద్వారా మరో 20 మర పడవలను విజయవాడకు పంపించారు. అంతకుముందు క్యాంపు బెల్ పేట, గిలకలదిండి నుంచి 14 మర పడవలను పంపించారు. జిల్లాలోని ఉయ్యూరుకు 12, గన్నవరంకు 3, పెనమలూరుకు 2, తొట్లవల్లూరుకు 8 కలిపి మొత్తం 25 పడవలను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించి ఆయా ప్రాంతాలకు పంపించడం జరిగింది. సహాయక చర్యలు అవసరమైన ప్రాంతాలను గుర్తించి ముంపు ప్రాంత ప్రజలను తరలించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయడం జరిగింది. తక్షణం స్పందించిన కలెక్టర్ బాలాజీకి ప్రజానీరాజనాలు అందుతున్నాయి. అలాగే నగరంలోని పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ తనదైన శైలిలో పరిపాలనను అందిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్నారు.నగర ప్రజలే కాదు, పల్లె ప్రాంత ప్రజలు సైతం కలెక్టర్ బాలాజీ సేవల్ని కొనియాడుతున్నారు. ఇలాంటి అధికారుల సేవల వల్ల రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు.

## మొక్కలను కాపాడుకోకపోతే మనుగుడ లేదు





**కలిదిండి, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) ;** మొక్కలను కాపాడుకోకపోతే మనుగుడ లేదు అని కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ సాన వెంకట రామారావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినశుభాకాంక్షలుపురస్కరించుకొని జనసేన పార్టీ నాయకులు కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రాంగణంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సానా వెంకట రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పాండురంగారావు, జనసేన పార్టీ నాయకులు నల్లగోపుల చలపతి, కాళ్ళ పాలెం బుజ్జి, చిట్టూరి రవీంద్ర, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సరికొత్త స్లావియా మాంటే కార్లోని లాంచ్ చేసిన స్కోడా ఆటో ఇండియా



**విశాఖపట్నం సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** ప్రముఖ అంతర్జాతీయ కార్ల తయారీ సంస్థ స్కోడా ఆటో ఇండియా భారతదేశంలో సరికొత్త స్లావియా మాంటే కార్లో ఎడిషన్‌ను విడుదల చేసింది. స్పోర్ట్ థీమ్‌ను మరింత ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నాల్లో భాగంగా కుషాక్ మరియు స్లావియా లైనప్‌లో సరికొత్త స్పోర్ట్‌లైన్ శ్రేణిని కూడా పరిచయం చేసింది. ఈ కార్ల కోసం అద్భుతమైన ఆఫర్స్ ని ప్రకటించింది. అన్నింటికి మించి భారతీయ వినియోగదారుల కోసం మరిన్ని ఆప్షన్స్ ని పెంచింది. ఈ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెటర్ జనేబా మాట్లాడుతూ, "మాంటే కార్లో బ్యాడ్జ్ వినియోగదారులతో బలమైన అనుబంధాన్ని కలిగి ఉంది. ఇది క్రీడా స్ఫూర్తిని మరియు విజయాన్ని ప్రతిబింబిస్తుంది. మేము ఇవాళ స్లావియా మాంటే కార్లోను ప్రారంభించినందుకు సంతోషంగా ఉంది. ఇది భారతదేశంలో స్కోడా బ్రాండ్‌ను మరింతగా అభివృద్ధి చేయాలనే మా వ్యూహంలో భాగం. యూరప్ వెలుపల మాకు అతిపెద్ద మార్కెట్‌లలో భారత్ ఒకటి. ఈ ప్రత్యేకమైన కారు, సూక్ష్మమైన మరియు స్పోర్టీ సౌందర్యం కోసం చూస్తున్న వినియోగదారులకు అద్భుతమైన ఆప్షన్. ఇది ర్యాలీ మాంటే కార్లోలో 112 సంవత్సరాలు, 129 సంవత్సరాల సుసంపన్నమైన వారసత్వాన్ని కలిగి ఉంది. అలాగే భారతదేశంలో 24 ఏళ్ల వారసత్వాన్ని కలిగి ఉంది. ఈ సందర్భంగా మేము రెండు కొత్త ట్రిమ్‌లను కూడా పరిచయం చేస్తున్నాం. అవే స్లావియా స్పోర్ట్ లైన్ మరియు కుషాక్ స్పోర్ట్ లైన్. ఈ రెండు కార్ల ద్వారా కస్టమర్‌లకు ఎక్కువ ఎంపిక మరియు విలువను అందిస్తోంది. మాంటే కార్లో యొక్క స్పోర్టీ సౌందర్యాన్ని మరింత అందుబాటులో ఉండే ధర వద్ద కోరుకునే కస్టమర్‌లకు స్పోర్ట్‌లైన్ సరైనది. కొత్త మోంటే కార్లో మరియు స్పోర్ట్‌లైన్ ఆఫర్‌లతో కలిసి, భారతదేశంలో స్కోడా కుటుంబాన్ని గణనీయంగా పెంచడానికి మేము ఎదురుచూస్తున్నాము.

**వార్షికోత్సవ ఆఫర్**

ర్యాలీ మాంటే కార్లోలో కంపెనీ అరంగేట్రం చేసినప్పటి నుండి ఈ సరికొత్త శ్రేణిని ప్రారంభించింది. ఈ సందర్భంగా 112వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. స్కోడా ఆటో ఇండియా స్పోర్ట్-ప్రేరేపిత మాంటే కార్లో మరియు కుషాక్ మరియు స్లావియా యొక్క స్పోర్ట్‌లైన్ శ్రేణిని కొనుగోలు చేసే వినియోగదారులకు ప్రయోజనాలను అందించింది. ఈ నాలుగు కార్లలో దేనినైనా బుక్ చేసుకున్న మొదటి 5,000 మంది కస్టమర్‌లు రూ.30,000 విలువైన ప్రయోజనాలను అందుకుంటారు. ఈ ఆఫర్ తక్షణమే అమలులోకి వస్తుంది అన్నారు.

## డీజీపీలకు నోటీసులు జారీ

**మచిలీపట్నం సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) ;** కృష్ణాజిల్లాలోని ఇంజినీరింగ్ కళాశాల బాలికల హాస్టల్, బెంగళూరులోని ఓ కేఫ్ వాష్‌రూమ్స్‌లో రహస్య కెమెరాలు పెట్టినట్లు వచ్చిన వార్తలను సుమోటోగా విచారణకు స్వీకరించిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ మహిళల భద్రత గౌరవంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీబీ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలకు నోటీసులు జారీ రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశం ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లాలోని ఓ ఇంజినీరింగ్ కళాశాల బాలికల హాస్టల్ వాష్‌రూమ్‌లో రహస్య కెమెరాలు పెట్టి 300కి పైగా ఫోటోలు, వీడియోలు తీశారంటూ మీడియాలో వచ్చిన వార్తలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) సుమోటోగా విచారణ చేపట్టింది. హాస్టల్‌లోని విద్యార్థినులు కెమెరాను కనిపెట్టి ఆందోళనకు దిగడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. బాలుర హాస్టల్‌లోని కొంతమంది విద్యార్థులు ఈ వీడియోలను కొనుగోలు చేసినట్లు, వారిలో ఒక విద్యార్థిని పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ నెల ప్రారంభంలో, బెంగళూరులోని ఓ ప్రముఖ కేఫ్ వాష్‌రూమ్‌లోనూ రహస్య కెమెరా బయటపడింది.మీడియాలో వచ్చిన కథనాలు నిజమైతే, మానవ హక్కుల ఉల్లంఘన జరిగినట్లేనని జాతీయ కమిషన్ గుర్తించింది. సంబంధిత అధికార్లు మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించలేకపోతున్నారని, ఇది ఆందోళన కలిగించే అంశమని ఇలాంటి సంఘటనలు నిరూపిస్తున్నాయి.పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ స్టేటస్‌తో సహా ఈ అంశాలపై సవివరంగా ఒక నివేదిక సమర్పించాలని ఆదేశిస్తూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, డీజీపీలకు కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు అధికార్లు తీసుకున్న/ప్రతిపాదించిన చర్యలను కూడా నివేదికలో పేర్కొనాలి. రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ నిర్దేశించింది.

## ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

### గోగులమూడి రాజు



**కంకిపాడు, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్రంలో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతీ గ్రామంలో ప్రజలు అంటూవ్యాధులకు గురై డెంగ్యూ మలేరియా కోకొల్లలుగా వ్యాప్తి చెందుతుందని కావున అధికారులు చొరవ చూపి గ్రామ ప్రాంతంలో ఉన్న ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రతి పల్లెల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం వారు కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్షాల కారణంగా వచ్చే వ్యాధులను హాస్పిటల్కి వెళ్లి కొత్త రోగాలు తెచ్చుకునే పరిస్థితులు ఉన్నాయని ప్రతి గ్రామంలో డ్రైనేజీ సైడు కాలువలు శుభ్రం చేయాలని, సురక్షితమైన నీరు అందక కలుషిత నీరుతో వ్యాధుల బారిన పడుతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రోగాలను అరికట్టే దిశగా మెడికల్ క్యాంపులు ప్రతి పల్లెల్లో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజు కోరారు.

పటమట లంక కొమ్మా సీతారామయ్య స్కూల్లో వరద బాధితులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గారు, కార్పొరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ



## భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ ఎంజి విండ్సర్




**విజయవాడ, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** శ్రేణిలోనే అతి పెద్ద 5.6 అంగుళాల 'గ్రాండ్ వ్యూ టచ్ డిస్ ప్లే' ని సమీకృతం చేస్తున్న భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ ఎంజి విండ్సర్ విజయవాడ, సెప్టెంబర్, 02: తమ రాబోతున్న వాహనం, ఎంజి విండ్సర్– భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ కోసం కొత్త టీజర్ ను విడుదల చేసిన జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా. వీడియో వాహనం యొక్క ప్రభావితపరిచే 15.6 అంగుళాల 'గ్రాండ్ వ్యూ టచ్ డిస్ ప్లే' ని ప్రదర్శించింది, ఇది శ్రేణిలోనే కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది.విస్తారమైన స్క్రీన్ సైజ్ కారులో ఉన్న వారు శ్రమ లేకుండా ప్రయాణించడానికి, వినోదాన్ని నియంత్రించడానికి, మరియు వాహనం సెట్టింగ్స్ ను సులభంగా సర్దుబాటు చేయడానికి అనుమతి ఇస్తుంది. వాహం కదలకండా ఒక చోట ఆగినప్పుడు వాహనాన్ని వినోదం, గేమింగ్ మరియు నేర్చుకోవడానికి వేదికగా వాహనాన్ని మార్చే ఇన్-కార్ అనుభవాన్ని పునర్నిర్వచించడానికి ఎంజి విండ్సర్ లోని 5.6-అంగుళాల టచ్ స్క్రీన్ రూపొందించబడింది.15.6 అంగుళాల 'గ్రాండ్ వ్యూ టచ్ డిస్ ప్లే' కేబిన్ పూర్తి అందాన్ని మెరుగుపరుస్తూనే విలాసాన్ని చేర్చింది. ప్రతి ప్రయాణాన్ని మరింత ఆనందకరంగా చేసింది. ఇది విండ్సర్ యొక్క ఆధునిక డిజైన్ ను పరిపూర్ణంగా పూరకం చేసింది, భారతదేశపు వినియోగదారులకు ప్రీమియమ్ నెస్, స్టైల్ మరియు సౌకర్యాల యొక్క ఆదర్శవంతమైన మిశ్రమాన్ని అందిస్తోంది.సరికొత్త విండ్సర్ నిర్మాణపరమైన అద్భుతంగా నిలిచిన మరియు రాచరికపు వారసత్వానికి చిహ్నంగా నిలిచిన యుకేలోని దిగ్గజపు విండ్సర్ కోట ప్రేరేపణ పొందింది. దిగ్గజపు కోట ప్రదర్శించిన విధంగానే ద ఎంజి విండ్సర్ కూడా శ్రేష్టతకు సూక్ష్మమైన కళాపనితనం మరియు నిబద్ధతలను ప్రదర్శించింది. ప్రపంచంలోనే ఎక్కువమంది నివసించే కోట వలే, ఎంజి విండ్సర్ కూడా వివరాలకు, శ్రద్ధ మరియు ఖచ్చితత్వంతో రూపొం దించబడింది, విండ్సర్ కోట ప్రతీకగా నిలిచిన అదే స్థాయి ప్రత్యేకత మరియు విలాసాన్ని ప్రతిబింబిస్తోంది.

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్‌లో" జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది

- ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తన శాఖల్లో మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసి గోల్డ్ లోన్ శాఖలుగా మార్చడానికి పెట్టుబడి పెడుతుంది.
- సరసమైన వడ్డీ రేట్లలో రుణాలు అందించబడతాయి

**గుంటూరు, సెప్టెంబర్ 2, (ఆంధ్రపత్రిక) :** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాబోయే పండుగ సీజన్‌కు ముందు కస్టమర్లకు సులభంగా మరియు సౌకర్యవంతంగా నిధులను అందజేసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లో 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది.శ్రీరామ్ ఫైనాన్స్, ఈ కార్యక్రమానికి మద్దతుగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తన శాఖల్లో మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసి గోల్డ్ లోన్ శాఖలుగా మార్చడానికి పెట్టుబడి పెడుతుంది. ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్‌లోని 304 శాఖల్లో 184 శాఖలు గోల్డ్ లోన్‌లను అందిస్తున్నాయి. 25 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం 22,198.21 కోట్లు అందులో 1,273.26 కోట్లు గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో నుండి వచ్చాయి.ఈ కొత్త ప్రచారాన్ని ఉద్దేశించి, శ్రీమతి ఎలిజబెత్ వెంకటరామన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ – మార్కెటింగ్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇలా వ్యాఖ్యానించారు, "కస్టమర్‌లతో మా పరస్పర చర్యల ద్వారా, కస్టమర్‌లు తమ విభిన్న ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్‌లను సాధారణ క్రెడిట్ రూపంలో ఉపయోగించడాన్ని మేము గమనించాము, అవసరాన్ని బట్టి బంగారాన్ని తాకట్టు పెట్టడం మరియు రీడీమ్ చేయడం వంటివి జరుగుతున్నాయి. ఈ ఫీచర్ చాలా కీలకమైనది, ముఖ్యంగా హాలిడే సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఇది చాలా సహాయకారిగా ఉంటుంది."గోల్డ్ లోన్‌ల కోసం దరఖాస్తు చేసుకునే కస్టమర్‌లు 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్' కార్యక్రమం కింద ఏడు (07) రోజుల కనీస కాలవ్యవధితో, లోన్ కాల వ్యవధికి మాత్రమే వడ్డీని చెల్లించే సామర్థ్యం నుండి ప్రయోజనం పొందుతారు. ఈ గోల్డ్ లోన్‌లు సరసమైన వడ్డీ రేట్లతో గరిష్టంగా 12 నెలల కాలవ్యవధిని అందిస్తాయి.శ్రీరామ్ ఫైనాన్స్, 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్' కార్యక్రమాన్నిప్రోత్సహించడంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ మరియు మహారాష్ట్ర అంతటా డిజిటల్ ఛానెల్‌లు మరియు సినిమా హాళ్లను కవర్ చేస్తూ సమగ్ర బహుభాషా ప్రకటనల ప్రచారాన్ని ప్రారంభించింది.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె



**విజయవాడ, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** విస్తృతంగా ప్రవహిస్తున్న వర నీటి ప్రవాహం వల్ల కృష్ణలంక 21, 22 డివిజన్లలో ముంపు గురైన ప్రాంతాల్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్థానిక తెదేపా, జనసేన నాయకులతో కలిసి సోమవారం ఉదయం పర్యటించి బాధితులను పరామర్శించారు. కృష్ణలంక, రణదీవ్ నగర్ కట్ట, మెట్ల బజార్, శివాలయం గుడి మెట్లు, దోభీఖానా, స్మశానం రోడ్డులతో పాలు పలు ప్రాంతాల్లో గద్దె రామమోహన్ పర్యటించారు. వరద తీవ్రత గురించి, ప్రజలకు అందించాల్సిన సౌకర్యాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గొరిపర్తి నామేశ్వరరావు, వేములపల్లి రంగారావు, పలిశెట్టి అన్నారావు, మోహన ప్రసాద్, కేశనం భావన్నారాయణ, పలిశెట్టి అజయ్, మోకా దేవా, ఆర్. సంతోష్, రాజమహంతి రమాదేవి తదితరులు ఉన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటన



**రామలింగేశ్వర నగర్, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** రామలింగేశ్వర నగర్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి వరద బాదితులకు సేవలందిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్న గద్దె క్రాంతి కుమార్ వరద ప్రభావిత ప్రాంతాల్లో తన టీమ్ తో పర్యటించి వరద బాధితులకు ఆహార పొట్లాలను పంపిణి చేసారు. నడుము లోతు నీటిలో కుడా క్రాంతి కుమార్ నేతృత్వంలో యువకులు వరద బాధితులకు తమ సేవలను అందించారు.ఈ సందర్భంగా గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వరద బాధితులు సహాయం అందించేందుకు ముందుకు రావాలన్నారు. అర్ధరాత్రి సైతం ప్రజల కోసం పరితపిస్తున్న నారా చంద్రబాబు నాయుడు ను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ శ్రేణులు మరింత ఎక్కువగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. యువత ప్రభావం ఎక్కడైనా ఎక్కువగా ఉంటుందని అటువంటి యువత ఇటువంటి సందర్భాల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వరద బాధితులకు సేవలు అందించాలన్నారు.

## భారీ వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### కృష్ణా జిల్లా రైతు సంఘం నాయకులు



**బంటుమిల్లి02 (ఆంధ్రపత్రిక) ;** వాయుగుండం ప్రభావానికి బంటుమిల్లి మండలం, మలపరాజ గూడెం గ్రామంలో వందలాది ఎకరాలు వరిపలాలు పూర్తిగా నీటిలో మునిగి ఉన్నాయి ,పంట పూర్తిగా దెబ్బ తినే పరిస్తితి చాలా ఎక్కువగా కనబడుతుంది . ప్రభుత్వం ఎన్యుమరేషన్ జరిపి నష్టపోయిన రైతులకు, ఈ క్రాప్ తో నిమిత్తం లేకుండా ,ఒక ఎకరాకి 20,000 రూపాయలు ఇచ్చి రైతులు ,కౌలు రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులకు ,కౌలు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూసనపూడి పరంధామయ్య, రామారావు ,రామకృష్ణ, పుప్పాల నాగేశ్వరరావు, సోమేశ్వరరావు, అల్లాడి వెంకటేశ్వరరావు ,సురేంద్ర, ఉమ్మిడిశెట్టి వెంకటేశ్వరరావు, దూసనపూడి అవుతారం, పుప్పాల రామాంజినేయులు అల్లాడి సురేంద్ర ,పుప్పాల సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొలుసు పార్ధసారధి, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

# సమన్వయంతో భారీ వర్షాలకు నష్టాలను నివారించాలి

**నూజివీడు సెప్టెంబర్, 2 (ఆంధ్రపత్రిక) ;** మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమన్వయంతో తీసుకున్న ముందుజాగ్రత్త చర్యలతో జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా నివారించగలిగాం. వర్షాలు ప్రారంభమై, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి భారీ వర్షాల కారణంగా నష్టం వాటిల్లకుండా తీసుకోవలసిన చర్యలపై ముందుగానే దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి కొలుసు పార్థసారథి తో, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి లతో జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు టెలిఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఎట్టిపరిస్థితులలోనూ ఎటువంటి ప్రాణ,





ఆస్థి నష్టాలు కలగుండా పటిష్టమైన కార్యాచరణ ప్రణాలికను ముందుగానే సిద్ధం చేసుకుని అమలు చేయాలన్న ముఖ్యమంత్రి సూచనలతో మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు నియోజకవర్గంలో ముంపునకు గురయ్యే ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి అర్ధరాత్రి రెండు గంటల వరకు కూడా ప్రజలను పునరావాస కేంద్రాలకు దగ్గరుండి తరలించారు. అదే విధంగా జిల్లాలోని ఎమ్మెల్యే లు వారి పరిధిలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి జిల్లాలోని భారీ వర్షాల కారణంగా ముంపునకు గురయ్యే సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించి అక్కడి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ వరద నీటితో పొంగుతున్న కాజ్ వే ల వద్ద ఎటువంయి ప్రమాదాలు జరగకుండా పోలీస్ సిబ్బందితో రక్షణ చర్యలు తీసుకుని నిరంతరం పర్యవేక్షించారు. నూజివీడు నియోజకవర్గంలోని పెద్ద చెరువుకు గండి పడడంతో నూజివీడు పట్టణం, నూజివీడు, అగిరిపల్లి మండలాల్లోని పలు గ్రామాలు జలమయమయ్యాయి. మంత్రి పార్థసారథి జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందు జాగ్రత్త చర్యగా సిద్ధం చేయడంతో, ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ముంపు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి వీలు కలిగింది. చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేస్తే ఎంతటి వైపరీత్యాలనైనా ధీటుగా ఎదుర్కోగలమని మంత్రి పార్ధసారథి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విల నేతృత్వంలో జిల్లా అధికారులు నిరూపించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో"జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్'

# అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది

**ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తన శాఖల్లో మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసి గోల్డ్ లోన్ శాఖలుగా మార్చడానికి పెట్టుబడి పెడుతుంది. సరసమైన వడ్డీ రేట్లలో రుణాలు అందించబడతాయి**

**విజయవాడ, సెప్టెంబర్ 2, (ఆంధ్రపత్రిక) :** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాబోయే పండుగ సీజన్‌కు ముందు కస్టమర్లకు సులభంగా మరియు సౌకర్యవంతంగా నిధులను అందజేసే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్‌లో 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హి బయాజ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది.శ్రీరామ్ ఫైనాన్స్, ఈ కార్యక్రమానికి మద్దతుగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తన శాఖల్లో మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసి గోల్డ్ లోన్ శాఖలుగా మార్చడానికి పెట్టుబడి పెడుతుంది. ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్‌లోని 304 శాఖల్లో 184 శాఖలు గోల్డ్ లోన్‌లను అందిస్తున్నాయి. 25 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం 22,198.21 కోట్లు అందులో 1,273.26 కోట్లు గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో నుండి వచ్చాయి.ఈ కొత్త ప్రచారాన్ని ఉద్దేశించి, శ్రీమతి ఎలిజబెత్ వెంకటరామన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ – మార్కెటింగ్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇలా వ్యాఖ్యానించారు, "కస్టమర్‌లతో మా పరస్పర చర్యల ద్వారా, కస్టమర్‌లు తమ విభిన్న ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్‌లను సాధారణ క్రెడిట్ రూపంలో ఉపయోగించడాన్ని మేము గమనించాము, అవసరాన్ని బట్టి బంగారాన్ని తాకట్టు పెట్టడం మరియు రీడీమ్ చేయడం వంటివి జరుగుతున్నాయి. ఈ ఫీచర్ చాలా కీలకమైనది, ముఖ్యంగా హాలిడే సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఇది చాలా సహాయకారిగా ఉంటుంది."గోల్డ్ లోన్‌ల కోసం దరఖాస్తు చేసుకునే కస్టమర్‌లు 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హి బయాజ్' కార్యక్రమం కింద ఏడు (07) రోజుల కనీస కాలవ్యవధితో, లోన్ కాల వ్యవధికి మాత్రమే వడ్డీని చెల్లించే సామర్థ్యం నుండి ప్రయోజనం పొందుతారు. ఈ గోల్డ్ లోన్‌లు సరసమైన వడ్డీ రేట్లతో గరిష్టంగా 12 నెలల కాలవ్యవధిని అందిస్తాయి.శ్రీరామ్ ఫైనాన్స్, 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హి బయాజ్' కార్యక్రమాన్నిప్రోత్సహించడంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ మరియు మహారాష్ట్ర అంతటా, డిజిటల్ ఛానెల్‌లు మరియు సినిమా హాళ్లను కవర్ చేస్తూ సమగ్ర బహుభాషా ప్రకటనల ప్రచారాన్ని ప్రారంభించింది.

# వరద బాధితులకు దివీస్ సంస్థ ఆపన్నహస్తం

**– 2 కోట్ల 50 లక్షల ఆహారాన్ని అందించేందుకు ముందుకొచ్చిన దివీ లాబ్స్ యాజమాన్యం**




**విజయవాడ, సెప్టెంబర్ 2, (ఆంధ్రపత్రిక) :** తూఫాన్ కారణంగా గత రెండు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో విజయవాడలో అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు కాలనీలలోకి భారీ ఎత్తున వరద నీరు చేరటంతో వేలాది గృహాలు నీటమునిగిపోయాయి. ఈ పరిస్థితులలో ప్రజలు, పిల్లలు, వృద్దులు భోజన సౌకర్యం లేక అల్లాడిపోతున్నారానే వార్తలు వెలువడుతున్న తరుణంలో దివీస్ యాజమాన్యం తక్షణమే స్పందించి ఆకలితో అలమటించే ప్రజల ఆకలి తీర్చాలనే సంకల్పంతో ముందుకు రావడం జరిగింది. ప్రతి రోజూ 1 లక్ష 70 వేల మందికి పైగా ప్రజలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజన సౌకర్యం కల్పించాలని దివీస్ యాజమాన్యం నిర్ణయం తీసుకోవడం జరిగింది. హారే కృష్ణచారిటబుల్ ఫౌండేషన్, ఏ.పీ అక్షయ పాత్ర అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజన సౌకర్యం అందజేయుటకు పూర్తి ఏర్పాట్లు చేసింది. ఆహారాన్ని 3 పూటలా రానున్న 5 రోజులపాటు అందించేందుకు అయ్యే ఖర్చు సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయలు దివీస్ సంస్థ హరే కృష్ణచారిటబుల్ ఫౌండేషన్‌కు చెల్లింస్తుందని సంస్థ ఎండి. డా. మురళీ కృష్ణ తెలిపారు. అవసరమైతే మరి కొన్నిరోజులు ఆహారాన్ని తయారు చేయించి ముంపు ప్రాంతాలకు పంపిణీచేసేందుకు దివీస్ సంస్థ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఇటువంటి విపత్కర సమయంలో ముందుగ ఆపన్న హస్తాన్ని అందిస్తున్న దివీస్ సంస్థ వారికి హారే కృష్ణచారిటబుల్ ఫౌం దేషన్, ఏ.పీ, అక్షయ పాత్ర అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, మంగళగిరి క్లస్టర్, సంస్థ ప్రతినిధి శ్రీమాన్ వంశధార దాస, జిల్లా కలెక్టర్ జి. సృజన ధన్యవాదలు తెలియజేశారు. ముం పు ప్రాంత వాసులకు అక్షయ పాత్ర అనుబంధ సంస్థ ద్వారా ఆహారాన్ని అందించేందుకు సహకరి స్తున్న దివీస్ యాజమాన్యాన్ని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.

## అర్ధరాత్రి 2 గం.లకు వరద సహాయ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాస్

**నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రవీణ్**





**పెదకూరపాడు సెప్టెంబర్ 2 (ఆంధ్ర సపత్రిక) :** పెదకూరపాడు నియోజకవర్గం వైకుంఠపురం గ్రామాన్ని వరద చుట్టుముట్టి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారనే సమాచారం అందడంతో వాహనాలు వెళ్లే పరిస్థితిలేనప్పటికీ బైక్ పై గ్రామానికి చేరుకొని వరద ముంపు ప్రాంతాలని కలెక్టర్ అరుణ్ బాబు , ఎస్పి శ్రీనివాసరావు తో పరిశీలించి వరద ఉద్ధృతి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించి ప్రజలకు మనోధైర్యాన్ని ఇచ్చి, ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అధికారులు, స్థానిక నాయకులు వరద సహాయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆదేశించిన పెద్దకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .

## అమరావతి మండలంలో ముంపు ప్రాంతాల్లో పర్యటించి సహాయ కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించేలా చర్యలు**
**24 గంటలు నియోజకవర్గంలో అందుబాటులోనే ఉంటా ఎవరు అధైర్య పడొద్దు**
**ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన కంట్రోల్ రూమ్ నెంబర్ కి ఫోన్ చేయండి**





**పెదకూరపాడు సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** కృష్ణానది పరవాళ్ళు తొక్కుతూ అధిక వర్షపాతం వల్ల వరదలతో ఉదృతంగా ప్రవహిస్తూ కృష్ణ నది తీరం వెంబడి ఉన్నటువంటి ముంపు గ్రామాలు అమరావతి గ్రామంలోని పలు కాలనీలు,నరుకుళ్లపాడు, యండ్రాయి గ్రామాలు వరద నీటితో చుట్టుముట్టిన పలు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్.ఎవరు ఆధారపడొద్దు





ఇళ్ల ల్లో నుంచి బయటకు రావద్దు మీ అందరికీ ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు అందించడం జరుగుతుందని వారికి భరోసా ఇచ్చారు నేను పోలీస్ సిబ్బంది ఇతర అధికారులు అందరు కూడా నియోజకవర్గంలోనే ఉన్నారు ఎవరికి ఎటువంటి అపాయము ఆపద కలగకుండా చోటమే మా ఏకైక లక్ష్యం అని చెప్పేసి వారికి హామీ ఇచ్చారు. ఎటువంటి సమస్య తలెత్తకుండా ముంపు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే.క్షేత్ర స్థాయిలో ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించేలా కూటమి నాయకులు,అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశం.భారీ వరద నేపథ్యంలో ప్రజలు బయటకు రాకుండా ఉండాలని సూచన ఆయన సూచించారు.వరద నీటిలో చిక్కుకున్నా వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారు లకు ఆదేశం వరద బాధితులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు.

## పెదకూరపాడు మండలంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మండలంలో పలు సేవా కార్యక్రమాలు**
**పెదకూరపాడు ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న జనసేన నాయకుడు లక్ష్మీకాంత్ తదితరులు**





**పెదకూరపాడు సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పెదకూరపాడు మండలం కాశిపాడు, తమ్మవరం, పాటిబండ్ల, ముస్సాపురం, పొడపాడు, లింగగుంట్ల, పెదకూరపాడు గ్రామాలలో ఘనంగా జరిగాయి. కాల చక్ర రహదారి నుంచి కాశిపాడు గ్రామం కు వెళ్లేదారిలో బస్ స్టాండ్ వద్ద సోలార్ లైట్ ను కాశిపాడు జనసేవ చారిటబుల్ ట్రస్ట్ వారు మండల అధ్యక్షులు మల్లెల వెంకట చలపతి రావు గారికి అందజేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులుగా హాజరైన నియోజకవర్గం నాయకులు సూదా సాంబశివరావు ఈ సోలార్ , లైట్ స్విచ్ ఆన్ చేసి వెలుగులు నింపారు. ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగ పడే ఇలాంటి కార్యక్రమం లు విరివిగా చేయాలనీ పిలుపునిచ్చారు. ఇంత మంచి కార్యక్రమం చేస్తున్న కాశిపాడు జనసేవ చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు.పవన్ కళ్యాణ్ ప్రకృతి ప్రేమికులు అని పర్యావరణ పరిరక్షణ కోసం పరితపిస్తూ మొక్కలు పెంచి సమాజహితం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు ఈ మొక్కలు బ్రతికించడం కోసం అవసరం అయ్యిన నీటిని సరఫరా చేసే ట్యాంక్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని నియోజకవర్గం ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ అకాల వర్షాలు వరదల సమయం లో జనసైనికులు ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు తోడుగా ఉంటూ సహాయ సహకారాలను అందించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని గుర్తు చేస్తూ, దానిని శిరసవహిస్తూ తమ్మవరం గ్రామం లో వరదలకు కొట్టుకోపోయిన రోడ్ మరమ్మత్తులు తక్షణమే జరిపిస్తానని వాగ్దానం చేశారు. స్థానిక స్కూల్ పిల్లలకు మిఠాయిలు మరియు బహుమతులు అందజేశారు ఎన్నో ఉపయోగకర కార్యక్రమాలకు కళ్యాణ్ ఆధ్యులు అని, అలా నిస్వార్ధం గా బ్రతకడం ఎంతో కఠినమైన పని అని, అలా అందరూ ఎంతో కొంత నిస్వార్ధం గా బ్రతకాలని వ్యతిగత స్వార్థం మానుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ శాఖమూరి శ్రీనివాస్ , పెదకూరపాడు మండల అధ్యక్షులు మల్లెల చలపతి రావు ,మండల కార్యదర్శి కందుల లక్ష్మీకాంత్,అచ్చంపేట మండల ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు , క్రోసూరు మండల ఉపాధ్యక్షులు నాగటి కోటేశ్వరరావు , జనసేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మల్లెల రమేష్ , మరియు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## గేదలను తోలుకువస్తూ పెద్దవాగువరద ఉధృతికి కొట్టుకుపోయిన గేదల యజమాని ఆర్ల పున్నయ్య ఆర్ల పున్నయ్య మృతదేహం లభ్యం



**ఎ. కొండూరు ఆగస్టు 2 (ఆంధ్రపత్రిక) ;** ఎ. కొండూరు మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఆర్ల పున్నయ్య (70) జోరు వానలో గేదల వద్దకు వెళ్లి శనివారం గేదలను తోలుకొని ఇంటికి వస్తుండగాపెద్ద వాగు దాటుతుండగా వాగు ఉధృతికి కొట్టుకుపోయాడు శనివారం ఎ. కొండూరుమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి బంధువులు గ్రామస్తులంతా కొట్టుకుపోయిన పరిసరప్రాంతాన్ని గాలించి వెతికినప్పటికీ ఆచూకీ కనిపించలేదు మృతుడు ఆర్ల పున్నయ్య వాడే చేతి కర్ర లభ్యమయింది. ఈ విషయమై మృతుడు ఆర్ల పున్నయ్య కుమారుడు అమృత రావు ఎ. కొండూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా శనివారం ఎ. కొండూరు ఎస్సై చల్లా కృష్ణ సిబ్బంది మృతుడి ఆచూకై పెద్దవాగులో కొట్టుకుపోయినపరిసర ప్రాంతాలన్నీ గాలించినప్పటికీ ఫలితం లేకపోయింది. సోమవారం వెతుకుతున్నప్పుడు పెద్దవాగులో కొట్టుకుపోయిన ఆర్ల పున్నయ్య మృతదేహం లభ్యమయింది. మృతదేహాన్ని శవ పంచనామా నిర్వహించిసోమవారం పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ చల్లా కృష్ణ తెలిపారు.

## ఘనంగా కొణిదల పవన్ కళ్యాణ్

# పుట్టినరోజు వేడుకలు



**కలిదిండి సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు గౌరవ కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మాజీ ఏఎంసీ మార్కెట్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి( నాని ) గ్రామ సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు, కోరుకొల్లు గ్రామ సర్పంచ్ బట్టు లీల కనకదుర్గ మహేష్( జనసేన పార్టీ రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి) మరియు పంచాయతీ మూడో వార్డు మెంబర్ సానుబోయిన విష్ణుమూర్తి, మారగాని కృష్ణ, దాసరి శ్రీనివాసరావు ( బెనర్జీ) కోలా శ్రీకాంత్, కరేటి వెంకటకృష్ణారావు, గోపాలపురం మాజీ సర్పంచ్ వాకాని కోటేశ్వరరావు, జనసేన వీర మహిళ వడ్లని గోగులమ్మ, పేటేటి సత్యనారాయణ, విద్య కమిటీ చైర్మన్ వేములవాడరామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూరెళ్ల ఏడుకొండలు,దేశి రాజేష్, పరస వెంకన్న బాబు, కట్ట నాగబాబు, పరస రాజేష్, దేశి నాగబాబు, సోమన రాముడు, పంచకర్ల భోగేశ్వరరావు, పంచకర్ల ముసలయ్య, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వరాహ పుష్కరిణిని శుభ్ర పరుస్తున్న వేద విద్యార్థులు



**ఆగిరిపల్లి సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి స్థానిక శోభనాద్రి లక్ష్మి నృరసింహ స్వామి వేద శాస్త్ర పాఠశాలలోని వేద విద్యార్థులు వరాహ పుష్క రిణి లోని మెట్ల పై ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తా చెదారములను తొలగించి శుభ్ర పరుస్తు న్నారు. ఈ విషయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంతో ఘనమైనమైన చరిత్ర ఉన్న ఈ పుష్కరిణి ఈరోజు చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తో నిండుకొందని, ఇలా శుభ్రపరచడం వల్ల రాబోయే వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలు నిమజ్జనం చేయుటకు అనుకూలంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆగిరిపల్లి శ్రీ శోభనాచల స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి డి సురేష్ బాబు మాట్లాడుతూ చాలా రోజుల నుండి పుష్కరణి లో నీరు లేకపోవడంతో వెలవెల పోతుందని, ఈ వర్షాభావంతో నీటితో కళకళలాడుతూ ఉందని,పుష్కరిణిని శుభ్రపరచడం చాలా మంచి కార్యక్రమం అని దీనిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పుష్కరిణిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేటట్లు చూడాలని , వరాహ పుష్కరిణి లోకి నీరు రావడానికి తీవ్రంగా శ్రమించిన పంచాయతీ ఈవో ప్రసాద్ కు ధన్యవాదములు తెలిపారు

# అల్లకల్లోలం











ఆంధ్రపత్రిక ఫోటోలు: సిహెచ్.విజయభాస్కర్



కొనసాగుతున్న సహాయక చర్యలు



















# మనమే ప్రజలను కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

పయ్యావుల కేశవ్ అన్నారు. విజయవాడలో సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా రని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తం ఇక్కడే ఉంచి పర్యవేక్షిస్తున్నారన్నారు. ఒక మంత్రికి రెండు డివిజన్లు చొప్పున సమ న్వయ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. విజ యవాడలో పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి లోకేశ్ ఉండి సమన్వయం చేస్తున్నారన్నారు. ఊహించని స్థాయిలో వరద వచ్చింది. గత ఐదేళ్లలో కాలువల్లో పూడికలు తీయకపోవడం, నదిలో కలిసే మార్గాలన్నీ మూసుకు పోయినా నిర్లక్ష్యంగా ఉండటంతో ఈ పరిస్థితి వచ్చింది. వరద ఉధృతి తగ్గించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. బాధితులకు సంబంధించిన ఆహార సరఫరా, సహాయ, పునరావాస కార్యక్రమాలకు షరతులు, నిబంధనలు అడ్డురాకూడదని అధికారులను సీఎం ఆదేశిం చారు. కేంద్ర హోం మంత్రితోనూ ఆయన మాట్లాడారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్‌తో సమ న్వయం చేస్తున్నారు. ప్రభుత్వం తమ బాధ్యతను మించి పనిచేసే లక్ష్యంతో ముందు కెళ్తోంది' అని పయ్యావుల కేశవ్ అన్నారు.

# వాస్తవాలు మాట్లాడాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు వరద నీరు వచ్చిందని చెప్పారు. విజయ వాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద ప్రాంతా ల్లో సమర్థంగా సహాయ చర్యలు అందిస్తున్నట్లు చెప్పారు. సీఎం స్వయంగా వరద ప్రాంతాల్లోనే ఉండి పర్యవేక్షిస్తున్నారన్నా రు."బుడమేరుకు గండ్లు.. గత ప్రభుత్వ పాలనా వైఫల్యం. ఐదేళ్లుగా బుడమేరులో లైనింగ్, ఎక్స్‌టెన్షన్ పనులు చేయలేదు. కన్నయ్య నాయుడుని ప్రకాశం బ్యారేజీ వద్దకు తీసుకెళ్తున్నాం. అక్కడ అడ్డుకున్న పడవలను తీసేందుకు చర్యలు తీసు కుంటాం. సంక్షోభ సమయాల్లో ఎలా పనిచేయాలో చంద్రబాబుకు తెలుసు. వైకాపా నేతల విమర్శలను పట్టించుకోం"అని మంత్రి నిమ్మల తెలిపారు.

# వరద బాధితులను ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ముమ్మరం చేసింది. వరద ముంపుకు గురైన గ్రామాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం డ్రోన్లను ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. డ్రోన్ల ద్వారా ఆహారాన్ని సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది.లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వారికి డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో డ్రోన్‌లను అధికారులు పరిశీలించారు. మరోవైపు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి, మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు వరద సహాయ చర్యలను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి నారా లోకేశ్ తాజా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. వరద అంచనా, బోట్ ఆపరేషన్, ఆహారం, తాగునీరు పంపిణీ, విద్యుత్ సరఫరాపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 109 బోట్ల ద్వారా ఆహారం, తాగునీటి సరఫరాతో పాటు బాధితుల తరలింపు కొనసాగుతోంది. వరద ప్రభావిత ప్రాంతాలైన సింగ్‌నగర్, రామలింగేశ్వర నగర్ తదితర ముంపు ప్రాంతాల నుంచి 15వేలకు పైగా నిరాశ్రయులను తరలించారు. భారీ వరద కారణంగా పనిచేయకుండా నిలిచిపోయిన సెల్ టవర్స్ సిగ్నల్స్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. విజయవాడలోని 49 ప్రాంతాల్లో 1,39,815 ఇళ్లకు నిలిచిపోయిన విద్యుత్ పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సహాయక చర్యలకు సంబంధించి వివిధ ప్రభుత్వ విభాగాధిపతులకు బాధ్యతలు అప్పగించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని లోకేశ్ సమీక్షిస్తున్నారు. డ్రోన్ల సహకారంతో వరద ముంపు ప్రాంతాల్లో సమస్యలను గుర్తిస్తూ ఆదేశాలు ఇస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాలకు వెంకయ్య సాయం

(మొదటిపేజీ తరువాయి)

నరేంద్ర మోదీకి ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితులను వివరించినట్లు తెలిపారు.తెలుగు రాష్ట్రాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలతో ఇప్పటికే మాట్లాడినట్లు ప్రధాని తనతో అన్నారని, సహాయ సహకారాలు అంది స్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు తెలిపారు. ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి చెరో రూ.5లక్షల చొప్పున విరాళాన్ని ప్రకటించారు. తన కుమారుడు, కుమార్తె విడివిడిగా చెరో రూ.2.5లక్షల చొప్పున అందజేశారని ఆయన వెల్లడించారు.

# ఆరు రిలీఫ్ క్యాంపులు సరిపోతాయా?

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం సరైన ప్లాన్ చేసి ఉంటే ఇంత తీవ్ర పరిస్థితులు ఉండేవి కాదని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ తీరుపై ప్రజలకు చంద్ర బాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.కాగా, వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం వైఎస్ జగన్ పర్యటించారు. విజయవాడలోని సింగ్‌నగర్ సహా పలు ప్రాంతాల్లో బాధితులను వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా నడుము లోతు ఉన్న వరద నీటిలో బాధితులను కలుస్తూ.. వారికి భరోసా ఇచ్చారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ..'విజయవాడలో దయనీయ పరిస్థితులు ఉన్నాయి. కనీసం తినడానికి తిండి కూడా లేదు. బాధితులకు సరిపడే బోట్లు ప్రభుత్వం ఇవ్వలేదు. చాలీచాలని విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం దారుణం. బాధితులకు రిలీఫ్ క్యాంప్‌లు కూడా లేవు. ఆరు రిలీఫ్ క్యాంపులు మాత్రమే ఉన్నాయి. లక్షల మంది బాధితులకు ఆరు రిలీఫ్ క్యాంపులు ఎలా సరిపోతాయి?. ఒక్కరికి కూడా ప్రభుత్వం పైసా సాయం చేయలేదు. తాగడానికి నీరు లేదు. తినేందుకు తిండి కూడా లేదు. బాధితులు ఎక్కడికి వెళ్లాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. రిలీఫ్ క్యాంపులు ఎక్కడ ఉన్నాయో కూడా వారికి తెలియదు. బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. వారి ఆవేదన చంద్రబాబు ప్రభుత్వానికి కనిపించడం లేదా?.ప్రభుత్వం స్పందించాల్సిన రీతిలో స్పందించలేదు. గతంలో ఇంతకంటే ఎక్కువగా భారీ వర్షాలు కురిశాయి. కానీ మనుషులు చనిపోయిన పరిస్థితులు ఎప్పుడూ లేవు. వాయుగుండం, వర్షాలు వస్తున్నాయని ఆగస్టు 28వ తేదీనే వాతావరణ శాఖ హెచ్చరించింది. కానీ, హెచ్చరికను కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇవి ప్రభుత్వ తప్పిదం వల్ల వచ్చిన వరదలు. ప్రభుత్వ అజాగ్రత్త వల్లే వరదలు వచ్చాయి. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వ నిర్లక్ష్యంపై చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. బాధితులను ఆదుకుని వారిని సౌకర్యాలు అందించాలి' అని డిమాండ్ చేశారు.11 లక్షల క్యూసెక్కుల వరద రావడం కొత్తేమీ కాదు. గతంలో కూడా ఇదే స్థాయిలో వరదలు వచ్చాయి. వైఎస్సార్‌సీపీ నేతలంతా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. గతంలో వాలంటీర్లంతా సహాయక చర్యలు అందించేవారు. గతంలో ప్రతీ కుటుంబానికీ ఆర్థిక సహాయం అందించాం. సచివాలయ, వాలంటీర? వ్యవస్థలతో గడపగడపకూ సహాయం చేశాం. రిలీఫ్ క్యాంపులను ముందే ఏర్పాటు చేసే వాళ్లం. ఇప్పుడు బాధితులకు ఎక్కడికి పోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. చంద్రబాబు ప్రభుత్వం.. వరదల్లో చిక్కుకున్న ప్రజలను పట్టించుకున్న దాఖలాలే కనిపించడం లేదు' అని వ్యాఖ్యలు చేశారు.

# వదంతులను నమ్మవద్దు

**తిరుమల,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక):** తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి తగినన్ని లడ్డూలు అందిస్తామని టీటీడీ ఈవో జె. శ్యామలరావు చెప్పారు. టీటీడీ ప్రతిరోజు 3.5 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయిస్తున్నదని, ఇందులో 2.5 లక్షల లడ్డూలు మాత్రమే భక్తులకు చేరుతున్నాయని, మిగిలిన లక్ష లడ్డూలు దర్శనం టోకెన్లు లేనివారు కొనుగోలు చేస్తున్నారని తెలియజేశారు. తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఒక ఉచిత లడ్డూతో పాటు, తగినన్ని రూ.50/– లడ్డూ ప్రసాదాలు అందించడమే టీటీడీ లక్ష్యం అన్నారు. స్వామివారిని దర్శించుకోకుండా లడ్డూల కొరకు నేరుగా లడ్డూ కౌంటర్లకు వెళ్ళే భక్తులకు ఆధార్ కార్డు ద్వారా రోజువారి రెండు లడ్డూలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కొందరు దళారులు లడ్డూలను భారీ మొత్తంలో కొనుగోలు చేసి, బయట ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు టీటీడీ విచారణలో తెలిసిందన్నారు. అదేవిధంగా బయట పట్టణ ప్రాంతాల్లో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాల్లో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు పంచుతున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలను టీటీడీ విక్రయిస్తోందన్నారు. తిరుమలతో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న శ్రీవారి భక్తులకు కూడా లడ్డూ ప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. తద్వారా భక్తులు దళారుల బారిన పడకుండా ఉండడానికి వీలవుతుందన్నారు.తిరుమల లడ్డూ కౌంటర్లలో విధులు నిర్వహించే కార్పొ రేషన్ సిబ్బంది భారీ సంఖ్యలో లడ్డూలు విక్రయించినట్లు టీటీడీ విచారణలో గుర్తించామన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం ద్వారా టీటీడీ ఐటి వ్యవస్థ సహకారంతో గత 3 రోజులుగా, భక్తుల ఆధార్ కార్డు నమోదుతో విక్రయిస్తున్న లడ్డూలు ఎవరికి ఇస్తున్నారు, దర్శనం చేసుకొని వారు ఎన్ని లడ్డూలు తీసుకొంటున్నారు, తదితర విషయాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే సివిఎస్ఓ, జిల్లా ఎస్పీతో సంప్రదించి లడ్డూ దళారులను గుర్తించినట్లు తెలిపారు.కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి, శ్రీవారి లడ్డు ప్రసాదాల విక్రయంపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ఈవో విజ్ఞప్తి చేశారు.

# బిభవ్ కుమార్‌కు సుప్రీం బెయిల్

(మొదటిపేజీ తరువాయి)

ఎదుర్కొంటున్నారు. మే 18న కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఐపీసీలోని వివిధ కేసుల కింద్ కుమార్‌పై మే 16న ఎఫ్ఐఆర్ నమోదైంది.కాగా, బిభవ్ కుమార్‌కు న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. కేజ్రీవాల్‌కు వ్యక్తిగత సహాయకుడిగా తిరిగి నియమించడం కానీ, సీఎంఎం కార్యాలయంలో ప్రత్యేక బాధ్యతలు కానీ ఆయనకు అప్పగించరాదని కోర్టు ఈ సందర్భంగా ఆదేశించింది. సాక్ష్యుల విచారణ పూర్తయ్యేంత వరకూ ముఖ్యమంత్రి నివాసంలో కుమార్ అడుగుపెట్టరాదని స్పష్టం చేసింది.కుమార్ గతంలో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. దాడి కేసులో కుమార్ అరెస్టు తప్పనిసరని, ఆ పని చేసేటప్పుడు చట్ట నిబంధనలను పోలీసులు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది.

# అందరికీ సాయం అందాలి

(మొదటిపేజీ తరువాయి)

బ్యారేజీ దిగువ లోతట్టు ప్రాంతాలు, ఎగువ ప్రాంతాల్లోనూ పర్యటించారు. వాహ నం వెళ్లగలిగినంత దూరం అందులో.. మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్నిచోట్ల మోకాలి లోతు నీటిలోనూ నడు చుకుంటూ వెళ్లారు. బురదలో కాలినడకనే తన పర్యటనను కొనసాగించారు. మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటు ద్వారా బాధితుల వద్దకు చేరుకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ఆదుకుంటుందని.. ధైర్యంగా ఉండాలంటూ ప్రజల్లో భరోసా కల్పించారు. ప్రజలను కాపాడే విషయంలో ప్రయత్నాలు ఎక్కడా ఆగకూడదని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై సోమవారం ఉదయం విజయవాడ కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఒక్క రాత్రి ధైర్యంగా ఉండాలని ముంపు ప్రాంతాల ప్రజలకు హామీ ఇచ్చానని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ హామీ నిలబెట్టుకునే దిశగా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఎంతమందిని రక్షించగలిగామన్నదే మన లక్ష్యం కావా లన్నారు. బోట్లు కూడా కొట్టుకుపోయే సవాళ్లు మన ముందున్నాయన్నారు. బోట్లలో వచ్చిన వారిని తరలించేందుకు బస్సులు సిద్ధంగా ఉంచాలన్నారు.. అవసరమైతే వృద్ధులు, రోగులు ఇబ్బంది పడకుండా హోటళ్లలోనే ఉంచాలని ఆదేశించారు. బాధితుల కోసం కల్యాణ మండపాలు, ఇతర కేంద్రాలు సిద్ధం చేయాలన్నారు. మొత్తం 47 కేంద్రాలు గుర్తించామని సీఎంకు అధికారులు వివరించారు. ఉదయం 8 గంటల కల్లా ఎంత మందికి ఆహారం అందించారని సీఎం ఆరా



తీశారు. సుమారు లక్షన్నర మంది వరకు ఆహార పంపిణీ జరిగిందని అధికారులు తెలిపారు. విపత్తు సమయంలో వరద బాధితులు తీసుకునే తాగునీరు ఎంతో ముఖ్యమని చంద్రబాబు చెప్పారు. అందుబాటులో ఉన్న మినరల్ వాటర్ వారి కోసమే కేటాయించాలని అన్నారు. కృష్ణానది కరకట్టపై వెంకటపాలెం వద్ద గండి పడే పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. గండిని పూడ్చగలిగామని సీఎంకు అధికారులు వివరించారు. రాజధాని రైతులు స్వచ్ఛందంగా చూపిన చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. కరకట్ట వెంట గండి పడే ప్రాంతాల గుర్తింపునకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలన్నారు. తనతో సహా అధికారులంతా బృందంగా ఏర్పడాలని స్పష్టం చేశారు. విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. జోరు వర్షంలో బోటు ఎక్కి సింగ్ నగర్ లోపలికి వెళ్లారు. దాదాపు వంతెనకు ఆనుకుని ప్రవహిస్తున్న వరద నీటిని సీఎం పరిశీలించారు. బాధితులకు ఉదయమే ఆహారం అందిందా? లేదా? అని చంద్రబాబు ఆరా తీశారు. ఆహారం, రక్షిత మంచి నీరు అందాయని బాధితులు ఆయనకు తెలిపారు. విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఉదయం అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం.. ఆ తర్వాత సింగ్‌నగర్ ప్రాంతానికి వెళ్లారు. బోటులో వెళ్లి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టరేట్‌కు వచ్చి మరోమారు సమీక్ష నిర్వహించి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. ఆ తర్వాత మరోసారి కృష్ణలంక, జక్కంపూడి తదితర ప్రాంతాల్లో సీఎం పర్యటించారు. బాధితులతో మాట్లాడి ప్రభుత్వం తరఫున చేపట్టిన పునరావాస కార్యక్రమాలు, ఆహార పంపిణీపై ఆరా తీశారు. హెలికాప్టర్ల ద్వారా వరద బాధితులకు ఆహారం, నీళ్లు, పాలు అందజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై మరోసారి ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. మూడుపూటలా బాధితులకు ఆహారం అందించాలన్నారు. చిన్నారులు, గర్భిణులను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. బోట్లు ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో మ్యాపింగ్ చేయాలన్నారు. ఒకే ప్రాంతంలో కాకుండా మారుమూల ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. మధ్యాహ్నం కొంత మేరకు వరద ప్రవాహం తగ్గుతుందని అంచనా వేశారు. లంక గ్రామాల్లో సమస్యలపై అధికారులను అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అందరికీ సాయం అందుతుందని చంద్రబాబు తెలిపారు.

# ఉన్నత శిఖరాలకు చేరాలి

(మొదటిపేజీ తరువాయి)

రాజ్‌నాథ్ సింగ్, ఇతర అగ్రనేతలు పాల్గొన్నారు. బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ మాత్రమే కాకుండా అత్యంత ప్రజాస్వామిక పార్టీ అని ఈ సందర్భంగా అమిత్‌షా పేర్కొన్నారు. ఏ పార్టీ కూడా బీజేపీలా ఇంత పారదర్శకంగా, నిజాయితీతో సభ్యత్వ నమోదు చేసింది లేదన్నారు. జాతీయ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన పార్టీ కార్యకర్తలను జేపీ నడ్డా స్వాగతించారు. దేశ ప్రధాన సేవకుడిగా మోదీ బీజీ షెడ్యూల్‌లో కూడా ఇక్కడకు విచ్చేశారని అన్నారు. ఆయన మనందరికీ స్ఫూర్తి, రోల్ మోడల్ అని ప్రశంసించారు. సంఘటన్ పర్వ్ ఎప్పుడు జరిగినా, ఎన్నడు అవసరమున్నా తన బిజీ సమయంలో కూడా ఆయన కొంత సమయం వెచ్చిస్తుంటారని చెప్పారు. అమిత్‌షా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు కూడా సభ్యత్వ నమోదు ప్రచారానికి ప్రాధాన్యతనిచ్చే వారని గుర్తుచేశారు. సెప్టెంబర్ 2న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభ మవుతోందని, 88 00 00 2024కు మిస్డ్ ఫోన్ కాల్‌తో సభ్యులు కావచ్చని బీజేపీ ఒక ట్వీట్‌లో తెలిపింది. పార్టీ సీనియర్ నేత అమిత్‌షా సైతం సోమవారం ఉదయం ఒక ట్వీట్‌లో బీజేపీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు ఈ రోజు ఎంతో కీలకమైన, శుభదినమని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద, శక్తవంతమైన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోదీ, జేపీ నడ్డా ప్రారంభిస్తున్నారని తెలిపారు. ,పార్టీ కార్యకర్తలు, దేశవాసులంతా తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పార్టీని సరికొత్త శిఖరాలకు తీసుకువెళ్లాలని కోరారు.

# భారీ నుంచి అతి భారీ వర్షాలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 :** కనివినీ ఎరుగని రీతిలో గత రెండు రోజులుగా వర్షాలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. కాలనీలకు కాలనీలే వరద నీటిలో చిక్కుకుపోతున్నాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లా, నిజామాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నదులు, ఏరులు, వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక జనం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల వాసులు పూర్తిగా పునరావాస కేంద్రాలకు చేరారు. సమయానికి ఆహారం, నీరు, నిద్ర అన్నీ కరువై అలమటిస్తున్నారు. ఈ తరుణంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ హెచ్చరించింది. బంగాళాఖాతంలో అల్పపీడనంతో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. రేపు కూడా మహారాష్ట్రలోని విదర్భలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే విదర్భకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ, తెలంగాణ, గుజరాత్ అస్సాం మేఘాలయలో భారీ వర్షాలు కురవనున్నాయని తెలిపింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ, తెలంగాణ , గుజరాత్, అస్సాం, మేఘాలయకు ఐఎండీ ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది.

# హసీనాను అప్పగించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తం చేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యాని ంచారు. మా న్యాయ వ్యవస్థ తలుచుకుంటే ఆమెను ఎలాగైనా తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. మనకు భారత్‌తో వివిధ ఒప్పందాలు, చట్టపరమైన పక్రి యలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హసీనా భారత్‌లో ఎక్కడ తలదా చుకున్నారనే విషయం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి తెలుసా అని మీడి యా ప్రశ్నించడంతో 'ఆ విషయం భారత్‌ను అడగండి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హసీనా ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యా ర్థులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో ఆమె దేశం వదిలి పారిపోయి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే బంగ్లాదేశ్ హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్‌పోర్ట్‌లను రద్దు చేసింది. భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బీఎన్‌పీ (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్‌లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బీఎన్‌పీ కోరుకుంటోందని ఆయన తెలిపారు.హసీనా హయాంలో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ పలువురు ఫిర్యాదులు చేశారు. దీంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఆమెతో పాటు మాజీ మంత్రులు, అనుచరులపై పోలీసులు 31 కేసులు నమోదు చేశారు. మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్య కేసులు, మారణహోమానికి సంబంధించి ఏడు కేసులతో పాటు బీఎన్‌పీ పార్టీ ఊరేగింపు సమయంలో చోటుచేసుకున్న ఘర్షణలో ఆమెపై దాడి కేసు నమోదయ్యింది.

# వరదలను జాతీయవిపత్తుగా గుర్తించండి

(మొదటిపేజీ తరువాయి)

అందజేయాలని లేఖలో కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా కమిషనర్లు చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గంలో బయలుదేరారు. మార్గమధ్యలో కోదాడలో ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించనున్నారు. రాత్రి ఖమ్మంలో బస చేయనున్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సీఎం పర్యటించనున్నారు. తెలంగాణలో వరద సాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంచుతూ కీలక ప్రకటన చేశారు. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూంలో వర్షాలపై సమావేశం నిర్వహించారు. చనిపోయిన పాడి గేదెలు ఒక్కో దానికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 30 వేల నుంచి రూ. 50 వేలకు పెంచాలని, మరణించిన మేకలు, గొర్రెలకు ఒక్కోదానికి ఇచ్చే రూ. 3 వేల సాయం రూ.5 వేలకు పెంచాలని సీఎం ఆదేశించారు. తక్షణం బాధిత కుటుంబాలకు అందించాలని సూచించారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ. 10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయలని ఆదేశించారు. కంటింజెన్సీ ఫండ్ కింద ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలోనే కాకుండా, జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూంలు 24 గంటలు పని చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని చెప్పారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, నిత్యావసర వస్తువుల పంపిణీ,, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు.

# ఒక్క వ్యక్తి 41 మంది పోలీసుల్ని గాయపరిచాడా..?

(మొదటిపేజీ తరువాయి)

అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దేశంలోని అన్ని ప్రాంతాల్లో వైద్యులు తీవ్ర నిరసన తెలియజేశారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ ఘటన ఇప్పటికీ ఆందోళనలకు కారణ మవుతోంది. ఈ కేసులో ప్రభుత్వం, పోలీసులు సరిగా వ్యవహరించలేదని చెబుతూ కలకత్తా హైకోర్టు కేసుని సీబీఐకి అప్పగించింది.ఇదిలా ఉంటే, బెంగాల్ రాష్ట్ర సెక్రటేరియట్ నబన్నని మట్టడించాలని ఆగస్టు 27న నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చిన విద్యార్థి నాయకుడు బెయిల్‌ని సవాల్ చేస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ని సుప్రీంకోర్టు ఈ రోజు కొట్టేసింది. మంగళవారం రాష్ట్ర సచివాలయానికి మెగా ర్యాలీకి పిలుపునిచ్చిన పశ్చిమ బంగా ఛత్ర సమాజ్ నాయకుడు సయన్ లాహిరిని బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో నిరసనకారులు, పోలీసులకు మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఆందోళనకారుల్ని చెదరగొట్టేందుకు పోలీసులు వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. అశాంతిని సృష్టించేందుకు బీజేపీ ఈ నిరసనని నిర్వహించిందని అధికార తృణమూల్ సర్కార్ ఆరోపించింది.లాహిరి అరెస్ట్‌ని సవాల్ చేస్తూ అతడి తల్లి కలకత్తా హైకోర్టుని ఆశ్రయించారు. అతనికి హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. ఈ బెయిల్‌ని సవాల్ చేస్తూ మమతా బెనర్జీ సర్కార్ సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. లాహిరిని ఎందుకు అరెస్ట్ చేశారని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిని ధర్మాసనం ప్రశ్నించింది. "వందల మందిలో మీరు ఆ వ్యక్తిని మాత్రమే ఎందుకు అరెస్ట్ చేశారు..?" ర్యాలీకి పిలుపునిచ్చిన ముగ్గురిలో లాహిరి కూడా ఉన్నాడని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది కోర్టుకి వెల్లడించారు. నిరసన కారుల దాడిలో 41 మంది పోలీసుల గాయపడినట్లు చెప్పారు. అయితే, ఇందుకు సుప్రీకోర్టు బదులిస్తూ.."41 మంది పోలీసులు గాయ పడ్డారని మీరు అంటున్నారు. ఈ వ్యక్తి 41 మంది పోలీసుల్ని గాయపరిచాడని చెప్పాలనుకుంటున్నారా..? సారీ, ఈ కేసులో మెరిట్ లేదు, కేసుని డిస్మిస్ చేస్తున్నాం" అని చెప్పింది.లాహిరికి సుప్రీంకోర్టులో ఉపశమనం లభించడంపై బీజేపీ నేత సువేందు అధికారి స్పందించారు. యువత గొంతుని అణిచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన భారీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను స్వాగతి స్తున్నట్లు చెప్పారు. యువత శక్తికి నా వందనం అని ట్వీట్ చేశారు. అంతకుముందు శాంతియుత నిరసనలపసై బెంగాల్ ప్రభుత్వం అధికా రాన్ని ప్రయోగించవద్దని హెచ్చరించింది. ఆగస్టు 09న జరిగిన వైద్యురాలి హత్యాచార ఘటన వెస్ట్ బెంగాల్‌లో నిరసన, ఆందోళనల్ని నిర్వహిస్తున్నారు.

విజయవాడ-హైదరాబాద్ మధ్య

# రవాణా బంద్

560కి పైగా బస్సులను రద్దు చేసిన ఆర్టీసీ..

86 రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడి



**విజయవాడ,సెప్టెంబర్ 2 (ఆంధ్రప్రత్రిక):** రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా తెలుగు రాష్ట్రాలను భారీగా వరదలను ముంచెత్తడంతో టీజీఎస్‌ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ, తెలంగాణ మధ్య రవాణాకు కీలకమైన హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పలు చోట్ల భారీగా వరద ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో వెళ్లే బస్సులను రద్దు చేసింది. హైదరాబాద్-విజయవాడ మధ్య 560కి పైగా బస్సులను రద్దు చేస్తూ టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ఖమ్మం జిల్లాలో 160, వరంగల్ జిల్లాలో 150, రంగారెడ్డి జిల్లాలో 70కిపైగా బస్సులను టీజీఎస్‌ఆర్టీసీ రద్దు చేసింది.కాగా, తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో 86 రైళ్లను రద్దు చేసినట్లుగా దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. వీటితో పాటు 70కి పైగా రైళ్లను దారి మళ్లించినట్లు తెలిపింది. రద్దయిన రైళ్లలో సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయని ఎస్‌సీఆర్ వెల్లడించింది. పలు ప్యాసింజర్ రైళ్లను కూడా రద్దుచేసినట్లు తెలిపింది. మరికొన్నింటిని పాక్షికంగా రద్దుచేశామని అధికారులు పేర్కొన్నారు. కాజీపేట-డోర్నకల్-కాజీపేట, డోర్నకల్-విజయవాడ-డోర్నకల్, విజయవాడ-గుంటూరు-విజయవాడ రైళ్లను రద్దు చేయగా, ఢిల్లీ-సెంట్రల్ చెన్నై, దానాపూర్-బెంగళూరు రైళ్లను దారి మళ్లించారు. అదేవిధంగా రాయపురం-పటేల్ నగర్, హజ్రత్ నిజాముద్దీన్-రేణిగుంట రైళ్లను మరోమార్గంలో మళ్లించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను భారీ వర్షాలు ముంచెత్తాయి. దీంతో ఎక్కడ చూసిన వాగులు, వంకలు పోటెత్తాయి. వర్షాలు, వరదల కారణంగా దక్షిణ మధ్య రైల్వే 86 రైళ్లను రద్దు చేసింది. మరో 70కి పైగా రైళ్లను దారి మళ్లించింది. రద్దయిన రైళ్లలో సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయని ఎస్‌సీఆర్ వెల్లడించింది. పలు ప్యాసింజర్ రైళ్లను కూడా రద్దుచేసినట్లు తెలిపింది. మరికొన్నింటిని పాక్షికంగా రద్దుచేశామని అధికారులు పేర్కొన్నారు.

# ఏడు పథకాలకు కేబినెట్ ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం ఈ నిర్ణయాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. వ్యవసాయ విద్య, నిర్వహణ బలోపేతానికి రూ. 2,291 కోట్ల విలువైన కార్యక్రమానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. పశువుల ఆరోగ్యం, వాటి ఉత్పత్తి కోసం రూ.1,702 కోట్ల విలువైన పథకానికి కూడా ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఇది కాకుండా ఉద్యానవనాల సుస్థిర అభివృద్ధికి రూ.860 కోట్లతో మరో బృహత్తర పథకానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది కాకుండా కృషి విజ్ఞాన కేంద్రాలను బలోపేతం చేసేందుకు రూ.1,202 కోట్లు వెచ్చించనున్నారు. సహజ వనరుల నిర్వహణకు సంబంధించిన పథకంపై రూ.1,115 కోట్లు ఖర్చు చేయనున్నారు. మొత్తం ఏడు పథకాలపై మొత్తం రూ.13,960 కోట్లకు పైగా కేటాయింపులు జరిగాయి.ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో గుజరాత్‌లోని సనంద్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ ప్రతిపాదనను కేన్స్ సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్ అందించింది. రూ.3,300 కోట్ల పెట్టుబడితో ప్రతిపాదిత యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అధికారిక విడుదల ప్రకారం.. ఈ యూనిట్ సామర్థ్యం రోజుకు 60 లక్షల చిప్స్. ఈ సదుపాయంలో ఉత్పత్తి చేయబడిన చిప్‌లు పారిశ్రామిక, ఆటోమోటివ్, ఎలక్ట్రిక్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలికాం మరియు మొబైల్ ఫోన్‌లతో సహా వివిధ రంగాలకు ఉపయోగపడతాయి.

## వెదుళ్లపల్లిలో పవన్ పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ చేసిన నీరుకొండ వీరన్న చౌదరి



**కోరుకొండ, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** సీతానగరం మండలం వెదుళ్ల పల్లి గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, ఎన్డీఏ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సోమవారం వేడుకలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను యువత ఆదర్శంగా తీసుకోవాలని నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. నేటి రాజకీయాల్లో నిజాయితీకి పవన్ నిలువుటద్దంగా పవన్ కళ్యాణ్ నిలుస్తు న్నారని కొనియాడారు. ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని వీరన్న చౌదరి ఆయ నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ సర్పంచ్ పెందుర్తి బొజ్జయ్య చౌదరి, ఎన్డీఏ పార్టీలకు చెందిన యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుమ్ములూరులో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**కోరుకొండ, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం జగన్నాధపురం (గుమ్ములూరు) గ్రామంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు చీంద్రీం శ్రీహరి వర్మ, వైయస్సార్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాజశేఖర్ రెడ్డి హయంలో పేదల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను అభివృద్ధి కార్యక్రమాలను వారు వివరించారు. పేద వర్గాలకు రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎంతో మేలు జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్టా పెద్ద వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ అధ్యక్షులు చీంద్రిం సత్యనారాయణ, ఎంపీటీసీ గొర్రెల లక్షణరావు, మాజీ ఎంపీటీసీ తుమ్మల వెంకటరమణ, చీంద్రీం సుబ్రహ్మణ్యం, పలువురు గ్రామ నాయకులు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**అయినవిల్లి, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండలం లోని వెలువలపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాలకంటే రాష్ట్ర అభివృద్ధే పరమావధిగా పవన్ కళ్యాణ్ చూపిన చొరవ రాష్ట్ర ప్రజలు మరువలేరని అన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో పవన్ మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి నాగార్జున, మెడిశెట్టి నాగబాబు, మాజీ సర్పంచ్ అందే సత్యనారాయణ టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా వనుములు రావు ప్రధాన కార్యదర్శి బి వెంకటేష్, నిల్లా సూర్యనారాయణ,ఎం.పుల్లయ్య కాపు,ఎం.నారాయణ రావు,ఎస్. వెంకటేష్ ఎం. వెంకటేష్ ,సిహెచ్. మహాలక్ష్మి, ఎం. నవీన్ కె. బాబి,ఎం.టింకు,పాల్గొన్నారు.

## శిధిలావస్థకు చేరుకుని ప్రమాదంలో ఉన్న బ్రిడ్జిని పరిశీలిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, సెప్టెంబర్ 2, ఆంధ్రపత్రిక:** మునగపాక గ్రామంలో అనకాపల్లి నుండి అచ్యుతాపురం వెళ్లే రోడ్డులో మునగపాకలో ఉన్న బ్రిడ్జి శిధిలావస్థకు చేరుకొని ప్రమాదకరంలో ఉన్న పరిస్థితిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకా పల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ పరిశీలించారు. అధికారులుతో మాట్లా డి తక్షణమే బారీలోడుతో వెళ్లే భారీ వాహనాలుని నిలుపుదల చేయలని లేకుంటే చాలా ప్రమాదము జరిగే పరిస్థితి పొంచి ఉన్నది అని, భారీ లోడుతో వచ్చే వాహనాలు నిలుపుదల చేయకపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున భారీ ఆందోళన కార్యక్రమం చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లటం జరుగుతుంది అని తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గోకవరంలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**గోకవరం, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** మండల కేంద్రమైన గోకవరంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ మంత్రి తోట నరసింహం హాజర య్యారు. గోకవరం పాత బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో బడుగు, బలహీన వర్గాలు నిరుపేదలకు ఎన్నో ఉపకారమైన సంక్షేమ పథకాలు అందించిన ప్రధాత అని ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం వంటి ఎన్నో పథకాలు అందించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ మంత్రి జగ్గం పేట వైయస్సార్ ఇన్చార్జ్ తోట నరసింహం చేతుల మీదుగా రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తోట శ్రీరాంజీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు దాసరి చినబాబు, వర సాల ప్రసాద్, గుల్లా ఏడుకొండలు, మడికి మైనర్ బాబు, గోకాడ చిట్టి బా బు, బదిరెడ్డి రాంబాబు, రైతు జోగేశ్వరరావు,తోలేటి రాంప్రసాద్, నారా లశెట్టి నరసయ్య, అక్షింతల రాజా, బిజ్జి రాజు, బత్తుల నానాజీ పాల్గొన్నారు.

## ఎమినిటి కార్యదర్శులు విధులు సక్రమముగా నిర్వర్తించండి

### జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక):** వార్డు సచివాలయ ఎమినిటి కార్యదర్శుల వద్ద సచివాలయం పరిధిలోని వివరాలు పూర్తిగా తెలిసి ఉండడంతో పాటు విధులు సక్రమముగా నిర్వర్తించాలని, జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. సోమవారం వి.ఎం. ఆర్.డి. ఎ.హెరీనా చిల్డ్రన్ థియేటర్ లో నగర పరిధిలో ఎమినిటి కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, జీవీఎంసీలో ఇంజినీరింగ్ విభాగం పెద్ద సైన్యం ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ సరిగా క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడం లేదని, అందువలన వారికి సచివాలయం పరిధిలో ప్రజల మౌలిక వసతుల పై అవగాహన లేకపోతుందని తెలిపారు. వార్డు సచివాలయ పరిధిలో ఎన్ని వీధి దీపాలు ఉన్నాయి ఎన్ని వెలగలేదు ఎన్ని వెలుగుతున్నాయి, అలాగే బిటి, సిసి రోడ్ల విస్తరణ, గెడ్డలు, కాలువలు, యు.జి.డి కనెక్షన్ల వాటి విస్తీరణ, మురుగు పోయే దిశ, ఖాళీ ప్రదేశాలు, తాగునీరు కనెక్షన్లు మొదలైన పూర్తి వివరాలు తెలిసి ఉండడంతోపాటు అవి మరమ్మతులు అయినట్లుయితే వాటికి అయ్యే నిర్వహణ ఖర్చు అంచనాలుతో సిద్ధంగా ఉంచుకోవాలని, పై అధికారులు వచ్చినప్పుడు వెంటనే అడిగిన విషయాలు చెప్పగలిగేలా ఉండాలని ఆదేశించారు. రోడ్లు వేసేటప్పుడు ప్రతి ఎమినిటి కార్యదర్శి ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన సరిగా చేయడం లేదని నూతనంగా నిర్మించిన రోడ్లపై నీరు నిల్వ కనిపిస్తుందని ఇటువంటి పొరపాట్లుకు తావివ్వకుండా చూడాలని ఆదేశించారు. కాలువలు, గెడ్డలు పై తాగునీటి పైపులైన్లు క్రాసింగ్లను గుర్తించి వాటిని సరి చేయాలని, యూజీడి కనెక్షన్లు ఉన్న ప్రాంతాలలో వాటి కనెక్షన్లు తీసుకునేలా ఆ ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలని కార్యదర్శులను కమీషనరు ఆదేశించారు. నగరంలో 39 కాలువల ద్వారా మురుగు, వ్యర్ధాలు నేరుగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎస్టీపీలు తయారయ్యే వరకు వ్యర్థాలను నిరోధించేందుకు ఆయా ప్రాంతాలలో గెడ్డలపై జాలీలు అమర్చి నీరు మాత్రమే సముద్రం లో కలిసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాత్రి 6 గంటల నుండి 9 గంటల వరకు సచివాలయం పరిధిలో ఎన్ని వీధిలైట్లు వెలుగుతున్నాయో ప్రతిరోజు క్షేత్రస్థాయి పరిశీలన చేసి వీధిలైట్లు ఎన్ని వెలగలేదో ఆ వివరాలను కాంట్రాక్టరు, అధికారులకు తెలియపరచి సరిచేయాలన్నారు.

ఖాళీ ప్రదేశాలలో ఆక్రమణలు లేకుండా అలాగే వ్యర్థాలు వేయకుండా ఉండేందుకు ఆ ప్రాంతంలో ప్రహరీకి బదులు చిక్కటి గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా అంచనాల సిద్ధంగా ఉంచుకోవాలని కార్యదర్శు లకు కమిషనర్ ఆదేశించారు. మరో 3 లేదా 4 రోజులలో సమావేశము ఏర్పాటు చేస్తానని, అప్పటికి మీ పరిధిలోని ప్రతీ సమస్య పూర్తిగా తెలిసి వుండడం తో పాటు ప్రజల నుండి వచ్చే అర్జీలు పెండింగు వుండరాదని హెచ్చరించారు.ముందుగా జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ ఎమినిటి కార్యదర్శుల విధులు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సమీక్షలో జీవీఎంసీ పరివేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఉపకార్య నిర్వహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు, ఎమినిటి కార్యదర్శులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే





**అయినవిల్లి, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ,అయినవిల్లి మండలం ముక్తేశ్వరం సెంటర్లో ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి ,జనసేన పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పి .గన్నవరం శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ ఉమ్మడి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో జనసేన పార్టీ సర్పంచ్ సలాది బుచ్చిరాజు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి వేడుకగా పుట్టినరోజు వైభవంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా కొముజు రామప్రసాద్ మిత్ర బృందం భారీ స్థాయిలో ఏర్పాటుచేసిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేకును గిడ్డి సత్యనారాయణ కటింగ్ చేసి అభిమానులకు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు . ముక్తేశ్వరం సెంటర్లో భారీ స్థాయిలో బాణాసంచా కాల్పు నిర్వహించి రంగ రంగ వైభవంగా ఆనంద ఉత్సవంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుక జరుపుకొని, జనసేన అధినేత ,జననాయకుడు పిలుపుమేరకు అయినవిల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి రాజేష్ ఏర్పాటుచేసిన కొబ్బరి మొక్కలను గిడ్డి సత్యనారాయణ రైతులకు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ దేశం కొరకు, రాష్ట్ర అభివృద్ధి కొరకు పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేసినారు.రాష్ట్రంలో వైసిపి నిరంకుశ ప్రభుత్వం, రాష్ట్ర యంత్రాంగాన్ని పాడుచేసిన ,వైసిపి ప్రభుత్వాన్ని అదం పాతాళంలోనికి తొక్కు వేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ పార్టీని రాష్ట్రంలోని అధికారంలోకి తెచ్చిన ఏకైక ప్రజానాయకుడు పవన్ కళ్యాణ్ అని, ప్రతి ఒక్కరు కూడా పవన్ కళ్యాణ్ ఆదర్శాలను పాటించాలని కోరినారు. వీరవల్లి పాలెం గ్రామంలో జనసేన స్థూపం వద్ద మొత్తం గ్రామస్తులందరూ కలిపి భారీ స్థాయిలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించినారు.

అదేవిధంగా కళా వెంకట్రావు విగ్రహం వద్ద భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించి , యువత ఎన్ డి ఏ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ,తీన్మార్ డప్పులు బాణాసంచా, పవన్ కళ్యాణ్ పాటలతో ,కేరింతలతో, ఆనందంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించినారు .ఈ కార్యక్రమంలో ఎన్డీఏ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు ,గ్రామస్థాయి నాయకులు ,ప్రజాప్రతినిధులు, అభిమానులు ,కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు

## క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర అదే పవన్ కళ్యాణ్ లక్ష్యం



**రౌతులపూడి,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** డిప్యూటీ సి.ఎమ్ మరియు జనసేన అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రౌతులపూడి మండలం బలరాంపురం గ్రామం హై స్కూల్ నందు గ్రామ పెద్దలు, స్కూల్ చైర్మన్, జనసేన నాయకులు ,యూత్, మరియు ఎన్డీఏ కూటమి సభ్యులందరూ కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఎంపీటీసీ సోమరౌతు రవి మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల ప్రజలకు ఆక్సిజన్ తో పాటు ఆరోగ్యం మరియు అనేక ఉపయోగాలు ఉన్నాయని అందుకే మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర అని మొదలు పెట్టారు అని ఆయన మాటల్లో తెలియజేశారు. అంతేకాకుండా యూత్ అంతా కలిసి కేక్ కటింగ్ మొదలు పెట్టారు.

కేక్ కటింగ్ కొరకు ముఖ్య అతిథిగా మేడిశెట్టి సూర్య కిరణ్ మరియు కర్ణం సుబ్రహ్మణ్యం వచ్చి విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమంలో బలరామపురం గ్రామ సర్పంచ్ పైల సీత, ఎంపీటీసీ సోమరౌతు రవి, హై స్కూల్ చైర్మన్ యగదాసు హరిబాబు, పైల నాయుడు, కొరుప్రోలు సత్తిబాబు, కాకి సత్తిబాబు, మాజీ సర్పంచ్ పైల పైడిరాజు, అచ్చర్తి సాంబమూర్తి, వత్తర ప్రసాద్, కందుపూడి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు రైతులను అన్ని విధాల ఆదుకుంటాం: కాగిత



**కృత్తివెన్ను,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గంలో గల వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. శుక్రవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పేడల నియోజకవర్గ పరిధిలో గల కృత్తివెన్ను మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పర్యటించి, పూర్తిగా జలమయమైన పంట పొలాలను చూసి చలించిపోయారు. మండలంలోని మునిపెడ,నీలిపూడి, కొమళ్ళ పూడి, పాటిమీద తదితర గ్రామాలను పర్యటించిన ఎమ్మెల్యే మండలంలో నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అభయమిచ్చారు. అయితే కృత్తివెన్ను మండలంలో కొందరు స్వార్థపూరిత వ్యక్తులు డ్రైన్లు కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి పంట పొలాలలోకి నీరు చేరినట్లు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గుర్తించి వెంటనే ఆక్రమణలను తొలగించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. గత రెండు రోజులుగా ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను అధికారులు అందరూ సమన్వయ పరుచుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులతో సమీక్షలు జరిపి రైతులకు మరియు ప్రజలకు న్యాయం చేకూర్చాల్సిందిగా తాను ఆదేశించినట్లు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా కృత్తివెన్ను మండల రెవిన్యూ అధికారులు మరియు పోలీసు సిబ్బంది,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు, మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, పాశం నాగమల్లేశ్వరరావు, దాసరి సునీల్, దాసరి మురళి, ఆదినారాయణ, కాకర మోహన్ రావు,కాకర బాలశౌరి , గంటా రాంబాబు తోట నాగబాబు మరియు ఉమ్మడి పార్టీల నాయకులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలు మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 2, (ఆంధ్రపత్రిక):** ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలు మేరకు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. దొప్పర్లలో సర్పంచ్ కొరుబ్రోలు చిన్నారావు పాఠశాలల్లో మొక్కలు నాటి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఉప్పవరంలో ఉపసర్పంచ్ కూనిశెట్టి సత్తిబాబు, కూటమి నాయకులు మొక్కలు నాటారు. రామన్నపాలెం గ్రామంలో సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు, సెక్రటరీ భాస్కర్, పార్టీ నాయకులు ధర్మిరెడ్డి అప్పారావు, సన్యాసి నాయుడు, మాజీ ఎంపీటీసీ శ్రీను, సింగపూర్ రాజు, లాలం సత్తిబాబు, సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వాటర్ ప్లాంట్ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది.

## నూతన సిఐగా భాధ్యతలు స్వీకరించిన నమ్మి గణేష్



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 2, (ఆంధ్రపత్రిక):** అచ్యుతా పురం సర్కిల్ సిఐ గా నమ్మి గణేష్ ఆదివారం భాధ్యతలు స్వీకరించారు. ఈయన అనకాపల్లి జిల్లాలో పి.పి.అర్ విభాగంలో సిఐగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా అచ్యుతాపురం సర్కిల్ సిఐ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ గణేష్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాల అరికడతామని, దానితో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్, పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని సిఐ అన్నారు.

## ఘనంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**వినుకొండ , సెప్టెంబర్ 2, (ఆంధ్రపత్రిక):** అచ్యుతా గతేడాది వరకు పవర్ స్టార్గా, జనసేన అధినేతగా పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న ఆయన అభిమానులు ఈ సారి మాత్రం తమ అభిమాన నాయకుని పుట్టిన రోజు వేడుకలు డిప్యూటీ సీఎం, మంత్రి, జనసేన అధినేత, పవర్స్టార్ ఇలా నాలుగు విధాలుగా చెప్పుకుంటూ పుట్టిన రోజు వేడుకలు వినుకొండ నియోజకవ ఆయన పాలెం టిడిపి జనసేన డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా టిడిపి జన సైనికులు జరిగాయి56వ పుట్టినరోజు సందర్భంగా ఆయన పాలెం గ్రామం సెంటర్లో కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాట చాటుకున్నారు .అంతేకాకుండా పుట్టినరోజు సందర్భంగా పులిహార కాయలు పండ్లు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కూటమి నాయకలున పెద్ద సంఖ్యలో టిడిపిజనసైనికులు దామెర వెంకటరమణా రావుకాసా లక్ష్మయ్య పొట్లపల్లి హరిబాబు రామారావు కోటేశ్వరరావు దుర్గారావు వెంకటేష్లో అరవింద సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పులిహార పంపిణీ జరిగింది కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## వైయస్సార్ వర్ధంతి సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు భోజన వితరణ



**అద్దంకి సెప్టెంబర్ 2(ఆంధ్రపత్రిక):** దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రథేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 15 వ వర్థంతి సందర్భంగా పట్టణ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో సింగరకొండ రోడ్ లోని చైతన్య మహిళా మండలి బాధిర ఆశ్రమ పాఠశాల నందు విభిన్న ప్రతిభావంతులకు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు ముందుగా వైయస్సార్ కి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైయస్సార్సీపీ ఇన్చార్జి పానెం చిన్న హనీమిరెడ్డి మాట్లాడుతూ మానసిక వికలాంగుల విద్యార్థుల మధ్య కార్యక్రమం నిర్వహించుకోవడం చాలా అభినందనీయం అన్నారు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గాఉన్న కాలంలో పేదప్రజల కోసం అరోగ్యశ్రీ 108 అంబులెన్స్ సౌకర్యం ఫీజు రియంబర్స్ మెంట్ ఉచిత విద్యుత్ తదితర ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదలకు ఆశాజ్యోతి అయినారని తెలిపారు.అలాగే గత జగనన్న పాలనలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా మాజీ సిఎం వైయస్ జగన్ పేదప్రజలకు ఎన్నో పథకాలను అందజేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేదప్రజలకు రాజన్న పాలన లాగే జగనన్న అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించారు అని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి వార్డ్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పాల్గొన్నారు .

# ఎలాంటి ప్రాణహాని జరగడానికి వీలు లేదు

## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**బాపట్ల ,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** ఎలాంటి ప్రాణహాని జరగడానికి వీలులేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కొల్లూరు మండలంలోని కొల్లూరు లాక్ వద్దకు మంత్రి సోమవారం చేరుకున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కొల్లూరు లాక్ ల వద్దకు చేరుకుని వరద పరిస్థితిని పరిశీలించారు. కృష్ణానది వరద ఉధృతి పెరుగుతుండడంతో ఎన్ని గ్రామాలు జలదిగ్బంధంలోకి వెళ్లాయనే అంశాలపై అధికారులతో చర్చించారు. జల వనరుల శాఖ, డ్రైనేజీ ఇంజినీర్ల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాలకు సంబంధించిన మ్యాప్ లను పరిశీలించారు. వరద నీరు పెరుగుతుండంతో ముందుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు డ్రోన్ ఎగురవేసి వరద పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. తదుపరి లాక్ ల వద్ద నుంచి నిత్యవసర వస్తువులు తరలిస్తున్న బోట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతోను మాట్లాడారు. వరద ముంపు గ్రామాల వద్దనే జిల్లా యంత్రాంగం ఉండి సహాయక చర్యలు చేపట్టిందని మంత్రి రవికుమార్ చెప్పారు. ఎలాంటి ప్రాణహాని జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉదయం 11 గంటల సమయానికి 11.50 క్యూసెక్కుల నీరు వస్తున్నందున 20 ఆవాస ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయన్నారు. ఎలాంటి ప్రమాదం కలవకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు పూర్తిగా నీట మునగడంతో విద్యుత్ నిలిచిపోయిందన్నారు. జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల ప్రజల కొరకు జనరేటర్లు ఏర్పాటు చేశామన్నారు. 2009వ సంవత్సరంలో 10 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదలతో అపార నష్టం వాటిల్లిందన్నారు. ప్రస్తుతం అంతకంటే అధికంగా వరద నీరు వస్తుందన్నారు. కరకట్టలు బలోపేతం లేక ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి వాగులు గురవడంతో పూడికతీత లేక పొలాల్లోకి వరద నీరు చేరుతుందన్నారు. వేలాది ఎకరాలలోకి వరద నీరు చేరి ప్రతి ఏటా రైతులు నష్టపోతున్నారని చెప్పారు. వరద తగ్గిన తదుపరి పంటల నష్టం అంచనాలపై సర్వే నిర్వహిస్తామని చెప్పారు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ముంపు గ్రామాలలోని బాధితులను కంటికి రెప్పలా చూసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 15 గ్రామాలలోని 20 ఆవాస ప్రాంతాలలో 7,134 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, బాలింతలు ఐదువేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. గ్రామాలు జలదిగ్బంధంలో ఉండడంతో 12,943 మంది లంక గ్రామాలలోనే సురక్షితంగా ఉన్నారన్నారు. అరవింద వారధి వద్ద కృష్ణా నది కట్ట తెగిపోవడంతో వరద నీరు గ్రామాలను చుట్టుముట్టాయన్నారు. జనరేటర్ల ద్వారా ఫ్లెడ్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. 40 బోట్లు సహాయక చర్యల కోసం నడుపుతున్నామన్నారు. వెజ్ బిర్యానీ, శుద్ధ జలాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు. జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల నుంచి ప్రజలెవరూ బయటకు రాకూడదని ఆదేశించామన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయన్నారు. 10 లంక గ్రామాలలోని గృహాలలోకి నీరు వచ్చేశాయన్నారు. దోనేపూడి వద్ద కరకట్ట బలహీనంగా ఉండటంతో బలోపేతం చేస్తున్నామన్నారు. ఎలాంటి రిస్క్యూ చేసైనా ప్రజలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. ప్రతి నివాస ప్రాంతంలో 25 మంది అధికారులు, పోలీసులు అక్కడే ఉండి గ్రామం వెలుపలకి రాకుండా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

జలదిగ్బంధంలో ఉన్న గ్రామస్తులకు భోజనం, అల్పాహారం, శుద్ధ జలం అదే మధ్యాహ్నం రాత్రి అందిస్తున్నామని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. అన్ని సహాయక చర్యలు యంత్రాంగం తీసుకుం టుందన్నారు. ఎలాంటి సమస్యలు రాకుండా కలెక్టర్ పర్యవేక్షిస్తు న్నారని చెప్పారు. వరద నీటిలో చిక్కుకున్న గ్రామాలలోని వారికి అన్ని సౌకర్యాలు అందుతున్నాయని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు తెలిపారు. నిత్యవసర సరుకులు అందిస్తున్నామని, సంరక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రామాలలో ఉన్న వారికి అన్ని సహాయక చర్యలు చేపట్టామన్నారు. లంక గ్రామాలలోకి ఎవరు వెళ్లకుండా పోలీస్ లు పహారా కాస్తున్నారని జిల్లా ఎస్పీ తుషార్ డూడి చెప్పారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదినం సంధర్భంగా రక్తదానం



**బాపట్ల, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో జనసేన అధినేత డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో మన పొన్నూరు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ 19వ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోనీ పార్వతి నాయుడు పొన్నూరు టౌన్ జనసేన అధ్యక్షులు షేక్ కరిముల్లా, మండల అధ్యక్షు లు నాగిశెట్టి సుబ్బారావు, తాటిపర్రు అధ్యక్షులు వేంపాటి రమేష్ ,శ్రీధర్, శ్రీకాంత్, అశోక్ మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చిలకపాటి సింహాద్రి ,పోలిశెట్టి విజయ్ విజయవాడ జనసేన నాయకులు కార్యకర్తలు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా నిలుస్తాం

## మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక ఆర్టీసీ కాలనీ నందు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘ వేంద్ర ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆర్టీసీ కాలనీలో చాలామంది ప్రజల వస్తువులు పాడైపోయాయని,కొన్నిచోట్ల ఇంటి గోడలు కూడా కూలిపోయాయని, ఎంతో విలువైన వస్తువులతో పాటు పిల్లల సర్టిఫికెట్లు కూడా వరదకి తడిసిపోయారని ఇలాంటి పరిస్థితులు మరోసారి రాకూడదని, విపత్కర పరిస్థితుల్లో ఇలా పరామర్శకు రావడం బాధగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ 50 కుటు ంబాలకు వారికి కావాల్సిన నిత్యవసర సరుకులు, బియ్యం వారి సొంత నిధులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పూసల పుల్లారావు,ఆర్టీసీ కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలలో పర్యటించిన నెట్టెం



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** పెనుగంచిప్రోలు మరియు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా వరదల్లో మునిగిపోవడంఊళ్లకు వెళ్లే రహదారులు కోతకు గురవ డంతో ఉదయం గ్రామ తెలుగుదేశం నాయకులు మరియు అధికా రులతో కలిసి వరద ముప్పు ప్రాంతాల్లో పర్యటించి జలదిగ్బంధంలో ఉన్న మున్నేరు గ్రామ ప్రజల యోగక్షేమాలను వారికి అందుతున్న సహాయాన్ని అడిగి తెలుసుకుని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి వసతి గృహంలో ఉన్న వరద బాధితులను పరామర్శించి వారికీ అందిస్తున్న ఏర్పాట్లు పై ఆరా తీసి వారికి స్వయంగా భోజనాన్ని వడ్డించినా ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురామ్

# వైఎస్ఆర్ విగ్రహంకు పూల మాలలతో ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్సీమర్రి రాజశేఖర్




**చిలకలూరిపేట సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని భాస్కర్ సెంటర్ నందు గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మరియు వైయ స్సార్ అభిమానులు,సానుభూతిపరులు,కార్యకర్తలు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి మధ్యతరగతి వారికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులో ఉండాలని ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు.

అంతేకాకుండా 108, ఫీజు రీయిం బర్స్మెంట్ మరియు 2 రూపాయలకే కిలో బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను కూడా తక్కువ ధరకే అందిం చారు. ప్రతి పంటకు నీరు అందాలని జలయజ్ఞాని ప్రారంభిం చారు అనేక ప్రాజెక్టులు కట్టారు. ఇంకా ఎన్నో పథకాలని ప్రవేశపెట్టారు. వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు అందించారు. అందుకే ఈ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారుఇకపై కూడా మనందరం ఆయన అడుగుజాడల్లోనే నడవాలని తెలియజేశారు.

## ఉత్తర అద్దంకి మరియు సింగరకొండ పాలెం గ్రామాలలో మొక్కజొన్న వరి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి సిబ్బంది



**కొరిశపాడు / అద్దంకి సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక ):** వరి మొక్కజొన్న పోలాలులో నీరు నిల్వ ఉండకుండా చూడాలని వ్యవసాయ అధికారి వెంకట కృష్ణ తెలిపారు ఎకరాకు 25 కిలోల నత్రజని మరియు 10 కిలోల పొటాష్ కలిపి చల్లుకోవాలని తెలిపారు వరి పంట లో తీసుకోవలసిన జాగ్రత్తలు 1.పొలంలో నీటిని తీసివేసి 30 కిలోల యూరియా,15 కిలోల ఎమ్ఓపి అదనం గా( బూస్టర్ డోస్ ) వేసుకోవాలి. 2. బి ఎల్ బి వచ్చే అవకాశం ఉంది కనుక పొటాష్ తప్పనిసరిగా వేసుకోవాలి. 3.నేరుగా విత్తిన వరిలో నెల రోజుల లోపు వున్న పంటలో మొక్కలు చనిపోయినట్లయితే అక్కడ ఒత్తుగా వున్నచోట మొక్కలు పీకి నాటుకోవాలి. లేదా నారు తెచ్చుకొని నాటుకోవాలి. 4. ఎలుకల ఉధృతి ఎక్కువయే అవకాశం వుంది కనుక తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రత్తి పంటలో చూచనలు :** 1. పొలంలో నీటిని తీసివేసి అంతర కృషి చేసి పొలం ఆరేలా చూడాలి 2. మల్టీ –కె (13.0.45) 10 గ్రాములు లేదా పోలిఫీడ్ (19:19:19) 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములుం 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.3. 90 రోజుల లోపు వయసు వున్న పొలంలో బూస్టర్ డోస్ గా 30 కిలోల యూరియాం 10 కిలోల పొటాష్ ఒక ఎకరాకు వేసుకోవాలి. 4. బోరాక్స్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. 5. గూడ, పూత రాలు తుంటే planofix 1 మి. లీ/ 4.5 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి 6.ఆకుమచ్చ, బ్యాక్టీరియా తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది కనుక సి ఓ సి 30 గ్రాము లుం ప్లాంటమైసిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. 7.కాయకుళ్ళు వున్నచోట ప్రొపైకానాజోలు 1 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు .

# సంక్షేమ పథకాల సృష్టికర్త రాజన్న

## రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గోవిందు శంకర్ శ్రీనివాసన్



**చిలకలూరిపేట సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక):** పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రజల కష్టాలు తీర్చడం కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల రక్షకుడుగా చరిత్ర పుటలకెక్కిన నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాసన్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచెర్ల రామకోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చేరెడ్డి శ్రీరామరెడ్డిలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకర శ్రీని వాసన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్ని రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కూడా ఆదర్శప్రాయంగా నిలిచిన సంక్షేమ పథకాల సృష్టికర్త వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం రాధా కృష్ణ మాట్లాడుతూ కృతజ్ఞత అనే పదానికి సరియైన అర్థం చెప్పిన నేత రాజన్నని తన రాజకీయ ఉన్నతికి కారణమైన, త్యాగధనులైన గాంధీ నెహ్రూ కుటుంబ సభ్యులు నెహ్రూ, ఇందిరమ్మ,రాజీవ్ గాంధీల పేర్లతో అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి, విజయవంతంగా అమలుచేయడంతో పాటు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తన సుందర స్వప్నమని, జీవిత లక్ష్యమని ప్రకటించడం ద్వారా కృతజ్ఞత అనే పదానికి ప్రతిబింబం గా నిలిచిన నేత వైయస్ఆర్ అని అన్నారు . అప్పుల బాధ తాళలేక, ఆకలి మంటలు తట్టుకోలేక, ఆత్మాభిమానాన్ని చంపుకోలేక కిడ్నీలు అమ్ముకోవడం ఆత్మహత్యలకు పాల్పడటం వంటి దుస్థితి నుంచి రైతు, రైతు కూలీలను కాపాడడం కోసం జలయజ్ఞం ఉచిత విద్యుత్, ఋణమాఫీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేసి అప్పుల ఊబిలో చిక్కుకుపోయిన రైతాంగానికి ఆత్మబంధువు అయ్యారని రాధాకృష్ణ అన్నారు. నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉండి పేదరికంలో కొట్టుమిట్టాడుతూ అస్తిత్వం కోసం పోరాటం చేస్తున్న మైనారిటీల జీవితాలలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం ద్వారా శాశ్వతమైన వెలుగులు నింపిన మైనారిటీల భానుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇంటూరి భవాని వెంకటేష్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాజశేఖర్ రెడ్డి పాత్ర ఎనలేనిదని పేదలకు విద్యా, వైద్యం అందని ద్రాక్ష కాదని నిరూ పించిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యా లయం సమీపంలో గల వైయస్సార్, సోమేపల్లి దివంగత నేతలువిగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం రాధాకృష్ణ గోవిందు శంకర బేతంచర్ల రామ కోటేశ్వరరావు చే రెడ్డి శ్రీరామ రెడ్డి షేక్ నస్రుద్దీన్ జాస్తి నాగాంజనేయులు ఇంటూరి భవాని వెంకటేష్ షేక్ బాజీ, ఈదర అమర్నాథ్ మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాం బాబు జంజనం శ్రీనివాసరావు షేక్ నాగూర్ వలి ఎడ్లూరి హనుమయ్య తాళ్లూరి నాగేశ్వరరావు షేక్ మస్తాన్ వలి షేక్ మహమ్మద్ రఫీ తాళ్లూరి రామారావు షేక్ దాదాసాహెబ్ యువజన కాంగ్రెస్ నాయకులు అద్దంకి అనిల్ కుమార్ కారుచోల స్వప్న కుమార్ షేక్ బాషా అల్లడి హరిబాబు, కుమార్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జల వనరులపై ఐదేళ్ల నిర్లక్ష్యానికి

# నిదర్శనం ఈ వరదలు

### తూబాడు, చిరుమామిళ్లలో ముంపునకు గురైన పొలాలు పరిశీలించిన ప్రత్తిపాటి





**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక):** అయిదేళ్ల వైకాపా పాలనలో జలవనరులపై చూపిన నిర్లక్ష్యం, పెరిగిన పూడికలు, ఆక్రమణలకు నిదర్శనమే ప్రస్తుత వరదల బీభత్సం అని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్ర వ్యాప్త ంగా వాల్టా చట్టం అమలును కనీసం పట్టించుకోక పోవడం, వాగులు వంకల్ని కబ్జా చేయడం, ఇసుక సుకొల్ల ఓగొట్టడం వల్లనే భారీ వర్షాలతో నష్టం పెరిగిందని వాపోయారు. సోమవారం నాదెండ్ల మండలంలో వరద ముంపు ప్రాంతాలు, దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. గణపవరం ఎస్టీ కాలనీ వద్ద కుప్పగంజి వాగు పొంగి పలువురు ఇళ్లలోకి నీరు చేరింది. అక్కడ బాధితులను పరామర్శించి భరోసా కల్పించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. అవసరమైన సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కుప్పగంజి వాగులో పేరుకుపోయిన వ్యర్థాలు, ముళ్లకంపను యుద్ధప్రాతిపదికన తొలగించాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం తూబాడు, చిరుమామిళ్లలో వరద ముంపునకు గురైన పొలాలను పరిశీలించారు. వరదనీరు వచ్చి చేరడంతో పత్తి చేలల్లో నీరు నిల్వ ఉంది. నిల్వ ఉన్న నీటి పారుదలకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముంపునకు గురైన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగానే మీడియాతో మాట్లాడిన ఆయన ప్రస్తుత వరదలు ఆక్రమణల తొలగింపు అవసరం, ఆవశ్యకతను గుర్తు చేశాయన్నారు. అధికారులు కూడా ఆ దిశగా దృష్టి పెట్టాలి అని ఆయన అన్నారు.

# ఎ కొండూరు మండలంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సుడిగాలి పర్యటన

## వరదముంపు ప్రాంతాలు పరిశీలన



**ఎ.కొండూరు, సెప్టెంబరు2 (ఆంధ్రపత్రిక):** ఎ. కొండూరు మండలంలోని పలుగిరిజన తండాల్లో ఎమ్మె ల్యే కొలికపూడి శ్రీనివాసరావు సోమవారం పర్యటించారు.గోపాలపురం తండాలోని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి మంచినీటిని పరిశీలించారు. గోపాలపురం తండాలో ద్విచక్ర వాహనంపై తిరుగుతూ తండాలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎ. కొండూరు గ్రామంలోని ముంపుకు గురైన ఎన్టీఆర్ కాలనీ పరిశీలించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే వర్షాలు తగ్గు ముఖం పట్టే వరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ కొండూరు టీడీపి మండల అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు మాజీ ఏఎంసి చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, జనసేన తిరువూరు సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన పంటలను పరిశీలించి తగిన సలహాలు ఇస్తున్న వ్యవసాయ అధికారులు



**ఆగిరిపల్లి ,సెప్టెంబరు2 (ఆంధ్రపత్రిక):** మండలంలోని కనసానపల్లి, ఈదర, కొత్త ఈదర తదితర గ్రామాలలో ఉద్యాన శాఖ ,వ్యవసాయ శాఖ అధికారులు కూరగాయ, మామిడి, ఆయిల్ పామ్, వరి, మినుము పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి మాట్లాడుతూ నీట మునిగిన పొలాలు దెబ్బతినే అవ కాశం ఉన్నందున రైతులందరూ పొలాల్లో నీరు ఎక్కువగా ఉంటే బయ టకు తీసి వేయాలని నీరు అంతా బయటకు వెళ్లిన తరువాత బూస్టర్ డోసుగా కూరగాయ పంటలకు 19:19:19 లేదా 13:0:45 పోషకాలను ఒక లీటరు నీటికి 10 గ్రా ముల చొప్పున పిచికారీ చేసు కోవాలని చిన్న వయసు మామిడి ఆయిల్ పామ్ మొక్కలకు బూస్టర్ డో సు గా ప్రతి మొక్కకు 500 గ్రాముల యూరియా మరియు 400 గ్రాముల పోటాష్ వేయాలని, అలాగే కూరగాయ పంటలకు తెగుళ్ల సోకకుండా ముందు జాగ్రత్తగా మ్యాంకొజెబ్ లేదా కార్బండిజం మం దును 2 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని తెలియచేసారు. వ్యవసాయాధి కారి చెన్నారావు మాట్లాడుతూ వరి పొలాలలో నీటిని బయటకు తీసివేసిన తరువాత ఎకరానికి 30 కేజీల యూరియా మరియు 15 కేజీల పోటాష్ ను వేసుకొని లీటర్ నీటికి రెండు గ్రాము ల మ్యాం కొజెబ్ లేదా రెండు గ్రాముల కార్బండిజం మందును పిచికారి చేసి తెగుళ్ల నుంచి వరి పంటను రక్షించుకోవాలని తెలియచేస్తూ .వరి పొలాలకు సంబంధించి డ్రైన్లు ఎక్కడైనా పూడుకుపోయి వున్నా లేక నీరు బయటకు వెళ్ళుటకు ఏమైనా ఆటంకములు ఉన్నట్లయితే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందిని ని వినియోగించుకొని నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేసుకోవలసిందిగా రైతులకు తెలియజేశారు.

# వరద బాధితులను ఆదుకోవాలి



**జగ్గయ్యపేట,సెప్టెంబరు 2 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూ దవాడ గ్రామంలో ఉధృతంగా ప్రవ హించిన పాలేరు వరదకు గ్రామంలోని రోడ్లు ఇల్లు, దేవాలయాలు పూర్తిగా నీటిలో కొట్టుకు పోయాయి, ఇల్లులు కూలి పోయాయి చాలా ఆస్తి నష్టం వాటిల్లిందని ప్రజలు వాపోతు న్నా రు. ప్రభుత్వం త్వరగా పరిశీలించి నష్టపరి హారం అందించారని గ్రా మస్తులు కోరు కుంటున్నారు వైద్య సదు పాయాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, తాగునీరు భోజన వసతి కల్పించాలని అధికారులను కోరుకుంటున్నారు. జగ్గయ్యపేట ఇతర గ్రామాలకు వెళ్లడానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇంకా వరద కొనసాగుతూనే ఉంది.. విద్యుత్తు సదుపాయం లేకపోవటం తో చిన్న చిన్నపిల్లలు ఉర్ధాలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పశువు గ్రాసంలో నీటిలో కొట్టుకపోవడంతో మూగపశువులు తీవ్ర అవస్థలు గురి అవుతున్నాయి ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబాలు ఏడుకుంటున్నాయి.

# వైయస్ఆర్‌కు వైసీపీ నేతలు నివాళులు



**జగ్గయ్యపేట,సెప్టెంబరు 2 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం లో డా"వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రధాన రహదారి ఉన్న విగ్రహాలకు పూలమాలవేసి మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర లు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరు రవి, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్నంలోని వివిధ వార్డు కౌన్సిలర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి పత్రిక తన రోత రాతలను మానుకోవాలి

## వరద సహాయక చర్యలను వేగవంతం చేస్తున్న చంద్రబాబు, లోకేష్ మీద విమర్శలా అంటూ మండిపాటు: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, సెప్టెంబర్ 2( ఆంధ్రపత్రిక ):** విజయవాడ నగరంలో వచ్చిన అకాల వరద హాయక చర్యలను దగ్గరుండి, వేగవంతం చేస్తున్న చంద్రబాబు, లోకేష్ మీద జగన్ రెడ్డి మానస పత్రిక సాక్షిలో విషపు రాతలు వ్రాయటాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి ఖండించారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఒక రాష్ట్రానికి విపత్తు కలిగినప్పుడు రాజకీయాలకు, ప్రాంతాలకు, సిద్ధాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మానవతా దృక్పధంతో బాధితులకు అండగా నిలబడాలి తప్ప విజయవాడ నగరాన్ని వరద చుట్టు ముడితే ఆగమేఘాల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని, అధికారులకు సూచనలు చేస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేసారు. ఈ విషయం సాక్షికి తెలియకపోవటం శోచనీయమని,నిన్నటి నుండి కలెక్టరేట్ ను సచివాలయంగా మార్చుకొని అధికారులతో సమీక్షా జరుపుతూ, బస్సులోనే అక్కడే బస చేసి వరద బాధితులకు అండగా నిలబడి, బోట్లు, హెలికాప్టర్ ద్వారా లక్షలాది భోజన, మెడిసిన్ ప్యాకెట్లను ప్రజలకు అందేటట్లు చూసిన చంద్రబాబు మీద బురద చల్లటానికి ప్రయత్నించటం సాక్షికి పరిపాటియే అని, అదేవిధముగా మంత్రి లోకేష్ వరద బాధితులను వదిలేసి హైదరాబాద్ వెళ్లినట్లు రాయటం ఏమిటని నిన్న లోకేష్ మంగళగిరిలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారని, నేడు చంద్రబాబుతో పాటు లోకేష్ విజయవాడ కలెక్టరేట్ లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఫోటోలు, వీడియోలు మీకు పంపుతామని, మీ యజమాని జగన్ రెడ్డి గతంలో కూడా విశాఖపట్టణంలో హుద్హుద్ తుఫాన్ సంభవిస్తే "అవెంజర్స్" సినిమా చూసి సేద తీరారని, ఆ రోజు బాధితుల ఆకలి ఆక్రన్దనలు వినపడలేదా అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశ్నించారు. నేడు కూడా అదే మాదిరిగా వరద తగ్గిన సమయంలో తూతూ మంత్రం పర్యటన చేసారని ఈ విషయం కూడా సాక్షిలో ప్రచురిస్తే బాగుంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హితవు పలికారు.

## ప్రజలు ప్రయాణించే ప్రగతి రథచక్రాలు ఆగకూడదు

### తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, సెప్టెంబర్ 2(ఆంధ్రపత్రిక):** పేద, మధ్యతరగతి ప్రయా ణికులను తమ గమ్యస్థానాలకు చేర్చే ఏపీఎస్ఆర్టీసీ ప్రగతి రథచక్రాలు ఎప్పుడు ఆగకూడదని అని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఇటీవల కురిసిన కాల భారీ వర్షాలకు గుంటూరు లోని ఎన్టీఆర్ బస్టాండ్ పూర్తిగా నీటముంగడంతో బస్సులు రోడ్లపైనే ఉంచడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఎమ్మెల్యే నసీర్ ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించి బస్టాండ్ లో ఉన్న నీటిని బయటకు పంపటానికి ఒక్క మోటార్ ఏ వాడటాన్ని గమనించి మరో మూడు నాలుగు మోటర్లు పెట్టైనా నీటిని వెంటనే తోడువేయాలని అధికారులను ఆదేశించారు. బస్టాండులోనే సుమారు 40 బస్సులు ఆగి ఉండటాన్ని గమనించి అధికారులను అప్రమత్తం చేసి వాటిని కూడా నడపవలసిందిగా తెలియజేశారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీ ప్రభుత్వంలో అంతర్భాగమని ప్రయాణికుల సేవే పరమావతిగా భావించి పనిచేస్తుందని, అధికారులు కూడా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ మొత్తాన్ని పరిశీలించి రాబోయే రోజుల్లో బస్టాండును మోడ్రన్ గాను హైటెక్ బస్టాండ్ గా తీర్చిదిద్దడానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్, ఆర్టీసీ డిపో 1 మేనేజర్ సలీం, జాగర్లమూడి శ్రీనివాస్,మహంకాళి నరసింహారావు, వంగర ఏడుకొండలు, అన్వర్, జమీర్, ఖుద్దుస్, సముద్రాల గణేష్, తదితర అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల బాలికలకు జర్మనీ స్కాలర్ షిప్పులు పంపిణీ



**గుంటూరు, సెప్టెంబర్ 2(ఆంధ్రపత్రిక):** గుంటూరు నగరంలోని వివిధ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న బాల బాలికలకు గుంటూరు పీఠాధిపతులు చిన్నాబత్తిని భాగ్యయ్య ఆశీర్వాదం సహకారంతో 150 మంది పిల్లలకు వారు చదివే తరగతులను బట్టి ఐదు వేల నుండి పదివేల వరకు జర్మనీ స్కాలర్ షిప్పు లను గోరంట్ల ఆరోగ్య మాత పుణ్యక్షేత్రం రెక్టార్ ఫాదర్ బాల శౌరయ్య విశ్రాంత డిజిపి కే.ఆర్.ఎం .కిషోర్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. గోరంట్ల ఆరోగ్య మాత పుణ్యక్షేత్రం ఆవరణలో సోమవారం జరిగిన జర్మనీ స్కాలర్షిప్పుల పంపిణీ కార్యక్రమానికి విశ్రాంత డిజిపి కిషోర్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మనం కష్టాలలో ఉన్నప్పుడు దేవుని మీద ఆధారపడి విశ్వాసం ఉంచాలన్నారు. ఆ విశ్వాసం మరింతగా బలపడి, బలాన్ని ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందని కిషోర్ కుమార్ పేర్కొన్నారు. ఫాదర్ కలపాల కిరణ్ సహకారంతో 10 లక్షల రూపాయలను విద్యార్థులకు స్కాలర్షిప్లుగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గుంటూరు పీఠాధిపతుల సెక్రెటరీ ఫాదర్. జోసఫ్ కిరణ్, ఫాదర్ చిన్నయ్య, ఆంధ్ర క్రైస్తవ కళాశాల తెలుగు విభాగాధిపతి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కనపాల జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణ మొత్తం కలపాల జోసెఫ్ చేతుల మీదుగా జరిగింది. కుల మతాలకు అతీతంగా జరిగిన ఈ స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ హనుమంతరావు కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పానెం చిన్న హనీమీ రెడ్డి



**అద్దంకి, సెప్టెంబర్2(ఆంధ్రపత్రిక):** మాజీ ఎంపీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావుని పరామర్శించిన చిన్న హనిమిరెడ్డి హనుమంతరావు సతీమణి ఇటీవల అనారోగ్యముతో మృతి చెందగా సోమవారం నాగులపాడు గ్రామంలోని వారి నివాసం నందు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ధైర్యంగా ఉండాలి అన్నారు వీరి వెంట నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ నాయకులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధ్యేయం

### -వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్



**గుంటూరు, సెప్టెంబర్ 2(ఆంధ్రపత్రిక):** ప్రజా సంక్షేమం, బడుగు బల హీన వర్గాల అభివృద్ధే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధ్యేయమని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. సోమవారం స్థానిక అరండల్ పేట 11/3లోని వేద సీడ్స్ కార్యాలయంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.పి.చంద్రశేఖర్ తో కలసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తులసి దర్మచరణ్ మట్లాడుతూ ప్రజా క్షేత్రంలో పవన్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారని, పంచాయితీ వ్యవస్థను పటిష్ఠం చేస్తూ, దూర ప్రాంత గ్రామాలకు త్రాగునీరును అందచేస్తున్నారని కొనియాడారు. అడవుల అభివృద్ధికి చురుకైన పాత్ర పోషిస్తూ, పక్క రాష్ట్రాల సహకారంతో మంచి ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజల ఇబ్బందులు తెలుసుకొని పవన్ వారి వద్దకు వెళ్లి సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతున్నారన్నారు. పవన్ ఆశయ సాధన కోసం జన సైనికులంతా నిరంతరం కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికై ముందడుగు వెయ్యాలన్నారు. యువత క్రియాశీలకంగా వ్యవహరించి వారి ప్రాంతాల్లో ఉన్న సమస్యలను దగ్గరలోని అధికారులకు, నాయకుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రెండు రోజుల క్రితం కురిసిన ఆకాల వర్షాలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ప్రభుత్వం, జనసైనికులు అండగా ఉండి వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి అదుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. పవన్ లాంటి నిజాయితీ గల నాయకుడు రాష్ట్రంలో ఉండటం ప్రజల అదృష్టమన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురష్కరించుకొని ఆమరావతి రోడ్ లోని సత్రం లో గుళ్ళపల్లి కుమార్, కోటగిరి అనిల్, ప్రదీప్ ఆధ్వర్యంలో పవన్ చిత్ర పటానికి పాలాభిషేకం, వృద్ధులకు, చిన్నారులకు పండ్లను పంపిణీ చేసి స్థానికులకు అన్నదానం ఏర్పాటు చేశారు. తులసి ధర్మచరణ్ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ధర్మచరణ్ మాట్లాడుతూ ఆకాల వర్షం వలన ప్రజలకు ఎంతో ఇబ్బంది కలిగిందని వారి కోసం ఈ అన్నదానం ఏర్పాటు చాలా గొప్ప నిర్ణయమని అన్నారు. ప్రజల అభివృద్ధి కోరే పవన్ కళ్యాణ్ బాటలో అభిమానులు, జనసైనికులు నడుస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమాలలో తోట రంగారావు, పత్సమట్ల ఉదయ్ రాజ్, తేలప్రోలు వెంకట్రావు, గాజుల సాయిరాం, కొట్టు రవి, వల్లెపు శ్రీను, సిరిగిరి గణేష్, సాయి, రవి, వినోద్, హుస్సేన్, విజయ్, అభిమానులు, జనసైనికులు పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యల్లో వైద్య విద్య శాఖ మంత్రి సిబ్బంది బాధితులకు ఆహారం, మంచినీరు పంపిణీ





**గుంటూరు, సెప్టెంబర్ 2(ఆంధ్రపత్రిక):** విజయవాడ, గుంటూరు జిల్లాల్లో వరద సహాయక చర్యల్లో పాల్గొనాలని, బాధితులకు ఆహారం, మంచినీరు అందించాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్? తన పేషీలోని సిబ్బందిని ఆదేశించారు. ఆయన ఆదేశాల ప్రకారం పెనమలూరు నియోజకవర్గం పెనమలూరు మండలంలోని పెద్ద పులిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో400 మంది వరద బాధితులకు ఆహారం, పళ్లు, మంచినీరును ఆయన పేషీ సిబ్బంది అందజేశారు. గ్రామంలోని పీహెచ్ సీలో ఉన్న డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడి అవసరమైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. మరిన్ని గ్రామాల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు మంత్రి పేషీ సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సహాయక కార్యక్రమాల్లో బీజేపీ సీనియర్ నాయకులు వల్లూరు శ్రీమన్నారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి వాడపల్లి తేజ, డీపీవో అలవాల పవన్? కల్యాణ్, సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మ చరితార్ధకం

## పవన్ కళ్యాణ్ ధైర్యమే ఐదు కోట్ల ఆంధ్రులకు శ్రీరామరక్షగా నిలిచింది

### గుంటూరుజిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో ఆకాశాన్నంటిన పవన్ జన్మదిన వేడుకలు





**గుంటూరు, సెప్టెంబర్ 2(ఆంధ్రపత్రిక):** కోట్లాదిమంది ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మ చరితార్ధకమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సోమవారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేకులు కట్ చేసి పెద్దఎత్తున బాణాసంచా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. అనంతరం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు విద్యాలయాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో మొక్కలు నాటారు. తొలుత మిర్చియార్డు లోని వినాయక స్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్మికులు మెడలో ఎర్ర కండువాలు ధరించి నృత్యాలు చేశారు. కొండా వెంకటప్పయ్య కాలనీలో రెల్లి కులస్తులు గజమాలతో పవన్ కల్యాణ్ చిత్రపటాన్ని అలంకరించారు. అనంతరం ఉసిరి, వేప, తులసి, నేరేడు, రావి లాంటి దేవతా వృక్షాలను నాటారు. అనంతరం నెహ్రూ నగర్, శివరాం నగర్, ఆనంద్ పేటలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ధైర్యమే ఆరుకోట్ల ప్రజలకు శ్రీరామరక్ష గా నిలిచిందన్నారు. జగణాసుర పాలనను అంతమొందించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పవన్ కళ్యాణ్ కు ప్రజల ఆశీస్సులు, భగవంతుని ఆశీర్వాదాలు సదా ఉండాలని ఆళ్ళ హరి ఆకాంక్షించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ, జనసేన నేతలు చింతా రాజు, ఆనంద్ సాగర్, బందారు రవీంద్ర , సోమి ఉదయ్ కుమార్ , తోట కార్తీక్, నాజర్ వలి, సోమి శంకరరావు, బుడంపాడు కోటి, రామిశెట్టి ధరణి ,చిక్కం చిరంజీవి, పుల్లంసెట్టి ఉదయ్, సూరిశెట్టి ఉదయ్, షంషేర్, వడ్డె సుబ్బారావు, రెల్లి నాని, అంబటి శివ, వంశీ, బాబి, పాల్గొన్నారు.

## ప్రజలకు వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 2(ఆంధ్రపత్రిక):** పట్టణంలో రేపటి నుంచి అన్ని వార్డుల ప్రజలకు మంచినీటి ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా చేయటం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు.

మీకు మంచి నీటి సరఫరాకు మీ సచివాలయం సిబ్బంది మరియు మీ వార్డు కౌన్సిలర్లు అందరూ అందు బాటులో ఉంటారని అన్నారు. శాసన సభ్యులు రాజగోపాల్ సహకారంతో పక్కనున్న గ్రామాల నుండి కూడా వాటర్ ట్యాంకర్లు తెప్పిస్తున్నామని ప్రజలు సహకరించాలని కోరారు.

వీలైనంత వరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని, వరద బాధి తులకు కూడా ప్రభుత్వం ద్వారా వచ్చే సాయాన్ని అందజేస్తామని తెలియజేశారు.

## అధైర్య పడొద్దు బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి, సెప్టెంబర్ 2(ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు కొల్లూరు మండలం చిలుమూరు లాకులు వద్ద పెసర్లంక కు పోవు మార్గంలో లంక గ్రామాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి జిల్లా ఎస్పీ తుషార్ డూడ్ ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ సహాయ అధికారులు నాయకులుతో కలసి పర్యవేక్షించారు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రజలు అధైర్య పడొద్దని బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని అన్నారుప్రకాశం బ్యారేజ్ కట్టిన తర్వాత ఇంతవరకు కనివిని ఎరుగని రీతిలో ఎక్కువ వరద రావడం జరిగిందని 11 లక్షల క్యూసెక్కుల పైన నీరు క్రిందకి విడుదల చేయడం జరిగిందని అన్నారు వేమూరు నియోజకవర్గానికి సంబంధించి కొల్లూరు భట్టిప్రోలు మండల పరిధిలో లంక గ్రామాలు దాదాపు 20 గ్రామాలు నీట మునిగిన పరిస్థితి ఉందని అన్నారు అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజలను అత్యవసరంగా పునారవాస కేంద్రాలకు తరలించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని వారికి కావలసిన నిత్యవసర సరుకులు ఆహారం త్రాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు దాదాపుగా 40 పడవలను అందుబాటులో ఉంచి ఎటువంటి విపత్కర పరిస్థితి ఎదురైనా కూడా ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న జిల్లాలోని ప్రతి రైతును ప్రతి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు వర్షపు నీరు తగ్గిన తర్వాత పంట నష్టాలపై సర్వే చేసి నష్టపోయిన రైతులను కౌలు రైతులను ఆదుకుంటామన్నారు ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలని ముంపు ప్రాంతాలలో గర్భిణీలను వృద్ధులను దివ్యాంగులను సురక్షత ప్రాంతాలకు తరలించాలని మంత్రి అధికారులకు ఆదేశించారు వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను రోడ్లను గురించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రజలు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమం లో బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు ఆయాశాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు

## మిగిలి ఉన్న ఉపాధ్యాయులకు పని సర్దుబాటుపై కౌన్సిలింగ్ ఎంఈఓ బి సుధాకర్



**అద్దంకి, సెప్టెంబర్ 2(ఆంధ్రపత్రిక):** సోమవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం నందు మండలంలోని మిగిలి ఉన్న ఉపాధ్యాయులకు పని సర్దుబాటుపై కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ వర్క్ షాప్ కు జడ్పీహెచ్ బొమ్మనంపాడు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మూర్తి అధ్యక్షత వహించారు ఉపాధ్యాయుల పని సర్దుబాటుపై వర్క్ షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ లు సుధాకర్ గంగాధర్ రావు మాట్లాడుతూ మండల స్థాయి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పని సర్దుబాటుపై మండలం లో మిగిలి ఉన్న 33 మంది ఉపాధ్యాయులకు గాను అవసరమైన 5 మంది ఉపాధ్యాయులను నియమించటం జరిగిందని అన్నారు .

ఇప్పటికే హై స్కూల్ ఉపాధ్యాయుల పని సర్దుబాటు మండలం నందు పూర్తి అయిన దని ఎస్ జి టి ల నుండి హై స్కూల్ కి వెళ్ళిన 17 మంది ఉపాధ్యాయ పోస్టులలో నూతనంగా పని సర్దుబాటు చేయడం జరిగిందన్నారు త్వరలో వీరందరికి నియామకం ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో అన్ని ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉపాధ్యాయులు కార్యాలయ సిబ్బంది పాల్గొనుట జరిగింది .

## తెలుగు ప్రజల అభిమానం చూరగొన్న నేత వైయస్సార్ పాణ్యం చిన్న హనీమిరెడ్డి



**అద్దంకి, సెప్టెంబర్ 2(ఆంధ్రపత్రిక):** సోమవారం పట్టణంలోని 20 వార్డు నందు వైయస్సార్ విగ్రహం వద్ద 15వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పాణ్యం చిన్న హరిమిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రులలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి కి ఉన్న ప్రాధాన్యం విశిష్టమైనది. తెలుగు ప్రజల అభిమానం చూరగొన్న నేత వైయస్ అని అన్నారు పలు సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత ఆయన అన్నారు ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన పిదప తొలి సంతకం ఉచిత విద్యుత్ పైన చేశారు ఆరోగ్యశ్రీ ఇందిరమ్మ ఇల్లు ఫీజు రియంబర్స్ మెంట్ మహిళలకు పావలా వడ్డీ రుణాలు వృద్ధులు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ల పెంపు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో వైఎస్ నిలిచి పోయారన్నారు కార్యక్రమ అనంతరం పార్టీ ఆఫీస్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి 20 వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు వార్డు కౌన్సిలర్లు బివి కృష్ణారెడ్డి శ్రీనివాసరావు వెంకట్రావు విజయ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## డాక్టర్ వైయస్సార్ 15వ వర్ధంతికి ఘన నివాళి



వేటపాలెం, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): దివంగత ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతికి వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన మైన నివాళులను అర్పించారు. రామన్నపేట లోని ఆమె ఇంటి వద్ద నిర్వ హించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు పలువురు పాల్గొ న్నారు. అలాగే దేశాయిపేట పంచాయితీ లో ఉన్న వృద్ధ అనాధాశ్రమంలో సుమారు 30 మందికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ ఎన్నేళ్లయినా వైయస్సార్ పాలన మరువలేని దన్నా రు. వైయస్సార్ తన జీవితాంతం రైతుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, మహిళల కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తిగా ఆమె కొనియా డారు. కార్యక్రమంలో శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షులు గుమ్మడి సుశీల, మాజీ ఎంపిటిసి పద్మజ, బండ్ల విజయ, రామలక్ష్మి, ప్రసన్నలక్ష్మి, పద్మ, రమాదేవి, రేణుక, హైమావతి, రిషిత తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర, తెలంగాణకు రవాణా క్లియర్



జగ్గయ్యపేట,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): ఆంధ్ర తెలంగాణ బోర్డర్ వద్ద వరద ఉధృతి సమస్య వల్ల నిన్నటి నుండి ఆగిపోయినటువంటి ప్రయా ణికుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకొని తెలంగాణ అధికారులు మరియు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి గారితో పోలీస్ అధికారులతో నేషనల్ హైవే అధికారులు కలెక్టర్ గార్లతో మాట్లాడి హైదరాబాద్ పోవుటకు వాహనాలు అనుమతించే విధంగా చేసి వారికి ఆహార పదార్థాలు పెట్టి పంపించడం జరిగింది, నిన్నటి నుండి ఇక్కడ ఇరుక్కున్నటువంటి ప్రయాణికులు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ గురించి మాట్లాడి పంపించడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. వారితోపాటు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర. టిడిపి నాయకులు శ్రీరాం సాయి. టిడిపి కార్యకర్తలు. పోలీసులు పాల్గొన్నారు.

## ఆహార పొట్లాల పంపిణీ



ఆగిరిపల్లి,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): ఆగిరిపల్లి తహసిల్దార్ పి వీ ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం 10 వేల ఆహారపు పొట్లాలు వరద బాధితుల కోసం పంపారు. సందర్భంగా ప్రసాద్ మాట్లా డుతూ ఉదయం వెజిటబుల్ బిర్యాని ,సాయంత్రం టమాటా బాత్ ఇవి రెండు కలిపి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్దకు పంపి స్తున్నామని, తీవ్ర వర్షాభావం మండలంలో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు ఏమీ జరగలేదని అంతా ప్రశాంతంగా ఉందని తెలియ జేశారు. ఆహార పొట్లాలు తయారు చేసే కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో అబ్దుల్ సలాం, బోలగాని రామకృష్ణ, గ్రామపంచాయతీ ఈవో ప్రసాదు, డి ఆర్ ఓ లు, వీ ఆర్ వో లు, సీ సీ లు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి



పెడన ,సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): పెడన వైస్సార్సీపీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో వైయస్సార్ కి ఘన నివాళులు అర్పించడం జరిగినది తర్వాత పెడన పట్టణంలో ఉన్న వైయస్సార్ విగ్రహాల అన్నిటికీ పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలోపెడన మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ కో ఆప్షన్ సభ్యులు పెడన నియోజవర్గ నాలుగు మండలాల అధ్యక్షులు పెడన నియోజవర్గ జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయడం జరిగినది..

## పెదకూరపాడులో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు



పెదకూరపాడు సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): స్థానిక పెద కూరపాడు లోని బస్టాండ్ సెంటర్లో డాక్టర్ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా విగ్రహా నికి పూలమాలవేసి నివాళు లర్పించిన పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య భయంకర సుభాని ఈ సంద ర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడు ఒక వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన చేసిన మంచి పనులు ఏ ఒక్కరూ మరువురని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరువరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

### డ్రైనేజీ పూడికలను స్వయంగా తీసిన, పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచాలి : ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



తిరువూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రపత్రిక): గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారివర్షాల కారణంగా తిరువూరులో ముంపు గురైన ప్రాంతాల్లో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదివారం సోమవారం రెం డు రోజులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరుల సమా వేశంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరువూరు పట్టణంలోని చింతల కాలనీలో వరద నీరు చేరడంతో యుద్ధ ప్రాతిపదికన జెసిబీ సహాయంతో నీటిని బయటకు పంపించడానికి తగిన చర్యలు తీసుకున్నామని. అలాగే చింతల కాలనీలో లోతట్టు ప్రాంతాల కాలనీలోని కొన్ని కుటుంబాలను తిరువూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రం కు తరలించి వారికి నిత్యవసరవసతి సౌకర్యాలను కల్పించామని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో ఇలాతిరిగి పున రావ్రతం కాకుండా తిరువూరు పట్టణ ంలో పటిష్ట డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని దీనికి అందరూ కలిసి కట్టుగా చేద్దామని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు సోమవారం ఉదయం 19వ ,20వ వార్డు లో వర్షాన్ని సైతం లెక్క చయ కుండా ద్విచక్ర వాహనంపై పర్యటించారు. ఎక్కడ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా రు గ్రహించి అక్కడ తగిన చర్యలను చేపట్టారు. అలాగే ప్రజలందరూ వర్షా లు తగ్గుముఖం పట్టే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# బాపూజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని సహకారం చేసేందుకు అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తి రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

-మాజీ మంత్రి ప్రత్తిపాటి









**పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు- వన మహోత్సవ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చే సిన మాజీ మంత్రి ప్రత్తిపాటి -బైపాస్ ఎన్టీఆర్ నగర్, టీడ్కో గృహాల వద్ద 1500 మొక్కలు నాటిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు**

చిలకలూరిపేట సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు మరియు సెంట్రల్ ఆంధ్ర ఎలక్షన్ కమిటీ కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముం దుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని పట్టణ ంలో కళామందిర్ సెంటర్లో ఉన్న పెద్ద శివాలయంలో డిప్యూటీ సీఎం కొణి దెల పవన్ కళ్యాణ్ పేరుమీద అర్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజిని (అడ్వకేట్) పాల్గొని మా జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు జీవించి ఆయురారోగ్యాలతో ఉంటేనే ఈ రాష్ట్ర అభివృద్ధి అవుతుందని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భ ంగా పట్టణంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జనసేన సీని యర్ నాయకులు పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో 52ఎకరాల్లో 1,565 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. తదనంతరం ప్రతిపాటి, జనసేన పార్టీ నాయకులు, పవన్‌కల్యాణ్ అభిమానులతో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రతిపాటి మాట్లాడుతూ సుదీర్ఘ సినీ, రాజకీయ ప్రస్థానంలో తన వ్యక్తిత్వంతోనే ప్రత్యేకతను, కోట్లాదిమంది అభిమానులు , కార్యకర్తల్లో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న వ్యక్తి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని కొనియాడారు.

అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా జన్మిస్తుం టారని అందుకే అభిమానులు పదిలంగా గుండెల్లో పెట్టుకుంటు న్నార న్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే దాంట్లో భాగంగా పవన్‌కల్యాణ్ పిలుపు మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయకత్వంలో సందర్భోచితంగా ప్రజల గురించే ఆలోచించే నాయకుడు పవన్‌కల్యాణ్ అని కొనియాడారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు చాలా ఉన్నతంగా ఉంటాయని, ఒక మాట మీద నిలబడే నాయకుడు పవన్‌కల్యాణ్ అని చెప్పారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు తీసుకొని బాపూజీ కలల కన్న గ్రామస్వరాజ్యాన్ని సాకారం చేసేందుకు అహర్నిశలు పాటుబడుతున్నారని పేర్కొన్నారు. గ్రామసీమలే దేశానికి పట్టుగొమ్మలు అనే నమ్మకంతో ముందుకెళ్తున్నారని అన్నారు. పవన్‌కల్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి రాష్ట్రానికి మంచి నాయకత్వం అందించే నాయకుడిగా ఎదగాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# ఎ కొండూరులో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



ఎ కొండూరు, సెప్టెంబరు 2(ఆంధ్రపత్రిక): ఎ కొండూరు మండలంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు ఉదయం చైతన్య నగర్ తండా ఎ కొండూరు ఎన్టీఆర్ కాలనీలలో వరద ముంపు బాధితులకు వందమందికి అల్పాహారం ఏర్పాటు చేసిన ఎ. కొండూరు జనసేన నాయకులు గూడవల్లి నరసింహారావు.

మధ్యాహ్నం ఎ. కొండూరు ఎన్టీఆర్ కాలనీలో 150 మందికి భోజన ప్యాకెట్లను పంపిణీ చేసిన జన సైనికులు.

అలానే ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందిన ఎ కొండూరు మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి వెంపాటి యేసయ్య కుటుంబానికిరూ 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన జనసైనికులు ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత కృష్ణాజిల్లా జాయింట్ సెక్రెటరీ, మరియు తిరువూరు నియోజకవర్గ జనసేన నాయకులు గూడవల్లి నరసింహారావు, మండల ఉపాధ్యక్షుడు కట్టాచలం, మండల కార్యదర్శులు తూము సాయి సిద్ధంశెట్టి రవీంద్ర శివకృష్ణ, జనసేన నాయకులు భూక్య శివ ,చిరంజీవి, రామిశెట్టి వినయ్, పృధ్వి, వెంపాటి చిన్నబాబు, వెంపాటి అకిరా అరుణ్, రామిశెట్టి సర్వేశ్వరరావు, తదితరులు జనసైనికులు పాల్గొన్నారు.0

# చిరంజీవి ఆదేశాలతో నిలిచిన వాహనదారులకు భోజన ప్యాకెట్లు



జగ్గయ్యపేట, సెప్టెంబరు 2(ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న అతిభారీ వర్షాల కారణంగా ఇతర రాష్ట్రాల నుంచి వొచ్చిన వాహనాలు జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పాలేరు బ్రిడ్జి వద్ద పదుల సంఖ్యలో నిలిచిపోయిన లారీలను గమనించిన జగ్గయ్యపేట నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు వల్లపునేని గోవిందరావు బోజన సదుపాయం కలిపించారు,జనసేన నాయకులు షౌకత్ అలీ మరి యు రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెకరెట్రీ మోసిన్ అహ్మద్ చేతు లు మీదగా అందజేశారు. అలాగే వల్లపునెని గోవిందరావు గారు మాట్లా డుతూ ఇతర రాష్ట్రాలనుంచి వొచ్చే లారీ డ్రైవర్లకి అందరు సహాయం చెయ్యాలని వారికి మన భాషా రాకపోవ డంతో చాలా ఇబ్బందులు పడుతు న్నారని. ప్రతి గ్రామంలోని చిరంజీవి అభిమానులు బాధ్యతగా తీసుకొని మన కృష్ణ జిల్లా లో వరదముప్పు ఎక్కువుగా ఉన్నందున వాహన దారులకు లారీ డ్రైవర్లకు మరియు వరదముప్పు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు తగిన సహాయం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ్మంలో జనసేన నాయకులు పెండ్యాల శ్యామ్ ,చుండూరు సుభాకర్ ,షేక్ జానీ బాషా , చిరంజీవి యువత టౌన్ ప్రెసిడెంట్ జక్కంపూడి మల్లికార్జున్,కృష్ణ జిల్లా చిరంజీవి యువత ఎక్స్యూటివ్ మెంబెర్ అరవింద్,చిరంజీవి యువత పట్టణ సంయుక్త కార్యదర్శి హరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



తిరువూరు (గంపలగూడెం) సెప్టెంబరు 2(ఆంధ్రపత్రిక): గంపలగూడెం మండలంలోని వినగడప వద్ద కట్టలేరు వాగు ఉధృతిని ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. అనంతరం పునరా వాస కేంద్రాల్లో ఉన్న బాధితులను పరామర్శించి వారికి అందుతున్న సదు పాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలులో పర్యటించిన ఎమ్మెల్యే రాజగోపాల్



పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 2(ఆంధ్రపత్రిక): వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పెనుగంచిప్రోలు మున్నేరు బ్రిడ్జి వద్ద వరద పరిస్థితిని, చెరువు కట్ట వద్ద, ముళ్ళపాడు రోడ్డు కల్వర్టు, ముచ్చింతల రోడ్డుకు ఏర్పడిన గండికి సంబంధించి జరుగుతున్న పనుల ను పరిశీలించారు. అదేవిధంగా అమ్మవారి ఆలయ ఎదురు బాగాన బోసి పేట, బంగారు కాలనీ, హరిజనవాడ, ప్రాంతాల్లో పర్యటించి స్థానికులకు మనోధైర్యం కల్పించారు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుం టామని బాధితులకు భరోసానిచ్చారు అమ్మవారి ఆలయ సమీపంలోని ముంపుకు గురైన బొమ్మల దుకాణాలు వరద ప్రభావం వల్ల నష్టపోయిన బాధితులు అందరిని ఆదుకుంటామని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.

## పొడపాడులో పవన్ కళ్యాణ్ ఘనంగా పుట్టినరోజు వేడుకలు



పెదకూరపాడు ,సెప్టెంబరు 2(ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పెదకూరపాడు మండల అధ్యక్షులు మల్లెల చలపతిరావు నియోజకవర్గ నాయకులు సదాశివరావు పొడపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు పమిడిపాటీ రవి ఆధ్వర్యంలో పొడపాడు బస్టాండ్ సెంటర్లో కేక్ కటింగ్ చేసిన అనంతరం అందరికీ కేక్ స్వీట్లు పంపిణీ చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మల్లేల చలపతిరావు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రజల మన్నలను పొందుతూ నాయకుడుపవన్ కళ్యాణ్ నే అని ఆయన అన్నారు. పొడపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు పమిడిపాటి రవి మాట్లాడుతూ సమస్య ఎక్కడ ఉంటే అక్కడ పవన్ కళ్యాణ్ ఉండి సమస్యల పరిష్కరించి మంచి డైనమిక్ లీడర్ గా పేరుగాంచి అందరికీ ధైర్యాన్ని సహా య సహకారాలు అందిస్తున్నటువంటి ఏకైక నాయకుడు ఎవరైనా ఉన్నా రంటే ఒక్క జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నే అని పొడపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు పమిడిపాటీ రవి అన్నారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు



పెదకూరపాడు, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక): పెదకూరపాడు మండలం లోని కంభంపాడు, 75 తాళ్లూరు, పెదకూరపాడు గ్రామాలలో అధిక వర్షాలకు గురైన పంట పొలాలను ఎస్. రాజమణి, ప్రధాన శాస్త్రవేత్త, ప్రత్తి విభాగం, పి. కిషోర్ వర్మ, ప్రధాన శాస్త్రవేత్త,తెగుళ్ళ విభాగం, సిహెచ్. నాగజ్యోతి, శాస్త్రవేత్త, అగ్రనమి విభాగమునకు చెందిన లాం ఫామ్ శాస్త్రవేత్తలు పర్యటించారు.

ప్రత్తి పొలంలో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించి 13- 0- 45 :10 గ్రాములు లేదా 19- 19-19: 10 గ్రాము లు లేదా యూరియా 20 గ్రాములు మరియు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ ను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలియజేశారు. 90 రోజుల వయసు ఉన్న పొలంలో బూస్టర్ డోస్ గా 30 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ ఒక ఎకరాకు వేసుకోవాలి అని తెలియ జేశారు. బోరాక్స్ 1.5 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి. ఆకుమచ్చ, బ్యాక్టీరియా తెగుళ్లు ఆశించే అవకాశం ఉంది కనుక కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాములు మరియు ప్లాంటోమైసిన్ ఒక గ్రాము పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు తెలియజేశారు. కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి ఐ శాంతి, గ్రామ వ్యవసాయ సహాయకులు పి. చిన్నబాబు, బి. జ్యోతి, షేక్. హసన్ బాజీ, టి. పవన్ ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.



- విజయవాడ సింగ్ నగర్ వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో ఆదివారం
- అర్ధరాత్రి పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- వరద బాధితులకు ఆహార పదార్థాలు పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించిన ముఖ్యమంత్రి
- రాత్రి 12 గంటల సమయం...
- రెండో సారి సింగ్ నగర్‌లో బుడమేరు బాధితుల వద్దకు వెళ్లిన సీఎం
- చీకట్లో టార్చ్ లైట్ వెలుగులో ముంపు ప్రాంతాల్లో పర్యటన
- బాధితులకు స్వయంగా ఆహారం అందజేసిన సీఎం
- బయట కుటుంబ సభ్యుల కోసం ఆందోళనతో ఎదురుచూస్తున్న ప్రజలతో మాట్లాడిన చంద్రబాబు







# విజయవాడకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

## ప్రత్యేక విమానంలో పవర్ బోట్లు రాక
## సిఎం చంద్రబాబు వినతితో స్పందించిన కేంద్రం

**విజయవాడ, సెప్టెంబర్ 2 (ఆంధ్రపత్రిక):** విజయవాడకు పవర్ బోట్స్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. దీంతో వివిధ రాష్ట్రాల నుంచి విజయవాడకు కేంద్రం బోట్స్‌ను పంపించింది. మరోవైపు లుధీయానా నుంచి ఆర్మీ విమానంలో గన్నవరం విమానాశ్రయానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నా యి. అక్కడి నుంచి ఆర్మీ హెలికాప్టర్‌లో బొట్లతో విజయవాడ వరద ప్రాంతాల్లోకి వెళ్లాయి. సుమారు 100 మందితో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు విజయవాడకు చేరుకున్నాయి. బోట్స్ ద్వారా సింగ్ నగర్ ముంపు ప్రాంతంలో ఆహారం పంపిణీ చేయడం జరిగింది. పెద్ద ఎత్తున బోట్స్ రావడంతో ఇళ్ల నుంచి బాధితులను బయటకు తెచ్చే పనులను వేగవంతంచేయడం జరిగింది. పునరావాస కేంద్రాలకు వెళ్లే వాళ్లకు దుస్తులు కూడా ఇవ్వాలని సూచించారు. పాల ప్యాకెట్లు, ఆహారం, నీళ్ల బాటిల్స్‌ను ప్రభుత్వం అందిస్తోంది. ప్రైవేటు హొటల్స్, దుర్గ గుడి, అక్షయ పాత్రల ద్వారా ప్రభుత్వం ఆహారం సమకూర్చు తోంది. నిరంతర పర్యవేక్షణతో ఉదయం వరకూ ఆహారం సిద్ధం చేసి అధికారులు పంపిణీ చేస్తున్నారు.





వరద ప్రవాహానికి కోట్టుకు వచ్చి బ్యారేజీ గేట్లును తాకిన బోట్లు..



ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానది.. ప్రకాశం బ్యారేజీపై రాకపోకలను నిలిపివేసిన అధికారులు





# విద్యార్థులు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి



- పద్మభూషణ్ సేనాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్
- ఘనంగా ఏపీ ఎస్ఆర్ఎం 4వ స్నాతకోత్సవం
- 1018 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం
- 18 మంది విద్యార్థులకు బంగారు పతకాలు



**అమరావతి, సెప్టెంబరు 2 (ఆంధ్రపత్రిక):** ఇంజినీరింగ్ విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని దేశాభివృద్ధికి తోడ్పాటును అందించాలని పద్మభూషణ్ సేనాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్ పిలుపునిచ్చారు. రాబోయే 30 ఏళ్లలో భారత్ ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలుస్తుందనీ, నేటి తరం విద్యార్థుల భాగస్వామ్యం కోసం ప్రపంచం ఎదురు చూస్తుందని ఆయన అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 4వ స్నాతకనోత్సవం వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరా అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపాలక్రిష్ణన్ డిగ్రీలు అందుకున్న విద్యార్థులకు పలు ఆచరణాత్మక సూచనలు చేశారు. గౌరవ అతిథిగా హాజరైన స్విగ్గీ కంపెనీ సీఈవో రోహిత్ కుమార్ మాట్లాడుతూ, సవజంలో వస్తోన్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమకున్న ప్రతిభకు పదును పెట్టాలని సూచించారు. యూనివ ర్సిటీ వ్యవస్థా పక చాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్ మాట్లాడుతూ, మానవ జీవితం సవాళ్లతో ముడి పడి ఉంటుందనీ, ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ విజయ శిఖరాలను చేరుకోవాల్సి ఉంటుందన్నారు. గురువులను, కన్నతల్లి దండ్రులనూ మరువకుండా విద్యా వ్యాపార పరంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. యూనివర్సిటీ కులపతి డాక్టర్ పి.సత్యనారాయణన్ మాట్లాడుతూ, పట్టభద్రులుగా పట్టాలు పొందడం విద్యార్థులకు మరిచిపోలేని మైలురా యి వంటిదన్నారు. నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడం అలవర్చుకోవాలని సూచించారు. యూనివర్సిటీ అభివృద్ధికి సహకారం అందిస్తోన్న ప్రతి ఒక్కరికీ డాక్టర్ సత్యనారాయణన్ ధన్యవాదాలు తెలిపారు.





## 1018 మందికి డిగ్రీలు ప్రదానం

4వ స్నాతకోత్సవం సందర్భంగా యూనివర్సిటీ మొ త్తం 1018 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేసింది. ముఖ్య అతిథి సేనాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్, సిగ్గీ సీఈవో రోహిత్ కుమార్, వర్సిటీ ఛాన్సలర్ సత్యనారాయణన్లు ఈ పతకాలను విద్యార్థులకు అందించి ప్రశంసించారు. పతిభ కనబరిచిన 28 మంది విద్యా ర్థులు బంగారు, వెండి, కాంస్య పతకాలను అందు కున్నారు. ఆకడమిక్స్ డీన్ డాక్టర్ కల్లూరి వినాయక్ ఆధ్వర్యంలో 18 మంది విద్యార్థులకు బంగారు పతకా లు, ఐదుగురికి వెండి, మరో ఐదుగురికి కాంస్య పతకా లను ప్రదానం చేశారు. అదేవిధంగా 24 మంది పీహెచ్ విద్యార్థులు, మరో 26 మంది ఎంటెక్ విద్యార్థులు, 835 మంది ఇంజినీరింగ్, 11 మంది సైన్సెస్, 60 మంది ఎంబీఏ, 29 మంది బీబీఏ, ముగ్గురు. బీకాం చదువులు పూర్తి చేసుకుని డిగ్రీలు అందుకున్నారు. వీరితో పాటు ఈశ్వరీ స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ నుంచి 30 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. అనంతరం అతిథులను డాక్టర్ టీఆర్ పారివేందర్, డాక్టర్ సత్యనారాయణన్, మనోజ్ అరోరాలు ఘనంగా సత్కరించారు. ఇద్దరికీ జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్కుమార్, డీన్లు డాక్టర్ వినా యక్, ప్రొఫెసర్ విష్ణుపథ్, ప్రొఫెసర్ సీవీ టామి, డాక్టర్ భరద్వాజ్, డైరెక్టర్లు అనూప్ సింగ్, రేవతీ బాలక్రిష్ణన్, పంకజ్, రాయ్ ఫెర్నేండేజ్, సీఎఫ్ఎవో సుమ, అరంధతీ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5న మరో అల్పపీడనం!

## ఏపీకి మళ్లీ భారీ వర్ష సూచన!
## కోస్తా జిల్లాలో మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశం



**విశాఖపట్నం,సెప్టెంబరు 3(ఆంధ్రపత్రిక):** భారీ వర్షాల కారణంగా ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏపీ ప్రజలకు మరో హెచ్చరిక చేసింది వాతావరణ శాఖ. ఈనెల ఐదో తేదీన బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. దీంతో, కోస్తా జిల్లాలో మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. కాగా, ఈనెల ఐదో తేదీన బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడి క్రమంగా బలహీనపడి తుపాన్‌గా మారే అవకాశం ఉన్నట్టు వాతావరణ పేర్కొంది. ఇక, తుపాన్‌గా బలపడిన అనంతరం ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిస్సా మధ్య తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో, కోస్తా తీరాన్ని ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com